



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక    ప్రశ్నించడం మన హక్కు






సంపుటి : 1 సంచిక : 131 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : హైదరాబాద్ సోమవారం 23 మార్చి 2026 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE : 131 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : HYDERABAD MON 23 MARCH 2026 PRICE : 1/- RS

Simultaneously Published form : Hyderabad, Thadepalligudem, Dr. B.R. Ambedkar Konasema Dist, Narasarao Peta,Bapatla,Visakhapatnam,Kakinada,Ongole, Kadapa,,SPSR Nellore, Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari, Eluru,Guntur, Tirupati,Chittor,Kurnool,Anantapur


## ఇక్కడో అద్భుతం జరిగింది...
# ఎవరూ చనిపోలేదు

- ఇరాన్ మిస్సైల్ దాడి జరిగిన అరాడ్ నగరాన్ని సందర్శించిన ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు
- ప్రాణనష్టం జరగకపోవడం అద్భుతమేనని వ్యాఖ్య
- ఇరాన్ ప్రపంచ భద్రతకే ముప్పు అని తీవ్ర హెచ్చరిక
- యూరప్‌పై దాడి చేసే సామర్థ్యం కూడా ఇరాన్‌కు ఉందని వెల్లడి
- ఇరాన్‌పై కఠిన చర్యలకు ప్రపంచ దేశాలకు పిలుపు

- మిగతా2లో



## బీజేపీ నేతలు పదవులకోసం.. కులాల మధ్య చిచ్చి పెడుతున్నరు



హైదరాబాద్ పెన్ పవర్:బీజేపీ నేతలపై తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తీవ్ర విమర్శలు చేశారు. దేశ నిర్మాణంలో మోదీ గానీ, మోదీ కుటుంబం గానీ పనిచేయలేదు. .దేశభక్తుడు చెప్పుకుంటున్న సావర్కర్ బ్రిటీష్ వాళ్ల కాళ్ల దగ్గర మోకరిల్లుండు.. అప్పుడు ఇప్పుడు ఎప్పుడూ బీజేపీ నేతలు దేశం కోసం పనిచేయలేదు.. కేవలం పదవులకోసమే మతాలు, కులాల మధ్య చిచ్చుపెడుతున్నారని ఆరోపించారు.గత బీఆర్ ఎస్ పాలనలో విజన్ లేకపోవడం వల్లే రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని అన్నారు. ఆర్థిక సంక్షోభంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలనున అమలు చేస్తోందన్నారు. కేవలం దోచుకోవడమే లక్ష్యంగా పనికిరాని కాళేశ్వరం కట్టారని అన్నారు. బీఆర్ ఎస్ పాలనలో దొడ్డుబియ్యం స్మగ్లింగ్ చేసి కేసీఆర కుంటుంబం జేబులు నింపుకుందన్నారు

- మిగతా2లో



## హైదరాబాదులో శ్లాబు కూలి ఇద్దరు ఎలక్ట్రీషియన్ల మృతి

- బేగంపేటలో అపార్ట్‌మెంట్ శ్లాబు కూలి ఇద్దరి మృతి
- కరెంటు పని చేస్తుండగా ప్రమాదం.. ఇంటి యజమానికి తీవ్ర గాయాలు
- ఇంటి యజమాని పరిస్థితి విషమం

- మిగతా2లో





## 70 లక్షల మందికి
# రైతు భరోసా

- రైతులకు శుభవార్త... రైతు భరోసా నిధులు విడుదల చేసిన సీఎం రేవంత్ రెడ్డి
- రైతు భరోసా పథకం కింద తొలి విడత నిధులు విడుదల
- మొత్తం రూ. 9,000 కోట్లలో... తొలి విడతగా రూ. 3,590 కోట్లు విడుదల
- సోమవారం రైతుల బ్యాంకు ఖాతాల్లోకి డబ్బులు
- ఆర్థిక ఇబ్బందులున్నా సంక్షేమ పథకాలు ఆపబోమని సీఎం రేవంత్ హామీ
- పంట మార్పిడి అవసరమని రైతులకు సూచించిన ముఖ్యమంత్రి

**నర్మెట వేదికగా రూ.9 వేల కోట్లు విడుదల**

**అన్నదాతలకు అన్నగా బాధ్యత తీసుకున్నం**


**రైతును ధైర్యంగా సాగుమడిలో నిలబెట్టేందుకు భరోసా ఇస్తున్న సీఎం రేవంత్ రెడ్డి**

హైదరాబాద్ పెన్ పవర్:తెలంగాణ ప్రభుత్వం రైతులకు శుభవార్త చెప్పింది. రైతు భరోసా పథకం కింద సాగుకు ఆర్థిక సాయం అందించేందుకు తొలి విడత నిధులను విడుదల చేసింది. సిద్దిపేట జిల్లా నర్మెటలో ఆదివారం జరిగిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూ.3,590 కోట్లను విడుదల చేశారు. ఆదివారం బ్యాంకులకు సెలవు కావడంతో, ఈ మొత్తం సోమవారం రైతుల ఖాతాల్లో జమ అవుతుందని ప్రభుత్వం తెలిపింది. రైతు భరోసా పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం మొత్తం 1.50 కోట్ల ఎకరాలకు గాను రూ.9,000 కోట్లు కేటాయించింది. ఇందులో భాగంగా మొదటి విడతను విడుదల చేయగా, మరో 20 రోజుల్లో రెండో విడతగా రూ.2,650 కోట్లు, ఆ తర్వాత మరో 20 రోజుల్లో మిగిలిన రూ.2,760 కోట్లను విడుదల చేయనున్నట్టు సీఎం ప్రకటించారు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని 70 లక్షల మంది రైతులకు ఎకరానికి ఏటా రూ.12,000 చొప్పున పెట్టుబడి సాయం అందుతుంది.

- మిగతా2లో

## ఇక ఉండలేను..

**మార్చి 25న కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తా**



- అవమానాలు ఇక చాలు... రాజీనామాకు ముహూర్తం ఖరారు చేసిన జీవన్ రెడ్డి
- కాంగ్రెస్ పార్టీని వీడనున్న మాజీ మంత్రి జీవన్‌రెడ్డి
- పార్టీలో అవమానాలు భరించలేకే ఈ నిర్ణయమన్న సీనియర్ నేత
- ఈ నెల 25న పార్టీకి రాజీనామా చేయనున్నట్టు వెల్లడి
- కార్యకర్తలతో చర్చించి భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తానని స్పష్టం

హైదరాబాద్ పెన్ పవర్:కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి టి. జీవన్‌రెడ్డి పార్టీని వీడాలని సంచలన నిర్ణయం తీసుకున్నారు. గత 20 నెలలుగా పార్టీలో తీవ్ర అవమానాలు, మానసిక క్షోభ అనుభవిస్తున్నానని, ఇకపై కొనసాగలేనని ఆయన స్పష్టం చేశారు. ఈ నెల 25న కాంగ్రెస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేయనున్నట్టు ప్రకటించారు.ఈ మేరకు జగిత్యాల జిల్లాకు చెందిన తన ముఖ్య అనుచరులు, కార్యకర్తలకు ఆయన ఒక లేఖ రాశారు. "అవమానాలు భరిస్తూ పార్టీలో కొనసాగలేను" అని ఆ లేఖలో తన ఆవేదనను జీవన్‌రెడ్డి వ్యక్తం చేశారు. పార్టీలో తనకు రాజకీయంగా ఇబ్బందికర పరిస్థితులు సృష్టిస్తున్నారని,

- మిగతా2లో



## ఖతార్‌లో కూలిపోయిన సైనిక హెలికాప్టర్... ఆరుగురి మృతి

- ఖతార్ సముద్ర జలాల్లో కుప్పకూలిన సైనిక హెలికాప్టర్
- ప్రమాదంలో ఆరుగురు సిబ్బంది మృతి, ఒకరు గల్లంతు
- సాంకేతిక లోపమే కారణమని వెల్లడించిన రక్షణ శాఖ
- గల్లంతైన వ్యక్తి కోసం కొనసాగుతున్న ముమ్మర గాలింపు
- శత్రుచర్య కాదని స్పష్టం చేసిన అధికారులు

- మిగతా2లో

## ధరణిని బంగాళాఖాతంలో పడేశాం.. సాదాబైనాలకు పరిష్కారం చూపాం

హైదరాబాద్ పెన్ పవర్:రైతుల కళ్లలో ఆనందం చూడటమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఎన్నికుట్రలు చేసినా రైతు సంక్షేమం ఆపమన్నారు. రైతులకు అనేక సమస్యలు సృష్టించిన ధరణిని బంగాళా ఖాతంలో కలిపామన్నారు. సాదాబైనామాలన్నింటికీ పరిష్కారం చూపామన్నారు. ఆదివారం (మార్చి22) సిద్దిపేట జిల్లా నర్మెట్టలో నిర్మించిన ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవంలో పాల్గొని మాట్లాడారు మంత్రి పొంగులేటి.

- మిగతా2లో





## 25 ఏళ్లుగా అధికారంలో..
## ప్రభుత్వాధినేతగా ప్రధాని మోదీ సరికొత్త రికార్డు

- భారత్‌లో అత్యధిక కాలం ప్రభుత్వాధినేతగా మోదీ రికార్డు
- సిక్కిం మాజీ సీఎం పవన్ కుమార్ చామ్లింగ్ రికార్డు బ్రేక్
- సీఎంగా, పీఎంగా కలిపి 25వ సంవత్సరంలోకి అడుగు
- సోషల్ మీడియాలోనూ అరుదైన మైలురాళ్లు దాటిన ప్రధాని
- యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్‌లో ప్రపంచ నేతల్లో అగ్రస్థానం

- మిగతా2లో

## నామరూపాలు లేకుండా చేస్తాం
### మాజీ మంత్రి హెచ్చరిక



హైదరాబాద్ పెన్ పవర్:కాంగ్రెస్ పార్టీ అంటేనే మోసమని.. రాష్ట్రంలో ఆ పార్టీ బరితెగించిందని మాజీమంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్ ఆరోపిం చారు. ఆదివారం ఆయన తెలంగాణ భవన్‌లో మీడియాతో

- మిగతా2లో

## చమురు, గ్యాస్ సరఫరాపై ఢిల్లీలో ప్రధాని మోదీ ఉన్నతస్థాయి సమీక్ష



- పశ్చిమాసియా సంక్షోభం నేపథ్యంలో ప్రధాని మోదీ ఉన్నతస్థాయి సమీక్ష
- పెట్రోలియం, గ్యాస్, విద్యుత్, ఎరువుల సరఫరాపై ప్రధానంగా చర్చ
- అంతర్జాతీయ పరిణామాలను నిశితంగా గమనిస్తున్న కేంద్ర ప్రభుత్వం
- ఇప్పటికే 70% చమురు దిగుమతులు గల్ఫ్ యేతర దేశాల నుంచేనన్న అధికారులు
- ఎల్‌పీజీ సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేవని స్పష్టీకరణ

పెన్ పవర్ డెస్క్:పశ్చిమాసియాలో పెరుగుతున్న ఉద్రిక్తతల నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆదివారం ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహిం చారు. దేశంలో పెట్రోలియం, ముడి చమురు, గ్యాస్, విద్యుత్, ఎరువుల రంగాల్లో సరఫరాకు

- మిగతా2లో

## ఎడిటర్ వ్యూ

# రెండవ మంత్రి పదవి : టీడీపీకా...జనసేనకా ?

తొందరలోనే కూటమి ప్రభుత్వం మంత్రి వర్గ విస్తరణ జరుగుతుందని ప్రచారం అయితే పెద్ద ఎత్తున సాగుతోంది. 2024లో మంత్రివర్గం ఏర్పాటు అయినపుడు విశాఖ జిల్లాకు మంత్రి పదవి దక్కలేదు. మొత్తం అంతా కూటమి ఎమ్మెల్యేలే ఇక్కడ గెలిచారు. అంతే కాదు రాష్ట్రంలో తొంబై వేల పై దాటి మెజారిటీ వచ్చిన టాప్ త్రీ ర్యాంకర్లలో ఇద్దరు ఎమ్మెల్యేలు ఈ జిల్లాలోనే ఉన్నారు. వారిలో ఒకరు భీమిలీ ఎమ్మెల్యే మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు అయితే రెండవ వారు గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు. ఈ ఇద్దరిలో ఎవరో ఒకరికి మంత్రి పదవి కచ్చితంగా దక్కుతుందని అంతా అంచనా వేశారు. కానీ ఏకంగా విశాఖ జిల్లాకే మంత్రి పదవికి చోటు లేకుండా పోయింది.

**అనకాపల్లి జిల్లాకి :**

ఇక అనకాపల్లి జిల్లాలోనూ కూటమి ఎమ్మెల్యేలే మొత్తం గెలిచారు. అయితే ఈ జిల్లా నుంచి పాయకరావుపేట టీడీపీ ఎమ్మెల్యేగా రెండవ సారి గెలిచిన వంగలపూడి అనితకు హోం మంత్రి పదవి అనూహ్యంగా దక్కింది. అలాగే సీనియర్ మోస్ట్ లీడర్ గా ఉన్న నర్సీపట్నం ఎమ్మెల్యే చింతకాయల అయ్యన్నపాత్రుడుకి స్పీకర్ పదవిని ఇచ్చి తగిన న్యాయం చేశారు. అయితే అనకాపల్లిలోనూ సీనియర్ నేతలు చాలా మంది మంత్రి పదవి కోసం ఆశ పడిన పరిస్థితులు ఉన్నాయి. అనకాపల్లి నుంచి గెలిచిన సీనియర్ నేత కొణతాల రామక్రిష్ణకు మంత్రి పదవి కచ్చితంగా జనసేన కోటాలో దక్కుతుందని అంతా అనుకున్నారు. సౌమ్యుడు వివాదరహితుడు, పైగా బలమైన బీసీ సామాజిక వర్గానికి చెందిన నేత కావడంతో పాటు జిల్లా రాజకీయాల మీద సామాజిక భౌగోళిక పరిస్థితుల మీద పూర్తి అవగాహన ఉన్న కొణతాలకు మంత్రి పదవి ఖాయమని లెక్కలేసుకున్నారు. కానీ అది కూడా జరగలేదు. అలాగే మరో సీనియర్ నేత మాడుగుల నుంచి ఎమ్మెల్యే అయిన బండారు సత్యనారాయణ మూర్తి మంత్రి పదవిని ఆశించారు అని ప్రచారం సాగింది.

**విస్తరణలో విస్తరి :**

ఈ నేపథ్యంలో మంత్రి వర్గ విస్తరణ జరుగుతుందని అంతటా ప్రచారం సాగుతోంది. దాంతో కచ్చితంగా మంత్రి పదవి ఈ రెండు జిల్లాలలో ఆశావహులకు దక్కుతుందని అనుచరులు అయితే ధీమాగా ఉన్నారు. అనకాపల్లి జిల్లా విషయానికి వస్తే కొణతాల రామక్రిష్ణకు జనసేన తరపున ఇచ్చే మంత్రి పదవి దక్కుతుందని అంటున్నారు. జనసేనలో ముగ్గురు మంత్రులు ఉన్నారు, విశాఖ నుంచి మరో మంత్రి పదవిని ఆ పార్టీ ఆశిస్తోంది. ఆ పదవిని బీసీ నేతకు సీనియర్ కి ఇవ్వడం ద్వారా జనసేన సామాజిక న్యాయం పాటించాలని చూస్తోంది అని అంటున్నారు. అంతే కాదు ప్రాంతీయ సమతూకం సరిపోతుందని ఉత్తరాంధ్రాలో రానున్న కాలంలో మరింతగా బలపడేందుకు కొణతాల లాంటి వారికి మంత్రి పదవి బాధ్యతలు అప్పగిస్తే బాగుంటుందని పార్టీ పెద్దలు ఆలోచిస్తున్నారు అని అంటున్నారు.

**విశాఖ జిల్లాలో చూస్తే :**

ఇక విశాఖ జిల్లాలో ఈసారి విస్తరణలో కచ్చితంగా ఒకరికి చాన్స్ ఉంటుందని అంటున్నారు. కూటమి ప్రభుత్వం విశాఖ జిల్లాలోనే ఎక్కువగా ఫోకస్ పెడుతూ అభివృద్ధికి అవకాశం ఇస్తోంది. దాంతో మంత్రి స్థానికంగా ఉంటే బాగుంటుంది అన్న భావన నెలకొంది అంటున్నారు. అయితే ఈ మంత్రి పదవి కోసం టీడీపీలో పోటీ భారీగానే ఉంది. అలాగే బీజేపీ నుంచి జనసేన నుంచి ఆశిస్తున్న వారు ఉన్నారు. ఇక విశాఖ జిల్లాను ఉమ్మడిగా చూసినపుడు స్పీకర్ పదవి ఇచ్చారు, ఒక మంత్రిగా ఇప్పటికే హోం మంత్రి ఉన్నారు. ఇస్తే గిస్తే మరో పదవి ఇస్తారు అని అంటున్నారు. మరి దాని కోసం పెద్ద ఎత్తున పోటీ ఉంటే ఎవరికి దక్కుతుంది అన్నదే చర్చగా ముందుకు వస్తోంది.

**రెండు పార్టీల మధ్యలో :**

రెండు పార్టీలైన జనసేన టీడీపీ మంత్రి పదవి కోసం పోటీ పడుతున్నట్లుగా కనిపిస్తోంది. అనకాపల్లి జిల్లాలో రెండవ మంత్రి పదవి ఉండదని అంటున్నారు. ఒకవేళ ఉంటే వంగలపూడి అనితకు పక్కన పెట్టాల్సి ఉంటుందని చెబుతున్నారు. విశాఖ జిల్లాలో మంత్రి పదవి అయితే కచ్చితంగా తెలుగుదేశం పార్టీకి చెందిన వారికే ఇస్తారు అని ప్రచారం సాగుతోంది. మరి కొణతాలకు మంత్రి పదవి అంటూ వస్తున్న ఊహాగానాల సంగతేంటని ఆలోచిస్తే మాత్రం అనితని తప్పిస్తేనే తప్ప అది సాధ్యపడదని అంటున్నారు విస్తరణ కానీ పునర్ వ్యవస్థీకరణ కానీ చేస్తే అపుడు భారీ మార్పులు ఉండొచ్చుని అలా పాత వారిలో ఆరేడు మందిని పక్కన పెట్టి కొత్త వారికి చోటు ఇవ్వవచ్చు అని అంటున్నారు. ఏది ఏమైనా కాబోయే మంత్రులుగా కొణతాల రామక్రిష్ణతో పాటు పల్లా శ్రీనివాస్, గంటా శ్రీనివాస్ పేర్లు అయితే ఎక్కువగా వినిపిస్తున్నాయని అంటున్నారు.

# 70 లక్షల మందికి రైతు భరోసా

- మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ, రైతుల సంక్షేమ పథకాలను కొనసాగిస్తున్నామని స్పష్టం చేశారు. గత ప్రభుత్వ హయాంలో రైతుల సంక్షేమానికి నెలకు రూ.2,533 కోట్లు ఖర్చు చేస్తే, తమ ప్రభుత్వం నెలకు రూ.5,500 కోట్లు ఖర్చు చేస్తోందని తెలిపారు. పంటలకు గిట్టుబాటు ధర కల్పించి రైతుల కళ్లలో ఆనందం చూడటమే తమ లక్ష్యమని ఆయన అన్నారు. పంట నష్టపోయిన రైతులకు కూడా పరిహారం అందిస్తున్నామని చెప్పారు.

వరి ఉత్పత్తిలో తెలంగాణ దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో ఉందని సీఎం వెల్లడించారు. ఈ సీజన్‌లో ప్రభుత్వం 71 లక్షల టన్నుల వరి ధాన్యాన్ని సేకరించిందని, అయితే కేంద్ర ప్రభుత్వం 50 లక్షల టన్నులకు మించి కొనుగోలు చేయడం లేదని విచారం వ్యక్తం చేశారు. రైతులు వరికే పరిమితం కాకుండా పంట మార్పిడిపై దృష్టి సారించాలని, కేంద్ర ప్రభుత్వ సహకారంతో రైతులు పండించే అన్ని పంటలకు లాభాలు వచ్చేలా చూస్తామని హామీ ఇచ్చారు.

## బీజేపీ నేతలు పదవులకోసం.. కులాల మధ్య చిచ్చి పెడుతున్నారు

- మొదటి పేజీ తరువాయి

మహేష్ గౌడ్. సీఎం రేవంత్ రెడ్డి సన్న బియ్యం పథకం ద్వారాపేదల కడుపు నింపుతున్నారని అన్నారు.

ఏప్రిల్ చివరి వారం లోగా అన్ని కార్పొరేషన్ పదవులు భర్తీ చేస్తామన్నారు. బీఆర్ఎస్ పని అయిపోయింది.. మళ్లీ మొలకెత్తదు.. రాష్ట్రంలో బీజేపీయే కాంగ్రెస్ పోటీ అన్నారు. సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళితే మళ్లా కాంగ్రెస్ పార్టీ దే అధికారం అని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు.

# ఇక ఉండలేను..

## మార్చి 25న కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తా

- మొదటి పేజీ తరువాయి

ఇది మానసికంగా ఎంతో బాధించిందని ఆయన వాపోయారు.తన భవిష్యత్ రాజకీయ కార్యాచరణపై త్వరలోనే స్పష్టత ఇస్తానని జీవన్‌రెడ్డి తెలిపారు. స్థానిక నేతలు, కార్యకర్తలతో సమావేశమై, వారి సలహాలు సూచనలు తీసుకున్న తర్వాతే తుది నిర్ణయం ప్రకటిస్తానని లేఖలో పేర్కొన్నారు. "నా రాజకీయ ప్రస్థానంలో మీ తోడు, మార్గదర్శనం కావాలి" అని ఆయన కార్యకర్తలను కోరారు.

జీవన్‌రెడ్డి రాజీనామా ప్రకటనతో ఆయన ఏ పార్టీలో చేరతారనే దానిపై జగిత్యాల జిల్లా రాజకీయ వర్గాల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ఆయన నిర్ణయం స్థానిక రాజకీయాలపై ఎలాంటి ప్రభావం చూపుతుందోనని ఆసక్తిగా చర్చించుకుంటున్నారు.

## ధరణిని బంగాళాఖాతంలో పడేశాం.. సాదాబైనాలకు పరిష్కారం చూపాం

- మొదటి పేజీ తరువాయి

అంతకుముందు మూడు వందల కోట్ల రూపాయలతో సిద్దిపేట జిల్లా నర్మెట్టలో నిర్మించిన ఆయిల్ పామ్ ఫ్యాక్టరీనిసీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఫ్యాక్టరీని ప్రారంభించి రైతన్నలకు అంకితం చేశారు. అక్కడే రూ.80 కోట్లతో నిర్మించే రిఫైనరీ యూనిట్?కు శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయిల్ ఫ్యాక్టరీని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి వెంట మంత్రులు వివేక్ వెంకట స్వామి, తుమ్మల నాగేశ్వర్ రావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంటకస్వామి మాట్లాడుతూ.. రాష్ట్రంలో అద్భుతమైన అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్లు ఏర్పాటు చేశామని..

కొత్త ఉద్యోగాల కల్పనకు ఏటీసీలు ఉపయోగపడతాయని తెలిపారు. రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు స్కిల్ నేర్పించి ఉద్యోగాలు ఇప్పిస్తున్నామన్నారు. ఏటీసీలో ట్రైనింగ్ తీసుకుని విద్యార్థులకు రూ.2 వేలు ఇస్తున్నామని తెలిపారు. సిద్ధిపేటలో ఏ సమస్య ఉన్నా పరిష్కరిస్తామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారన్నారు.

## నామరూపాలు లేకుండా చేస్తాం

- మొదటి పేజీ తరువాయి

మాట్లాడారు. బీసీ వర్గాలను ఓటు బ్యాంకుగా ఉపయోగించుకోవడం తప్ప చేసిందదేమీ లేదన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీలు, మైనార్టీల ఓట్లతోనే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని.. అయినప్పటికీ బడ్జెట్‌లో వృత్తి కులాలను ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని ఆరోపించారు. బీసీల్లో ఎక్కువ మంది వృత్తి కులాలపై ఆధారపడి బతుకుతున్నారని తెలిపారు. ఏటా బీసీలకు 20 వేల కోట్ల బడ్జెట్ అన్నారని.. ఇప్పటివరకు రూ.5 వేల కోట్లు మాత్రమే ఖర్చు పెట్టారని ఆరోపించారు. ముదిరాజ్‌లను బీసీ ఏలో చేరుస్తామని చెప్పారని.. ఇప్పటివరకు ఏమైందో తెలియదన్నారు.బీసీలకు ఆత్మ గౌరవ భవనాలకు రూ.10 వేల కోట్ల విలువైన స్థలాలు కేసీఆర్ కేటాయించారని తెలిపారు. ఈ ప్రభుత్వంలో విద్య, ఉద్యోగాల్లో బీసీల ప్రస్తావన లేదని.. ఎంబీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ, నిధుల ఊసే లేకుండా పోయిందని అన్నారు. బీసీలకు కనీసం నామినేటెడ్ పదవులు సైతం ఇవ్వడం లేదన్నారు. బీసీ సబ్ ప్లాన్ ఎక్కడికి పోయిందని నిలదీశారు. ప్రజలను నట్టేట ముంచడంలో కాంగ్రెస్ పార్టీ దేశానికి రోల్ మోడల్ అని విమర్శించారు. ఫ్యూచర్ సిటీ, మూసీ ప్రక్షాళనలు ఎవరికి కావాలని.. వీటితో బీసీలకు న్యాయం జరుగుతుందా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీని బీసీ సమాజం క్షమించదని.. భవిష్యత్తులో నామరూపాలు లేకుండా చేస్తారని హెచ్చరించారు.

## ఇక్కడో అద్భుతం జరిగింది... ఎవరూ చనిపోలేదు

ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ఆదివారం దక్షిణ ఇజ్రాయెల్‌లోని అరాడ్ నగరాన్ని సందర్శించారు. ఇరాన్ ప్రయోగించిన మిస్సైల్ పడిపోయిన ప్రదేశాన్ని ఆయన పరిశీలించారు. "నేను ఇక్కడ అరాడ్‌లో ఉన్నాను. ఇక్కడో అద్భుతం జరిగింది, ఎవరూ చనిపోలేదు. కానీ మనం కేవలం అద్భుతాలపై ఆధారపడదల్చుకోలేదు. ఈ పోరాటంలో మనమే గెలుస్తున్నాం, శత్రువును అణిచివేస్తున్నాం" అని నెతన్యాహు అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత 48 గంటల్లో జరిగిన ఘటనలు ఇరాన్ ప్రపంచ భద్రతకు ఎంత ప్రమాదకరమో నిరూపిస్తున్నాయని హెచ్చరించారు. అరాడ్, డిమోనా నగరాల్లోని పౌర ప్రాంతాలే లక్ష్యంగా ఇరాన్ మిస్సైళ్లతో దాడి చేసిందని, ఈ దాడుల్లో సుమారు 200 మంది గాయపడ్డారని తెలిపారు. అరాడ్‌లో రెండు భవనాల మధ్య క్షిపణి పడినా ప్రాణనష్టం జరగకపోవడం అదృష్టమని, కానీ పౌరులను చంపడమే ఇరాన్ ఉద్దేశమని ఆయన ఆరోపించారు.

ఇటీవల ఇరాన్ ప్రయోగించిన ఖండాంతర బాలిస్టిక్ మిస్సైల్ (ఐసీబీఎమ్) హిందూ మహాసముద్రంలోని డీగో గార్సియా సైనిక స్థావరంపై పడిందని, అది 4,000 కిలోమీటర్లు ప్రయాణించిందని నెతన్యాహు పేర్కొన్నారు. "ఇరాన్ ఇప్పుడు యూరప్ లోతుల్లోకి కూడా చేరగల సామర్థ్యం కలిగి ఉంది. వారు అందరినీ తమ పరిధిలోకి తెచ్చుకున్నారు" అని ఆయన హెచ్చరించారు.అంతర్జాతీయ సముద్ర మార్గాలను, ఇంధన సరఫరా వ్యవస్థలను బెదిరిస్తూ ఇరాన్ ప్రపంచాన్ని బ్లాక్‌మెయిల్ చేయాలని చూస్తోందని నెతన్యాహు విమర్శించారు. ఇజ్రాయెల్, అమెరికాతో పాటు ప్రపంచ దేశాలన్నీ కలిసి ఇరాన్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. తాము ఇరాన్ పౌరులను కాకుండా, ఆ దేశ పాలనాయంత్రాంగం, వారి స్థావరాలు, ఆర్థిక వనరులనే లక్ష్యంగా చేసుకుంటున్నామని స్పష్టం చేశారు. ఈ ఘటనలతో ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు మరింత తీవ్రస్థాయికి చేరాయి.

## హైదరాబాదులో శ్లాబు కూలి ఇద్దరు ఎలక్ట్రీషియన్ల మృతి

హైదరాబాద్‌లోని బేగంపేటలో ఆదివారం ఘోర ప్రమాదం జరిగింది. ఓ అపార్ట్‌మెంట్‌లోని బాల్కనీ శ్లాబు కూలిపోవడంతో ఇద్దరు ఎలక్ట్రీషియన్లు అక్కడికక్కడే మృతి చెందగా, మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. పంజాగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలోని కుందన్‌బాగ్, మెథడిస్ట్ కాలనీలో ఈ ఘటన చోటుచేసుకుంది.పోలీసుల వివరాల ప్రకారం, మూడో అంతస్తులోని తన ఫ్లాట్‌లో ఎలక్ట్రికల్ పనుల కోసం ఇంటి యజమాని దివాకర్ ప్రసాద్ ఇద్దరు ఎలక్ట్రీషియన్లను పిలిపించారు. ఆసిఫ్‌నగర్‌కు చెందిన దేవిదాస్ (56), వివేక్ (32) పనులు చేస్తుండగా, యజమాని దివాకర్ బాల్కనీలో నిల్చుని ఉన్నారు. ఈ క్రమంలో బాల్కనీ శ్లాబు ఒక్కసారిగా కూలిపోవడంతో ముగ్గురూ కిందపడిపోయారు. ఈ దుర్ఘటనలో దేవిదాస్, వివేక్ అక్కడికక్కడే మృతి చెందారు. తీవ్రంగా గాయపడిన దివాకర్ ప్రసాద్‌ను ఆసుపత్రికి తరలించగా, ఆయన పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రి మార్చురీకి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## చమురు, గ్యాస్ సరఫరాపై ఢిల్లీలో ప్రధాని మోదీ ఉన్నతస్థాయి సమీక్ష

- మొదటి పేజీ తరువాయి

ఎలాంటి ఆటంకాలు లేకుండా చూడటంపై ఈ సమావేశంలో ప్రధానంగా దృష్టి సారించారు. ఈ కీలక రంగాల్లో సరఫరా వ్యవస్థను నిరంతరాయంగా కొనసాగించడం, లాజిస్టిక్స్‌ను పటిష్టం చేయడం, పంపిణీ వ్యవస్థలను క్రమబద్ధీకరించడం వంటి అంశాలపై చర్చించారు. దేశ ఇంధన భద్రతను కాపాడేందుకు తీసుకుంటున్న చర్యలను అధికారులు ప్రధానికి వివరించారు. అంతర్జాతీయ మార్కెట్లలోని ఒడుదొడుకుల ప్రభావం వినియోగదారులు, పరిశ్రమలపై పడకుండా ప్రభుత్వం నిశితంగా గమనిస్తోందని ఉన్నతాధికారులు తెలిపారు. తగినన్ని నిల్వలను కొనసాగించేందుకు, సరఫరా గొలుసును బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ప్రపంచ ఇంధన వాణిజ్యంలో కీలకమైన హార్ముజ్ జలసంధి వంటి సముద్ర మార్గాలకు అంతరాయం కలగవచ్చనే ఆందోళనల నేపథ్యంలో ఈ సమీక్ష ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ పరిణామాలపై ప్రధాని మోదీ ఒకరోజు ముందే ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్‌తో ఫోన్‌లో మాట్లాడారు. శాంతి, స్థిరత్వం అవసరాన్ని నొక్కిచెప్పడంతో పాటు, అంతర్జాతీయ నౌకాయాన మార్గాలను సురక్షితంగా ఉంచాల్సిన ప్రాముఖ్యతను ఆయన వివరించారు. మధ్యప్రాచ్యంపై ఆధారపడటాన్ని తగ్గించుకోవడంలో భాగంగా, భారతదేశం ఇప్పటికే తన చమురు దిగుమతులను అమెరికా, రష్యా, నైజీరియా వంటి దేశాల నుంచి పెంచుకుంది. ప్రస్తుతం మన చమురు దిగుమతుల్లో దాదాపు 70 శాతం గల్ఫ్ యేతర దేశాల నుంచే వస్తున్నాయని అధికారులు పేర్కొన్నారు. ఎల్‌పీజీ సరఫరాలో ఇబ్బందులు రాకుండా అమెరికా నుంచి కూడా దిగుమతులు చేసుకుంటున్నామని, వినియోగదారుల స్థాయిలో సరఫరాకు ఎలాంటి అంతరాయం లేదని వారు స్పష్టం చేశారు.

## 25 ఏళ్లుగా అధికారంలో.. ప్రభుత్వాధినేతగా ప్రధాని మోదీ సరికొత్త రికార్డు

ప్రధాని నరేంద్ర మోదీ భారత రాజకీయాల్లో ఓ చారిత్రక మైలురాయిని అందుకున్నారు. ఎన్నికైన ప్రభుత్వానికి అత్యధిక కాలం అధినేతగా పనిచేసిన వ్యక్తిగా ఆయన సరికొత్త రికార్డు సృష్టించారు. ఈ క్రమంలో సిక్కిం మాజీ సీఎం పవన్ కుమార్ చామ్లింగ్ పేరిట ఉన్న రికార్డును మోదీ అధిగమించారు. ప్రజా జీవితంలో నాయకత్వ బాధ్యతలు చేపట్టి ఆయన 25వ సంవత్సరంలోకి అడుగుపెట్టారు.పవన్ కుమార్ చామ్లింగ్ సిక్కిం సీఎంగా 8,930 రోజులు పదవిలో కొనసాగగా, నరేంద్ర మోదీ ఆ రికార్డును దాటి 8,931 రోజులు పూర్తి చేసుకున్నారు. గుజరాత్ ముఖ్యమంత్రిగా, భారత ప్రధానిగా ఆయన పనిచేసిన కాలాన్ని కలిపి ఈ ఘనత సాధించారు. ఈ అరుదైన మైలురాయి ఆయన సుదీర్ఘ రాజకీయ ప్రస్థానానికి, నిరంతర ప్రజాసేవకు నిదర్శనంగా నిలుస్తోందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

**సీఎంగా, పీఎంగా అత్యధిక కాలం**

నరేంద్ర మోదీ 2001 అక్టోబర్ 7న గుజరాత్ ముఖ్యమంత్రిగా తొలిసారి బాధ్యతలు చేపట్టారు. 2014 మే 21 వరకు, దాదాపు 13 ఏళ్లకు పైగా ఆ పదవిలో కొనసాగి, గుజరాత్‌కు అత్యధిక కాలం పనిచేసిన సీఎంగా నిలిచారు. అనంతరం 2014 మే 26న 14వ భారత ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేశారు. స్వాతంత్ర్యం తర్వాత జన్మించి ప్రధాని అయిన తొలి వ్యక్తిగా, వరుసగా 2014, 2019, 2024 లోక్‌సభ ఎన్నికల్లో గెలిచిన నేతగా ఆయనకు పలు రికార్డులు ఉన్నాయి. పూర్తి మెజారిటీ సాధించిన తొలి కాంగ్రెసేతర ప్రధానిగా, రెండు పూర్తి పదవీకాలాలు పూర్తిచేసి మూడోసారి అధికారంలోకి వచ్చిన తొలి కాంగ్రెసేతర నేతగా కూడా ఆయన ఘనత సాధించారు.

**సోషల్ మీడియాలోనూ పలు మైలురాళ్లు**

రాజకీయ రికార్డులతో పాటు, డిజిటల్ ప్రపంచంలోనూ మోదీ తనదైన ముద్ర వేస్తున్నారు. ఈ ఏడాది ఆయన సోషల్ మీడియాలోనూ పలు మైలురాళ్లను దాటారు. ఇటీవలే తన యూట్యూబ్ ఛానెల్‌లో 3 కోట్ల మంది సబ్‌స్క్రైబర్లను సంపాదించుకుని, ప్రపంచ నేతల్లో అగ్రస్థానంలో నిలిచారు. గత ఫిబ్రవరిలో ఇన్‌స్టాగ్రామ్‌లో 10 కోట్ల మంది ఫాలోవర్లను దాటిన తొలి ప్రపంచ నేతగా రికార్డు సృష్టించారు. ప్రస్తుతం ఆయనకు ఇన్‌స్టాలో 10.1 కోట్ల మంది, ఎక్స్ (ట్విట్టర్) లో 10.64 కోట్ల మంది ఫాలోవర్లు ఉన్నారు.

## ఖతార్‌లో కూలిపోయిన సైనిక హెలికాప్టర్... ఆరుగురి మృతి

ఖతార్‌లో ఆదివారం ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. ఆ దేశానికి చెందిన ఒక సైనిక హెలికాప్టర్ సముద్ర జలాల్లో కుప్పకూలింది. ఈ దుర్ఘటనలో ఆరుగురు సిబ్బంది మరణించగా, మరొకరు గల్లంతయ్యారు. గల్లంతైన వ్యక్తి కోసం అధికారులు ముమ్మర గాలింపు చర్యలు చేపట్టారు.

విధి నిర్వహణలో భాగంగా వెళ్లిన హెలికాప్టర్‌లో సాంకేతిక లోపం తలెత్తడమే ప్రమాదానికి కారణమని ఖతార్ రక్షణ మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఒక ప్రకటన విడుదల చేసింది. "ఖతార్‌కు చెందిన హెలికాప్టర్ రొటీన్ డ్యూటీలో ఉండగా సాంకేతిక సమస్య కారణంగా దేశ జలాల్లో కూలిపోయింది" అని ఆ ప్రకటనలో పేర్కొంది.ప్రమాద సమయంలో హెలికాప్టర్‌లో మొత్తం ఏడుగురు సిబ్బంది ఉన్నారని ఖతార్ అంతర్గత వ్యవహారాల మంత్రిత్వ శాఖ తెలిపింది. వీరిలో ఆరుగురి మృతదేహాలను వెలికితీశారు. గల్లంతైన ఏడో వ్యక్తి కోసం కోస్ట్ గార్డ్, బోర్డర్ సెక్యూరిటీ, అంతర్గత భద్రతా దళాలకు (లెఖ్వియా) చెందిన ప్రత్యేక బృందాలు తీవ్రంగా గాలిస్తున్నాయి.మధ్యప్రాచ్యంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న తరుణంలో ఈ ఘటన జరగడంతో పలు అనుమానాలు వ్యక్తమయ్యాయి. అయితే, ఇది కేవలం సాంకేతిక లోపం వల్ల జరిగిన ప్రమాదమేనని, దీని వెనుక ఎలాంటి శత్రుచర్య లేదని అధికారులు స్పష్టం చేశారు. ప్రమాదానికి గురైన హెలికాప్టర్ రకం, అది కూలిపోయిన కచ్చితమైన ప్రదేశం వంటి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

పెన్ పవర్
తెలంగాణ రౌండప్




బౌరంపేట్‌లో డిపిఎస్ ఎదురుగా భారీ అక్రమ షెడ్డు..

# ముడుపులే లక్ష్యం..?
# సహకరించడమే ధ్యేయం..?


- బహుదూర్‌పల్లిలో భారీ షెడ్డు-డి.పోచంపల్లి సర్వే నెం.128లో అక్రమ షెడ్లకు..!
- టౌన్‌ప్లానింగ్ అధికారుల సమిష్టి సహకారంతో యధేచ్ఛగా పనులు..!
- అధికారులను మించిన నూతన చైన్‌మెన్‌లు.. 'నో' రెస్పాన్స్'..!
- విధుల పట్ల అవగాహన కల్పించక పోయినా..! అక్రమార్కులకు సహకారం..!
- అధికారపార్టీ యువ నాయకుడికి..! టౌన్‌ప్లానింగ్ బానిసత్వంమా..?
- దుండిగల్ సర్కిల్‌లో అక్రమ కట్టడాలపై.. సిఫార్సుల మాటున విధులు తాకట్టు..?
- చట్టాన్ని అమలు చేయాల్సిన టౌన్‌ప్లానింగ్ అధికారులు అమ్ముడు పోతున్నారా..?
- బాధ్యతాయుతమైన విధులను వసూళ్ళకే పరిమితం చేస్తున్నారని విమర్శలు..!
- బహుదూర్‌పల్లిలో యధేచ్ఛగా 1500 గజాల అక్రమ షెడ్డు నిర్మాణం..!
- చర్యలకు అడ్డుగా అధికారపార్టీ నాయకులు అంటున్న టౌన్‌ప్లానింగ్ యంత్రాంగం..?
- అధికారపార్టీ నేతల సిఫార్సులే శాసనంగా..! భావించి దుండిగల్ టౌన్‌ప్లానింగ్ అమలు..!

## దుండిగల్ సర్కిల్ టౌన్‌ప్లానింగ్ అధికారుల సహకారంతో అక్రమ నిర్మాణాల పర్వం..

టౌన్‌ప్లానింగ్ అధికారుల పనితీరు రోజు రోజుకు తీవ్ర విమర్శలకు దారితీస్తుంది..! విధులు పక్కనపెట్టి, సిఫార్సులు అమలు చేయడమే పనిగా పెట్టుకున్నారని, సర్వత్రా ఆరోపణలు వినిపిస్తున్నాయి.. అక్రమ కట్టడాలు పూర్తయ్యే వరకు, సహకరించడం, ఆ తర్వాత "నోటీసులు-సీజింగ్‌లు" డ్రామాతో వదిలేయడం అంతా టౌన్‌ప్లానింగ్ అధికారుల దిట భాగమేనని దుండిగల్ సర్కిల్ సిఎంసి పరిధిలో అనుమతులున్నా- లేకున్నా వందకు వంద శాతం అక్రమ నిర్మాణాలే దర్శనమిస్తాయి.. టిజి-బిపాస్ చట్టం అమలు కేవలం "నోటీసులు-సీజింగ్‌ల" వరకే పరిమితం అవుతున్నాయి.. ఆ తదుపరి ఘట్టానికి చేరుకునే లోపే, ఓవైపు నాయకుల సిఫార్సులు, మరోవైపు అధికారులను ప్రసన్నం చెసుకుంటే ఇక అంతే సంగతులు.. మెజారిటీతో రాజకీయ పార్టీలు ఏర్పాటు చేసిన ప్రభుత్వాలకు, పరిపాలనా సౌలభ్యం కోసం, అధికార యంత్రాంగం, పాలకులకు అనుకూలంగా వ్యవహరించడం ఆచారంగా వస్తున్నదే..!కానీ దీనిని ఆసరాగా చేసుకుని పార్టీల కండువాలు కప్పుకున్న ప్రతి గల్లి నాయకులకు అధికారులపై పెత్తనం చెలాయించే అధికారాన్ని- అనధికారికంగా అప్పగించి, పాలుకులు అబాసుపాలు అవుతున్నారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా "అధికారులు-అధికారపార్టీ నాయకుల" కలయికతో బరితెగింపు చర్యలు కొత్తేమి కాదు, నిత్యం ఎన్నో చూస్తున్నవే..!

మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్,మార్చి 22:

-4లో




బహుదూర్‌పల్లిలో అక్రమ భారీ షెడ్డు నిర్మాణ పనులు వేగవంతం..

01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసీఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# ఆర్య వైశ్యుల్లో గాంధీ పుట్టడం దేశానికే గర్వకారణం



**హైదరాబాద్ పెన్ పవర్:** ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక వంటివారు ఆర్య వైశ్యులని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఆదివారం (మార్చి 22) హైదరాబాద్?లోని ఎల్బీ స్టేడియంలో శ్రీ వాసవి మహోత్సవ్ కార్యక్రమం జరిగింది. సీఎం రేవంత్ రెడ్డి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. తెలంగాణ రాష్ట్ర నిర్మాణంలో ఆర్య వైశ్యలు కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. ఆరు కార్పొరేషన్ చైర్మన్ పదవుల్లో ఒకటి ఆర్య వైశ్యులకు ఇచ్చామని తెలిపారు. అఖండ భారత దేశంలో అహింసాతో యుద్ధాన్ని గెలవచ్చని చూపించిన మహాత్మ గాంధీ కూడా ఆర్య వైశ్యుడేనని పేర్కొన్నారు. ఎలాంటి హింసా యుద్ధం చేయకుండా బ్రిటీషర్స్?ను భారత నుంచి తరిమి కొట్టారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్య వైశ్య సమాజానికి అండగా ఉంటుందని.. సముచిత స్థానం కల్పిస్తామన్నారు. ఆర్య వైశ్యుల పండగలను అధికారికంగా నిర్వహించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు.102 చరణాలతో కూడిన వాసవీ పారాయణన్ని గినిస్ వరల్డ్ రికార్డ్ అటెంప్ట్ చేస్తున్న ఆర్యవైశ్య సమాజానికి కంగ్రాట్స్ చెప్పారు.

# నర్సరీ నుంచి ఇంటర్ దాకా భోజనం.. ప్రతి ఇంటికీ ఇన్సూరెన్స్

## డిప్యూటీ సీఎం భట్టి సంచలన ప్రకటన



**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణ రాష్ట్ర బడ్జెట్‌పై ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలపై డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క ఘాటుగా స్పందించారు. ఆదివారం మీడియా ప్రతినిధులతో మాట్లాడిన ఆయన, తమ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ వెనుక ఉన్న అసలు ఉద్దేశ్యాన్ని వివరించారు. బడ్జెట్ అంటే కేవలం కాగితాల మీద ఉండే అంకెలు కావని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. "బడ్జెట్ అంటే కేవలం సంఖ్యల సమాహారం కాదు.. అది రాష్ట్రంలోని ప్రతి పౌరుడి జీవన స్థితిగతులను మెరుగుపరిచే ఒక గొప్ప ప్రణాళిక. సామాన్యుడి జీవితంలో మార్పు తీసుకువచ్చే సంఖ్యలవి," అని ఆయన వివరించారు.

-6లో

# ముడుపులే లక్ష్యం..? సహకరించడమే ధ్యేయం..?


బహుదూర్‌పల్లిలో అనుమతులు ఒకరకంగా.. నిర్మాణం మరోరకంగా.. సీజ్ చేసి చేతులు దులుపుకుని..


బహుదూర్‌పల్లిలో మరో అక్రమ నిర్మాణం అధికారపార్టీ అండతో నోటీసుతో సరి పెట్టిన టౌన్‌ప్లానింగ్..


బౌరంపేట్‌లో అక్రమ షెడ్డు..










## లిపట్టణ ప్రణాళిక పనితీరు హాస్యాస్పదం..

అక్రమ నిర్మాణాలు చేపట్టే సమయంలో దుండిగల్ టౌన్‌ప్లానింగ్ నిద్రపోతున్నట్టు వ్యవహరించడం ఆనవాయితీ..! ఆ తర్వాత సెటిల్మెంట్‌ల ప్రక్రియ ముగించుకుని, నోటీసులు- సీజింగ్‌లే శాశ్వత చర్యలుగా నమ్మిస్తారు.. ఇదంతా అక్రమార్కులతో అధికారుల ఒప్పందంలో భాగమేనని పలువురు విమర్శిస్తున్నారు.. ఇప్పటి వరకు ఈ ఎనిమిదేళ్ళ దుండిగల్ సర్కిల్ ప్రస్తానంలో "నోటీసులు-సీజింగ్‌ల" అక్రమ నిర్మాణాలు నేలమట్టం చేసిన దాఖలాలు ఉన్నాయా..? టిజి-బిపాస్ చట్ట ప్రకారం ఏర్పాటు చేసిన "టాస్క్ ఫోర్స్ కమిటీ" చర్యలల్లో పాల్గొన్న సందర్భాలు ఉంటే చెపుతారా..? నిరూపించగలరా..? వీటిపై ప్రశ్నించాల్సిన పైఅధికారులు కూడా "బెల్లం కొట్టిన రాయిలా" పడి ఉండటం అనుమానాలను రెకెత్తిస్తుంది.. అధికారుల్లో పారదర్శకత కనుమరుగైంది.. అధికారమే అండగా అధికారులు బరితెగించి విధులు నిర్వర్తించడమే కారణంగా ఆరోపిస్తున్నారు..

## టౌన్‌ప్లానింగ్ సౌజన్యంతో.. అక్రమ షెడ్లు దినదినాభివృద్ధి..?

దుండిగల్ సర్కిల్ సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో టిజి-బిపాస్ చట్టాన్ని పాతరేశారు.. నిబంధనలకు తిలోదకాలు పలికి, అధికారులు నిధులు సమకూర్చుకునే వేటలో భాగంగా అక్రమార్కులకు సహకరించడం పరిపాటిగా మారింది.. అందుకు బహుదూర్‌పల్లిలో భారీ అక్రమ షెడ్డు తోపాటు, దొమ్మర పోచంపల్లి సర్వే నెం.128లో అక్రమ షెడ్లు ఉదాహరణ.. వాటిపై చర్యలకు అధికారపార్టీ యువ నాయకుడు అడ్డు పడుతున్నట్టు బుకాయించడం విశేషం.. బహుదూర్‌పల్లిలో 1500 గజాల్లో అక్రమ షెడ్లు దినదినాభివృద్ధి చెందడమే ప్రత్యక్ష సాక్ష్యం.. మరోవైపు బహుదూర్‌పల్లిలో సీజ్ చేసిన అక్రమ నిర్మాణం లోపల పనులు చేస్తున్నట్టు సమాచారం.. దీంతో పాటు బహుదూర్‌పల్లి లోని బిల్డర్ సిద్దార్థ గుప్త అక్రమ నిర్మాణానికి నోటీసులిచ్చి 10 రోజులు గడిచాయి.. తదుపరి చర్యలు లేకుండా, యువ నాయకుని సిఫార్సులు ఉన్నట్టు సమాచారం.. దుండిగల్ టౌన్‌ప్లానింగ్ అధికారుల జీవితకాలం విధులు పనికిమాలిన సిఫార్సులకే ప్రాధాన్యత ఇస్తుంటే..! చట్టాలను అమలు చేసేదెప్పుడు..? చర్యలు తీసుకునేది ఎప్పుడని పలువురు ఎద్దేవా చేస్తున్నారు..

- 3 పేజి తరువాయి

దుండిగల్ సర్కిల్ సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మల్లంపేట్, బౌరంపేట్, బహుదూర్‌పల్లి, గండిమైసమ్మలో వందలాది అక్రమ కట్టడాలకు, టౌన్‌ప్లానింగ్ అధికారులు బహిరంగంగానే సహకరిస్తున్న సంగతి తెలిసిందే.. వార్తలు వచ్చినా ఉన్నతాధికారుల పట్టించుకోకపోవడం గమనార్హం.. ఈ వ్యవహారంలో అధికారులు అందరూ వాటాదారులు అయినందునే నిర్లక్ష్యం వహిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.. అధికారపార్టీ యువనాయకుని సిఫార్సులకు దూడూ బసవన్నలా తలూపుతూ, ప్రభుత్వ ఖజానాకు చేరాల్సిన నిధులు, "అక్రమార్కులు-అధికారులు" పంచుకు తింటున్నారని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.. అనుమతుల్లేని ప్రమాదకర అక్రమ నిర్మాణాలకు సహకరించేందుకు దుండిగల్ సర్కిల్ టౌన్‌ప్లానింగ్‌లో ఓ అధికారి కీలకంగా వ్యవహరిస్తున్నట్టు సమాచారం.. అక్రమ నిర్మాణాలు-షెడ్లపై ఎవరు ప్రశ్నించినా.. వాళ్ళకు "అన్నీ ఉన్నాయని" ఊతపదం సమాధానంగా చెప్పడం గమనార్హం..

## సెట్‌బ్యాక్‌లపైనా సడలింపులు..

నాన్ హైరైజ్ భవనాలకు సెట్‌బ్యాక్‌ల్లో కొంత సడలింపు ఇవ్వగా, హై రైజ్ భవనాల్లో 10 శాతం వరకు సెట్‌బ్యాక్ రిలాక్సేషన్‌కు అనుమతి ఇచ్చింది.. దీంతోపాటు అదనపు అంతస్తులకు గ్రీన్ సిగ్నల్.. 2000 చ.మీ. పైగా విస్తీర్ణం ఉన్న ప్లాట్లలో అదనపు అంతస్తుల నిర్మాణానికి అవకాశం కల్పించింది. రోడ్డు వెడల్పు ఆధారంగా: 40 ఫీట్ రోడ్ వద్ద 3 అదనపు అంతస్తులు.. 60 ఫీట్ రోడ్ వద్ద 4 అదనపు అంతస్తులు.. 80 ఫీట్ రోడ్ వద్ద 5 అదనపు అంతస్తులకు టిడిఆర్‌పై కఠిన నిబంధనలు పొందుపరిచారు.. 10 అంతస్తులపైగా ఉన్న భవనాల్లో 'టిడిఆర్' వినియోగం తప్పనిసరి కాగా, 20 అంతస్తులకుపైగా ఉన్న భవనాలకు 5 శాతం 'టిడిఆర్' లోడింగ్ విధించింది.. అలాగే, బిల్డింగ్ అనుమతి సమయంలో 50 శాతం టిడిఆర్ సమర్పించాల్సి ఉండగా, ఆక్యుపెన్సీ సర్టిఫికెట్‌కు ముందు మిగిలిన 50 శాతం చెల్లించాలని తప్పనిసరి చేసింది.. ఈ మార్పులతో నగరాల్లో నియంత్రిత నిర్మాణాలు, ప్రభుత్వానికి భూముల సమీకరణ సులభతరం అవుతాయని అధికారులు భావిస్తున్నారు. అయితే, కొత్త నిబంధనలు డెవలపర్లపై ఆర్థిక భారం పెంచే అవకాశముందనే అభిప్రాయాలు కూడా వినిపిస్తున్నాయి..

## కొత్త బిల్డింగ్ రూల్స్..! టిడిఆర్ తప్పనిసరి.. హై రైజ్‌లకు సడలింపులు..!


తెలంగాణలో భవన నిర్మాణ నియమావళిలో ప్రభుత్వం కీలక మార్పులు చేపట్టింది. నగరాలు వేగవంతమైన అభివృద్ధి, రోడ్ల విస్తరణ, ప్రణాళికాబద్ధ నిర్మాణాలకు అనుగుణంగా ట్రాన్స్‌ఫరబుల్ డెవలప్‌మెంట్ రైట్స్ (టిడిఆర్) వినియోగాన్ని మరింత కట్టుదిట్టం చేస్తూ తాజా మార్గదర్శకాలు జారీ చేసింది.. ముఖ్యంగా హైరైజ్ నిర్మాణాలకు కొత్త నిర్వచనం సూచిస్తుంది.. ఇకపై 21 మీటర్లకు పైగా ఎత్తు ఉన్న భవనాలను అధికారికంగా హై రైజ్‌గా గుర్తించనున్నారు. 750 నుంచి 2000 చదరపు మీటర్ల మధ్య ప్లాట్లలో 18--21 మీటర్ల భవనాలకు టిడిఆర్ వినియోగం తప్పనిసరి చేయడం గమనార్హం..



టౌన్‌ప్లానింగ్ నిర్వాకం.. నోటీసు జారీచేసి.. వదిలేసిన అక్రమ నిర్మాణం..డి.పి.పల్లి 120లో

## చైన్‌మెన్‌ల నియామకం లోనూ అనుమానాలు..?

దుండిగల్ మున్సిపాలిటీని జీహెచ్ఎంసిలో విలీనం..! పరిపాలనా సౌలభ్యం కోసం, విభజించి సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో కొనసాగతున్న దుండిగల్ సర్కిల్-59 టౌన్‌ప్లానింగ్ విభాగంలో అధికారుల తీరుపై విమర్శలు వస్తుండగా..! చైన్‌మెన్‌ల నియామకం లోనూ పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.. పాత చైన్‌మెన్‌లను ఔట్ సోర్సింగ్ సిబ్బందిగా శాఖల మార్పిడితో మార్పులు చేర్పులు చేసినప్పటికీ..! బిల్ కలెక్టర్‌లుగా ఉన్న ఔట్ సోర్సింగ్ సిబ్బందినే మళ్ళీ చైన్‌మెన్‌లుగా నియామకంపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి..? అధికారుల స్వార్ధ పూరితమైన ఎంపికగా ప్రశ్నలు వెల్లువెత్తాయి.. "తెరముందు కొత్త చైన్‌మెన్‌లు"- తెరవెనుక పాత చైన్‌మెన్" లతోనే ఈ అక్రమ నిర్మాణాల దందా యధావిధిగా కొనసాగిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి..



సర్వే నెం.120 ప్రభుత్వ భూమిలో టౌన్‌ప్లానింగ్ నోటీసులు ఇచ్చిన అక్రమ నిర్మాణం..


దొమ్మర పోచంపల్లి సర్వే నెం.128లో యువ నాయకుని సిఫార్సుల అక్రమ షెడ్లు..


బౌరంపేట్‌లో మరో కమర్షియల్ షట్టర్‌ల నిర్మాణం..



# 'మల్లంపేట్'లో..! చర్యలు ఉండవట..? కలెక్షన్‌లేనా..?

## కొత్త 'చైన్‌మెన్'లను నియమించినా.. చర్యలు శూన్యం..

- ఎలాంటి పర్మిషన్ లేకుండా అక్రమ కమర్షియల్ షట్టర్‌లకు నోటీసులు..
- నోటీసులు జారీచేసి నెలలు గడిచినా చర్యలు శూన్యం..
- సంబంధిత అక్రమ కమర్షియల్ షట్టర్‌లలో అధికారుల అండతో దుకాణాలు షురూ..?
- టిజి-బిపాస్ చట్టాన్ని చుట్టంగా మలుచుకున్న టౌన్‌ప్లానింగ్ అధికారులు..?
- ఏసిబి దాడులతో టిపిఎస్ వద్ద భారీగా నగదు బదిలీలు లభించి సస్పెండ్..
- అయినా తీరుమారని దుండిగల్ సర్కిల్ టౌన్‌ప్లానింగ్..! అక్రమ కట్టడాలకే ప్రాధాన్యత..
- టిజి-బిపాస్ చట్టానికే దిక్కులేదు..! నిబంధనలు పాటించేవారే లేరు..!
- తెలంగాణలో కొత్త బిల్డింగ్ రూల్స్.. టిడిఆర్ తప్పనిసరి చేశారు..!

- టౌన్‌ప్లానింగ్ అధికారులకే అక్రమ నిర్మాణాల పట్ల బాధ్యత లేదు..?
- ఔట్ సోర్సింగ్ సిబ్బందికి బాధ్యత ఉంటుందా..?
- గ్రూప్-4 నుండి వచ్చిన వార్డు ఆఫీసర్‌లకు అర్హత లేదా..?

**దుండిగల్, పెన్ పవర్, మార్చి 22:** దుండిగల్ సర్కిల్ టౌన్‌ప్లానింగ్ విభాగం పరిధిలో వందలాది అక్రమ నిర్మాణాలు అధికారుల అండతోనే కొనసాగుతున్నట్టు, చర్యలకు నోచుకోని ఆ అక్రమ నిర్మాణాలతో స్పష్టమవుతుంది.. మరోవైపు దుండిగల్ సర్కిల్ టౌన్‌ప్లానింగ్‌కు మల్లంపేట్ గుండె కాయ లాంటిదనే ప్రచారం పలువురిని ఆశ్చర్య పరుస్తుంది.. అత్యధికంగా కుప్పలు తెప్పలుగా అక్రమ నిర్మాణాలు వెలుస్తున్నా..! వసూళ్ళతోనే సరిపెడతున్నట్టు ఆరోపణలు ఉన్నాయి.. బహుదూర్‌పల్లి- బౌరంపేట్ ఏరియాలో కొనసాగుతున్న అక్రమ నిర్మాణాలపై ప్రశ్నించేందుకు కొత్త చైన్‌మెన్ లకు ఫోన్ చేసినా స్పందించడంలేదు.. టౌన్‌ప్లానింగ్ ఏసిపికి పలుమార్లు ఫోన్ చేసినా సమాధానం శూన్యం..కొత్త టిపిఎస్ అదేతీరు.. నూతన చైన్‌మెన్‌ల నియామకం జరిగి వారం తిరగ ముందే తమ నైజాన్ని ప్రదర్శిస్తున్నారనే ఆరోపణలు కూడా గుప్పుమంటున్నాయి..?

మున్సిపల్ వ్యవస్థలో కీలకమైన విభాగం టౌన్‌ప్లానింగ్ సెక్షన్ అయినప్పటికీ..! ఆ విభాగం ప్రస్తుతం వసూళ్ళ కోసమే, చైన్‌మెన్‌ల నియామకం తయారైందని సర్వత్రా విమర్శలు వస్తున్నాయి.. దుండిగల్ సర్కిల్-59 పరిధిలోని వందలాది అక్రమ కట్టడాల తోపాటు.. బహుదూర్‌పల్లి, దొమ్మర పోచంపల్లిలో భారీ అక్రమ షెడ్ల నిర్మాణాలు చేపట్టడంలో టౌన్‌ప్లానింగ్ సెక్షన్ అధికారుల అనుగ్రహం లేకుండా సాధ్యం కాదని ఆరోపణలు లేకపోలేదు.. సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సూచనలతో చైన్‌మెన్‌ల నియామకం జరిగిందో..? లేక దుండిగల్ సర్కిల్ టౌన్‌ప్లానింగ్ అధికారుల నియామకమో తెలియదు కానీ..! 14 మది గ్రూప్-4 నుండి వచ్చిన అధికారులు ఉన్నప్పటికీ..! ముఖ్యమైన టౌన్‌ప్లానింగ్ విభాగంలో చైన్‌మెన్‌లుగా ఔట్ సోర్సింగ్ సిబ్బందిని నియమించడంపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి..



మల్లంపేట్ ఫంక్షన్ హాల్ ఎదురగా లోపల, పాఠశాల నిర్వహిస్తూనే , పైన నిర్మాణ పనులు..

టౌన్‌ప్లానింగ్ నిర్లక్ష్యం.. కమర్షియల్ షట్టర్‌లు పూర్తి చేసిన అక్రమార్కులు




మల్లంపేట్‌లో..









మల్లంపేట్ APR ప్రహరీగోడ అనుకుని




మల్లంపేట్ ఆకాశ్ లేఅవుట్‌లో అక్రమ నిర్మాణం,

మల్లంపేట్..



## పాత చైన్‌మెన్‌లు లేరు.. అంతా మేమే..?

మరోవైపు "బిల్డర్‌లు- అక్రమ నిర్మాణ దారులు, అక్రమ షెడ్ల నిర్మాణ దారులతో" నూతన చైన్‌మెన్‌లు తమదైన శైలిలో ప్రచారం మొదలైందట.. ఇంతకు ముందు చైన్‌మెన్‌లు ప్రస్తుతం టౌన్‌ప్లానింగ్‌లో లేరని, కొత్తగా మేము వచ్చామని, ఏదైనా తమతోనే మాట్లాడాలని చెపుతున్నట్టు సమాచారం.. దీంతో నూతన చైన్‌మెన్‌లు కూడా "అప్‌డేట్" అయ్యారని తేటతెల్లం చేస్తోంది.. గతంలోనూ మల్లంపేట్‌లో ఓ తాత్కాలిక చైన్‌మెన్ నియామకం, ఇదే తరహాలో, 2 నెల్లలోనే దాదాపు 20 అక్రమ నిర్మాణ దారులతో "మాట ముచ్చట" ముగించినట్టు ఆరోపణలు వెల్లువెత్తాయి.. ప్రస్తుతం ఆ 20 అక్రమ నిర్మాణాల పట్ల చర్యలు తీసుకోకుండా జాగ్రత్తలు వహిస్తున్నారట..! గత తాత్కాలిక చైన్‌మెన్, ఆ తర్వాత నియమించిన, ప్రస్తుతం విధుల్లో ఉన్న చైన్‌మెన్‌లను, చర్యలు తీసుకోవద్దని ప్రాదేయ పడుతున్నట్టు వినికిడి.. ఇప్పుడు అర్థమవుతుంది కదా..దుండిగల్ సర్కిల్-59 సిఎంసి పట్టణ ప్రణాళికలో జరుగుతున్న యవ్వారం.. టిజి-బిపాస్ చట్టాన్ని అడ్డుపెట్టుకుని టౌన్‌ప్లానింగ్ విభాగంలో చేస్తున్న ఈ అరాచకం పతాక స్థాయికి చేరుకుందని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.. ఇప్పటికైనా దుండిగల్ సర్కిల్ టౌన్‌ప్లానింగ్‌పై, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు..

## టిజి-బిపాస్ అమలుకే దిక్కు లేదు..? కొత్తగా బిల్డింగ్ రూల్స్..?

తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం అనంతరం అక్రమ కట్టడాల నియంత్రణకు, నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం కఠినమైన నిబంధనలతో అమలు చేసిన "టిజి-బిపాస్ చట్టం 2019-20" అమలు చేయడానికే దిక్కులేదంటే..! కొత్తగా బిల్డింగ్ రూల్స్ అమలు చేశారు..? ఈ రూల్స్ ఇప్పటికే వక్రమార్గంలో అమలు జరుగుతున్న విషయం తెలిసిందే కాదా..! అనుమతులు 2 అంతస్తులకు.. నిర్మాణం 4-5 అంతస్తులు అక్రమ పద్ధతిలో కొనసాగుతున్నాయి.. ఇందులో వ్యత్యాసం ఏమిటంటే, ఇప్పటి వరకు వక్రమార్గంలో నిధులు అధికారుల జేబులకి..! ఇప్పటి నుండి సక్రమ మార్గంలో ప్రభుత్వ ఖజానాకు ఫీజులు చేరుతాయి అంతే..! అయినప్పటికీ అక్రమ అదనపు అంతస్తులు నియంత్రిచగలరా..? టిజి-బిపాస్ చట్టాన్ని ధ్వంసం చేసిన టౌన్‌ప్లానింగ్ వ్యవస్థకు ఈ కొత్త బిల్డింగ్ రూల్స్ ఒక లెక్కా..?



మల్లంపేట్ మాదాసు రామచంద్ర కాలనీలో,




ప్రణీత్ బిల్డింగ్ వెనుకవైపు.. మాదాసుకాలనీ

నోటీసులు జారీ చేశాక టౌన్‌ప్లానింగ్ అండతో




మల్లంపేట్



# గ్రామాభివృద్ధికి రాజమౌళి ప్రస్థానం ఆదర్శం




**హైదరాబాద్ పెన్ పవర్:** గ్రామ సభల్లో కూసం రాజమౌళి ప్రస్థానం గురించి చదివి వినిపించాలని, సర్పంచులు ఆయనను ఆదర్శంగా తీసుకుని గ్రామాభివృద్ధికి కృషి చేయాలని పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క అన్నారు. మండలంలోని కొనయమాకుల రైతు వేదికలో వరంగల్ మహానగర పరిధిలోని 15, 16, 17 డివిజన్లు, గీసుకొండ మండల లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్, కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను మంత్రి సీతక్క, ఎమ్మెల్యే రేవూరి పంపిణీ చేశారు. అనంతరం గంగదేవిపల్లి గ్రామంలో కూసం రాజమౌళి నివాసానికి వెళ్లి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, చిత్రపటానికి నివాళులు అర్పించారు.

**బాల్య వివాహాలు చేయొద్దు..**

బాల వికాస ఆధ్వర్యంలో నిర్వహించిన సంస్కరణ సభలో మాట్లాడుతూ బాల్య వివాహాలు చేయొద్దని, 18 సంవత్సరాలు నిండిన వారే కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలకి అర్హులని స్పష్టం చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. పాడి పరిశ్రమలకు ప్రభుత్వం లోన్లు అందిస్తోందని, బయట అప్పులు తీసుకుని మోసపోవద్దని సూచించారు. కష్టానికి తగ్గ ప్రతిఫలం పొందేలా కృషి చేయాలని అన్నారు. ప్రస్తుతం కల్తీలు పెరిగిపోతున్నాయని, వాటి వల్ల ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. గంగదేవిపల్లిలోని ప్రభుత్వ ట్రైనింగ్ సెంటర్‌కు రాజమౌళి పేరు పెట్టేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రాజమౌళి ఎలాంటి డిగ్రీలు చదవకపోయినా సమాజాన్ని లోతుగా అర్థం చేసుకున్నారని, గంగదేవిపల్లిని ప్రపంచానికి పరిచయం చేసిన గొప్ప వ్యక్తిగా కొనియాడారు. తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో రాజమౌళితో కలిసి నేపాల్ పర్యటన చేసిన విషయాన్ని గుర్తు చేశారు. మహిళల ఐకమత్యమే గ్రామాభివృద్ధికి మూలమని, ఆయన గొప్పతనాన్ని తరతరాలకు గుర్తుండేలా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ అభివృద్ధి పనుల కోసం మంత్రికి వినతిపత్రం అందజేయగా, ఆమె సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, జెడ్పీ సీఈఓ రాంరెడ్డి, బాలవికాస శౌరెడ్డి, తహసీల్దార్ రియాజుద్దీన్, సర్పంచ్ స్వరూప రమేష్, ఎంసీపీఐయు రాష్ట్ర కమిటీ సభ్యులు గోనె కుమారస్వామి, చాద కొమరారెడ్డి, మార్కెట్ డైరెక్టర్ ఆకుల రుద్రప్రసాద్, గోనె మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నేను మోడీకి అంధ భక్తురాలిని.. రేణు దేశాయ్ పోస్టు వైరల్

**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రముఖ నటి రేణు దేశాయ్ (=వఅబ ఐవయిఱ) మరోసారి వార్తల్లో నిలిచారు. తాజాగా ఆమె సోషల్ మీడియా వేదికగా చేసిన కొన్ని వ్యాఖ్యలు సినీ, రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాశంగా మారాయి. ఆదిత్య ధర్ దర్శకత్వంలో రణవీర్ సింగ్ ప్రధాన పాత్రలో వచ్చిన 'ధురంధర్ 2' (ఐష్ట్రబతీఖఅస్త్రఖతీ 2) సినిమాను వీక్షించిన రేణుదేశాయ్ ఈ సినిమాకు సంబంధించిన రివ్యూను ఇన్ స్టా వేదికగా పంచుకుంది. ఈ క్రమంలో ఆమె చేసిన వ్యాఖ్యలు పాలిటిక్స్ లో హాట్ టాపిక్ గా మారాయి. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ పట్ల తనకున్న అభిమానాన్ని చాటుకుంటూ 'నేను బీజేపీకి, మన దేశ ప్రధాని మోడీకి గర్వించదగ్గ అంధభక్తురాలిని (గ్రతీశీబఃూాఅస్త్రఎష్ట్రఖన్) అని ఆమె ఇన్ స్టా స్టేటస్ లో పోస్టు చేశారు. సినిమాలో దావూద్ ఇబ్రహీం పాత్ర 'ఈ ఛాయ్‌వాలా భారత్‌లోకి వచ్చాక మనవాళ్లలో భయం పెరిగింది' అని చెప్పే డైలాగ్‌ను ఆమె రీ-షేర్ చేస్తూ మోడీ నాయకత్వంపై ప్రశంసలు కురిపించారు.

**అలాటి వారు కచ్చితంగా చూడండి:**

అలాగే దేశం కోసం ప్రాణాలర్పించే సాయుధ దళాలు, ఇంటెలిజెన్స్ ఏజెన్సీల పట్ల కనీస గౌరవం లేకుండా దేశం గురించి తప్పుగా మాట్లాడే వారు ఖచ్చితంగా 'ధురంధర్' సిరీస్ చూడాలని ఈ సందర్భంగా రేణు దేశాయ్ సూచించారు. మనం మన ఇళ్లలో హాయిగా నిద్రపోవడానికి వారి కృషే కారణమని పేర్కొన్నారు. కాగా ధురందర్ పార్ట్ -



1 పార్ట్-2 సినిమాలు దేశ రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీశాయి. ఈ సినిమాలోని పలు సన్నివేశాల పట్ల పార్టీలు, నేతల మధ్య భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ సినిమాలోని కంటెంట్‌పై మిశ్రమ స్పందనలు వెల్లువెత్తుతున్న వేళ తాను బీజేపీకి, మోడీకి అంధభక్తురాలిని అంటూ రేణు దేశాయ్ చేసిన వ్యాఖ్యలు మరింత హాట్ టాపిక్ గా మారాయి.

# సిద్దిపేటలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన.. రైతు భరోసా నిధులు విడుదల పై బిగ్ అప్డేట్




**హైదరాబాద్ పెన్ పవర్:** సిద్దిపేట నియోజకవర్గంలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటించనున్నారు. మధ్యాహ్నం 2:30 గంటలకు నంగునూరు మండలం నర్మేటకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేరుకుంటారు. మధ్యాహ్నం 2:45 గంటలకు నర్మేటలో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభోత్సవం చేస్తారు. రైతు మహోత్సవంలో అక్కడే ఏర్పాటు చేసిన వ్యవసాయం దాని అనుబంధ రంగాలకు సంబంధించిన 150 స్టాల్ లను సీఎం సందర్శిస్తారు. అనంతరం ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ప్రాంగణంలో రిఫైనరీ కి సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేస్తారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన ఏర్పాట్ల పై ఎప్పటికప్పుడు మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్ సమీక్షిస్తూ దగ్గరుండి చూసుకుంటున్నారు.

నర్మేట సభ వేదిక నుంచి సీఎం రేవంత్ రెడ్డి పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు చేయనున్నారు. సిద్దిపేట మున్సిపాలిటీలో 141.34 కోట్ల రూపాయలతో యూఐడీఎఫ్ అధ్వర్యంలో నీటి సరఫరా ప్రాజెక్టులు మరియు భూగర్భ డ్రైనేజీ ప్రాజెక్టులకు సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేస్తారు. సిద్దిపేట అర్బన్ మండలం ఎన్సాన్ పల్లి గ్రామంలో రూ. 78 కోట్లతో నూతనంగా నిర్మించిన జిల్లా జైలు భవనాన్ని, రూ. 15 కోట్లతో నూతనంగా నిర్మించిన 50 పడకల సమీకృత ఆయుష్ ఆసుపత్రిని, రూ. 3.60 కోట్లలతో ఎన్సాన్ పల్లి లో నూతనంగా ఏర్పాటు చేసిన సెంట్రల్ మెడిసిన్ స్టోర్ ప్రారంభిస్తారు. అదే విధంగా నంగునూరు మండలం గట్ల మల్యాల లో రూ. 1.43 కోట్ల తో నూతనంగా నిర్మించిన పీహెచ్ సీ భవనాన్ని ప్రారంభిస్తారు.

సిద్దిపేట పట్టణంలోని ఎన్జీవోస్ కాలనీలో రూ.1.43 కోట్లతో నూతనంగా నిర్మించిన యూపీహెచ్‌సీ భవనాన్ని ప్రారంభిస్తారు. గజ్వేల్ నియోజకవర్గంలోని కొండపాక మండల కేంద్రంలో రూ. 200 కోట్లతో ఏర్పాటు చేస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కి శంకుస్థాపన చేస్తారు. గజ్వేల్ నియోజకవర్గం లోని మర్కుక్ మండల కేంద్రంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్‌లో రూ.16.62 కోట్ల తో మౌలిక సదుపాయాలు అదనపు భవనాలకు శంకుస్థాపన చేస్తారు. గజ్వేల్ నియోజకవర్గం జగదేవ్ పూర్ మండల కేంద్రంలో రూ. 9.65 కోట్ల తో నిర్మించిన సమీకృత మండల కార్యాలయాల సముదాయం(ఐవోసీ) ప్రారంభిస్తారు. అనంతరం నర్మేట ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ వద్ద ఏర్పాటు చేసిన సభా వేదిక పై రైతుల ఖాతాలో రైతు భరోసా నిధులు సీఎం రేవంత్ రెడ్డి విడుదల చేస్తారు.

**రైతుల ఖాతాల్లోకి నిధులు.. సీఎం రేవంత్ రెడ్డి ఆసక్తికర ట్వీట్**

తెలంగాణ రైతాంగానికి రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. మరికాసేపట్లో రాష్ట్రంలోని రైతులకు పెట్టుబడి సాయంగా అందించే రైతుభరోసా (=వ్ష్ట్రబ దీష్ఖుతీశీఖ) నిధులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి (జవీ =వఋుత్ష్ట =వఽఎఽఎ) విడుదల చేయనున్నారు. ఈ నేపథ్యంలో సీఎం కీలక వ్యాఖ్యలు చేశారు. అన్నదాత సంతోషం కోసం అన్నగా బాధ్యత తీసుకున్నానని, రైతును ధైర్యంగా సాగు మడిలో నిలబెట్టేందుకు భరోసా ఇస్తున్నానని చెప్పారు. ఈ మేరకు ఇవాళ ఆయన ఎక్స్ వేదికగా పోస్టు చేశారు. 70 లక్షల మంది రైతన్నల కోసం రూ.9000 కోట్ల రైతు భరోసా నిధుల విడుదలకు నేడు శ్రీకారం చుడుతున్నామని సిద్ధిపేట జిల్లా నర్మెట గ్రామ వేదికగా మరోసారి మా పాలనలో రైతే రాజు అని రుజువు చేస్తూ పథకాన్ని అమలు చేస్తున్నామన్నారు.

చేతులు దులుపుకోవడం కాదు..

మరికాసేపట్లో సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెటలో రూ.300 కోట్లతో నిర్మించిన ఆయిల్‌పామ్ కర్మాగారం సీఎం రేవంత్‌రెడ్డి చేతులమీదుగా ప్రారంభం కాబోతోంది. దీనిపై కూడా సీఎం స్పందించారు. రైతులకు ఆర్థిక సాయంతో చేతులు దులుపుకోవడం కాదు.. కేవలం 17 నెలల వ్యవధిలో పామ్ ఆయిల్ పరిశ్రమ మొదలు పెట్టి, పూర్తి చేసి నేడు రైతు లోకానికి అంకితం చేస్తున్నామన్నారు. దానికి కొనసాగింపుగా రిఫైనరీ యూనిట్?కు శంకుస్థాపన కూడా చేస్తున్నామని వెల్లడించారు.

# మన్నెవారి పల్లి వద్ద ఎస్ఎల్బీసీ టన్నెల్ పునఃప్రారంభం!

**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణ రాష్ట్రంలో ఎస్ఎల్బీసీ టన్నెల్ ప్రమాదం గత సంవత్సరం ఫిబ్రవరిలో జరగడం పెను సంచలనంగా మారిన విషయం తెలిసిందే. అప్పటి నుంచి టన్నెల్ పనులు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన కార్మికుల్లో కొంతమంది మృతదేహాల



ఆచూకీ కూడా లభ్యం కాలేదు. కానీ ఈ ప్రాజెక్టు పనులపై రాష్ట్ర ప్రభుత్వం వేగంగా చర్యలు తీసుకుంటుంది. ఇందులో భాగంగా మన్నెవారి పల్లి వద్ద ఎస్ఎల్బీసీ టన్నెల్ పునః ప్రారంభించినట్లు (ూాదీజ్ బఅఅవశ్రీ తీవశీజూవఅవఙ) తెలుస్తుంది. దీంతో నల్లగొండ జిల్లా రైతాంగం ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న ఎస్ఎల్బీసీ (ూాదీజ - శ్రీశైలం ఎడమ గట్టు కాలువ) సొరంగం పనులకు ఎట్టకేలకు మోక్షం లభించింది.

గతేడాది ఫిబ్రవరి 22న టన్నెల్‌లో జరిగిన ప్రమాదం కారణంగా నిలిచిపోయిన పనులు, సుమారు ఏడాది కాలం తర్వాత తిరిగి ప్రారంభమయ్యాయి. గత ఫిబ్రవరి 18న మన్నెవారి పల్లి అవుట్‌లెట్ వైపు అధికారులు ప్రత్యేక పూజలు నిర్వహించి అధికారికంగా పనులను పునః ప్రారంభించినట్లు తెలుస్తుంది. ఈ ప్రాజెక్టు పనులు గతంలో నిలిచిపోవడంతో జిల్లాలోని సాగునీటి సరఫరా పై తీవ్ర ప్రభావం పడింది. అయితే ఇప్పుడు పనులు మొదలవ్వడంతో ఈ ప్రాంత రైతాంగంలో కొత్త ఆశలు చిగురించాయి.సొరంగం పనులను వేగవంతం చేసేందుకు అధికారులు ప్రస్తుతం డీబీఎం (ఐదీవీ - డ్రిల్లింగ్ అండ్ బ్లాస్టింగ్) పద్ధతిని అనుసరిస్తున్నారు. అత్యాధునిక సాంకేతికతతో ఈ డ్రిల్లింగ్ పనులను పూర్తి చేసి, నిర్ణీత కాల వ్యవధిలో ప్రాజెక్టును అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. శ్రీశైలం రిజర్వాయర్ నుంచి నీటిని మళ్లించే ఈ సొరంగం పూర్తయితే, నల్లగొండ జిల్లాలోని లక్షలాది ఎకరాల బీడు భూములు సస్యశ్యామలం కానున్నాయి. క్షేత్రస్థాయిలో అధికారులు ఎప్పటికప్పుడు పనుల పురోగతిని పర్యవేక్షిస్తూ, మళ్లీ ఎలాంటి అంతరాయం కలగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది.

# సిద్దిపేట జిల్లాలో ఆయిల్ ఫాక్టరీ ప్రారంభించిన సీఎం రేవంత్

**హైదరాబాద్ పెన్ పవర్:** మూడు వందల కోట్ల రూపాయలతో సిద్దిపేట జిల్లా నర్మెట్టలో నిర్మించిన ఆయిల్ పామ్ ఫ్యాక్టరీనిసీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఆదివారం (మార్చి 22) సాయంత్రం ఫ్యాక్టరీని ప్రారంభించి రైతన్నలకు అంకితం చేశారు. అక్కడే రూ.80 కోట్లతో నిర్మించే రిఫైనరీ యూనిట్?కు శంకుస్థాపన చేశారు. అనంతరం



ఆయిల్ ఫ్యాక్టరీని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి వెంట మంత్రులు వివేక్ వెంకట స్వామి, తుమ్మల నాగేశ్వర్ రావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన బహిరంగా సభలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు.

## జైపూర్‌లో పూల వర్షం - హిందూ-ముస్లిం ఏక్తా సమితి చొరవ!: ఈద్ ప్రార్థనల వేళ విరిసిన మత సామరస్యం!

**హైదరాబాద్ పెన్ పవర్:**పశ్చిమాసియాలో యుద్ధ మేఘాలు కమ్ముకున్న వేళ, మన దేశం నుంచి వినిపిస్తున్న ఈ 'శాంతి మంత్రం' ఎంతో ఊరటనిస్తోంది. మతం ఏదైనా, మనిషిలోని మానవత్వం ఒక్కటేనని చాటిచెప్పే ఇలాంటి దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవ్వడం మన దేశ గంగా-జమునా తెహజీబ్ (సామరస్య సంస్కృతి)కి అద్దం పడుతోంది. రాజకీయ విశ్లేషణలు, కొన్ని వివాదాస్పద కథనాలు ఈ బంధాన్ని విడదీయాలని చూస్తున్నా, సామాన్య ప్రజల మధ్య ఉన్న ఈ 'సోదర భావం' మాత్రం చెక్కుచెదరలేదని జైపూర్ ఘటన నిరూపించింది. ఈద్ పర్వదినాన రాజస్థాన్ గడ్డపై ఆవిష్కృతమైన ఈ అద్భుతమైన మత సామరస్య దృశ్యాలపై లోతైన విశ్లేషణ ఇక్కడ ఉంది.

**జైపూర్‌లో పూల వర్షం**

పింక్ సిటీ జైపూర్‌లో ఈరోజు ఈద్ ప్రార్థనల సందర్భంగా ఒక అపురూప దృశ్యం కనిపించింది. ఈద్గా వద్ద నమాజ్ పూర్తి చేసుకొని వస్తున్న ముస్లింలపై హిందూ సమాజానికి చెందిన వ్యక్తులు 'హిందూ-ముస్లిం ఏక్తా సమితి' ఆధ్వర్యంలో పూల వర్షం కురిపించారు. ఒకరినొకరు ఆలింగనం చేసుకుని ఈద్ శుభాకాంక్షలు తెలుపుకోవడం, హిందువులు స్వయంగా పూలు చల్లడం చూస్తుంటే.. భారత్ అంటే కేవలం ఒక దేశం కాదు, అదొక గొప్ప భావోద్వేగం అని అర్థమవుతోంది. ఈ వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో ఉండి, లక్షలాది మంది నెటిజన్ల మనసు గెలుచుకుంటోంది.

**రామ నవమి నుంచి ఈద్ వరకు**

ఈ సామరస్యం కేవలం ఒక వైపు నుంచే కాకుండా, రెండు వర్గాల నుంచి కనిపిస్తుండడం విశేషం. జైపూర్ ఘటనతో పాటు, గతంలో రామ నవమి ఊరేగింపుల సమయంలో ముస్లింలు హిందూ భక్తులపై పూల వర్షం కురిపించిన పాత వీడియోలు కూడా ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఒక పండుగకు మరొకరు మద్దతుగా నిలవడం, ఒకరి ఆచారాలను మరొకరు గౌరవించుకోవడం అనేది భారతదేశపు అసలైన ఆత్మకు నిదర్శనం. సోషల్ మీడియాలో సాధారణంగా కనిపించే ద్వేషపూరిత పోస్టుల కంటే, ఇలాంటి 'వెల్‌బీయింగ్' స్ఫూర్తితో కూడిన వీడియోలు ప్రజల్లో సానుకూలతను నింపుతున్నాయి.

**సామాజిక ప్రగతికి పునాది!**

మత సామరస్యం అనేది కేవలం మాటలకే పరిమితం కాదు, ఇది దేశ ఆర్థిక, సామాజిక అభివృద్ధికి అత్యంత కీలకం. హిందూ, ముస్లిం వర్గాలు కలిసి పనిచేసినప్పుడే సమాజంలో శాంతి నెలకొంటుంది, తద్వారా పెట్టుబడులు, ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. రాజకీయంగా ఎన్ని విభిన్న కథనాలు వినిపించినా, క్షేత్రస్థాయిలో ప్రజల మధ్య ఉన్న ఈ 'బ్రదర్ బాండింగ్' దేశాన్ని విచ్ఛిన్నం కాకుండా కాపాడుతోంది. జైపూర్ వంటి దృశ్యాలు పెట్టుబడిదారులకు మరియు పర్యాటకులకు భారత్ పట్ల నమ్మకాన్ని కలిగిస్తాయి.

**ధీటైన జవాబు!**

తరచుగా కొన్ని రాజకీయ శక్తులు ఓట్ల వేటలో భాగంగా మతాల మధ్య చిచ్చు పెట్టాలని చూస్తుంటాయి. కానీ, సామాన్యులు తమ రోజువారీ జీవితంలో చూపే ఇలాంటి ఐకమత్యం ఆ కుట్రలను తిప్పికొడుతోంది. జైపూర్‌లో పూల వర్షం కురిపిస్తున్న ఆ దృశ్యం, విద్వేషం కంటే ప్రేమే గొప్పదని నిరూపించింది. భారతదేశం వంటి భిన్నత్వంలో ఏకత్వం కలిగిన దేశంలో, ఇటువంటి సానుకూల చర్యలే దేశ భవిష్యత్తును నిర్ణయిస్తాయి.ప్రస్తుతం పశ్చిమాసియాలో మతపరమైన ఉద్రిక్తతలు, యుద్ధాలు జరుగుతున్న తరుణంలో, భారత్ నుంచి వెలువడిన ఈ 'శాంతి విజువల్స్' ప్రపంచానికే ఒక గొప్ప సందేశాన్ని ఇస్తున్నాయి.

# నర్సరీ నుంచి ఇంటర్ దాకా భోజనం.. ప్రతి ఇంటికీ ఇన్సూరెన్స్


- 3 పేజి తరువాయి

ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చారిత్రక నిర్ణయాలను ఆయన ఈ సందర్భంగా వెల్లడించారు.

**తెలంగాణలో పుట్టడం ఒక అదృష్టం..**

రాష్ట్రంలోని అన్ని కుటుంబాలకు వర్తించేలా లక్షల రూపాయల ఇన్సూరెన్స్ పథకాన్ని అమలు చేస్తామని ఆయన ప్రకటించారు. దీనివల్ల ప్రతి పేద కుటుంబానికి ఆరోగ్య భద్రత లభిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. విద్యార్థుల కోసం మరో కీలక నిర్ణయాన్ని ప్రకటించారు. ఇప్పటివరకు ఉన్న పరిమితులను తొలగించి, నర్సరీ నుండి ఇంటర్మీడియట్ వరకు ప్రతి విద్యార్థికి మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తామని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రజల ఆశయాలకు అనుగుణంగా తమ పాలన సాగుతుందని భట్టి పేర్కొన్నారు. "తెలంగాణలో పుట్టడం, ఇక్కడే జీవించడం ఒక గొప్ప అదృష్టంగా ప్రజలు భావించేలా.. వారి జీవితాల్లో గుణాత్మక మార్పులు తీసుకొచ్చే పథకాలను మేము అమలు చేస్తాం. ప్రజల సంక్షేమమే మా ప్రభుత్వ తొలి ప్రాధాన్యత," అని ఆయన పునరుద్ఘాటించారు.

# రజనీకాంత్ - జీవన్ రెడ్డి: ఒక్కసారి చెబితే వందసార్లు చెప్పినట్టే!




**హైదరాబాద్ పెన్ పవర్:** ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ రాజకీయాల్లో మునుపెన్నడూ లేని విధంగా హైడ్రామా నడుస్తోంది. సీనియర్ నేత, మాజీ మంత్రి టీ.జీవన్ రెడ్డి పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించి గంటలు గడవకముందే, జగిత్యాలలోని ఆయన నివాసం వద్ద వెలసిన ఒక ఆసక్తికర పోస్టర్ రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. జీవన్ రెడ్డి అభిమానులు, అనుచరులు ఆయన ఇంటి గోడలపై అంటించిన ఈ పోస్టర్ అందరినీ ఆకర్షిస్తోంది. ఇందులో ఒకవైపు సూపర్ స్టార్ రజనీకాంత్, మరోవైపు జీవన్ రెడ్డి ఫొటోలు ఉన్నాయి. వాటి మధ్యలో రజనీకాంత్ ఫేమస్ డైలాగ్.. "నేను ఒక్కసారి చెబితే వందసార్లు చెప్పినట్టే!" అని రాసి ఉండటం విశేషం. ఈ పోస్టర్ ద్వారా అనుచరులు పరోక్షంగా ఒక సందేశాన్ని ఇస్తున్నట్లు తెలుస్తోంది. జీవన్ రెడ్డి ఒకసారి రాజీనామా నిర్ణయం తీసుకున్నారంటే, ఇక వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని, ఆయన మాట మీద నిలబడే వ్యక్తి అని చాటిచెప్పే ప్రయత్నం చేశారు.

**కరీంనగర్ రాజకీయాల్లో 'హాట్ టాపిక్'..**

గత 40 ఏళ్లుగా కాంగ్రెస్ జెండా మోసిన జీవన్ రెడ్డి, పార్టీని వీడుతున్నారన్న వార్త కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. నిన్నటి వరకు మంత్రులు శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆయనను బుజ్జగించే ప్రయత్నం చేసినప్పటికీ, ఆయన తన నిర్ణయానికే మొగ్గు చూపారు. తాజాగా వెలసిన ఈ పోస్టర్లు చూస్తుంటే, జీవన్ రెడ్డి మనసు మార్చుకునే అవకాశం లేదని, ఆయన 'తగ్గేదేలే' అంటున్నారని క్లియర్‌గా అర్థమవుతోంది. జీవన్ రెడ్డి వంటి సీనియర్ నేత పార్టీని వీడటం కాంగ్రెస్‌కు కోలుకోలేని దెబ్బ. మరి ఈ సంక్షోభాన్ని అధిష్ఠానం ఎలా ఎదుర్కొంటుంది?. పీసీసీ చీఫ్ లేదా స్వయంగా సీఎం రేవంత్ రెడ్డి రంగంలోకి దిగి ఆయనను శాంతింపజేస్తారా? అనేది ఆసక్తికరంగా మారింది.

# శిరందాస్ శ్రీనివాస్‌కు 'జీవిత సాఫల్య పురస్కారం'.. కాకర్ల సుబ్బారావు శతజయంతి వేళ అరుదైన గౌరవం



**హైదరాబాద్ పెన్ పవర్:** రోగ నిర్ధారణలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని ఎన్నో అధునాతన యంత్ర పరికరాలు అందుబాటులోకి వచ్చాయని, రోగ నిర్ధారణ ఖచ్చితత్వం, వేగం పెరగడం వల్ల రోగికి అతి త్వరలో వైద్య చికిత్స అందుతుందని నిమ్స్ డైరెక్టర్ డా.నగరి బీరప్ప అన్నారు. పద్మశ్రీ ప్రొఫెసర్ కాకర్ల సుబ్బారావు జాతీయ సదస్సు నిమ్స్ ట్రామా ఆడిటోరియంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. నిమ్స్ దేశంలోనే స్టేట్ ఆఫ్ ఆర్ట్ యంత్ర పరికరాలతో అత్యున్నత సేవలు అందిస్తుందని తెలిపారు. సంస్థలో రేడియాలజీలో డిజిటల్ ఎక్స్ రే మెషీన్లు, మల్టీ డిటెక్టర్ సిటీ, ఎంఆర్ఐ, మామోగ్రఫీ, డెక్సా స్కాన్, సీఆర్మ్‌లు, అల్ట్రాసౌండ్ మెషీన్లు, అధునాతన డీఎస్ఏ లాబ్ అందుబాటులో ఉన్నాయన్నారు. హైదరాబాద్‌లో నాలుగు తెలంగాణ ప్రభుత్వ వైద్య విద్యా సంస్థలు (౧×మీా) ఏర్పాటుతో 4000 బెడ్స్ అందుబాటులోకి రానున్నాయి. నిమ్స్‌లో అదనంగా 2000 బెడ్స్, ఉస్మానియా, కాకతీయ ఆసుపత్రుల్లో మరో 3000 బెడ్స్ తో వైద్య అనుబంధ ప్రొఫెషనల్స్‌కి ఎన్నో ఉద్యోగాలు రానున్నాయని అభిప్రాయపడ్డారు. కాకర్ల సుబ్బారావు తెలుగు రాష్ట్రాల్లో ఆధునిక వైద్య విధానాన్ని, ప్రభుత్వ రంగంలో కార్పొరేట్ స్థాయి వైద్య సేవలను విస్తరించడానికి ఆయన చేసిన కృషి అమోఘం, ఆయన కృషిని సొసైటీ ఆఫ్ ఇండియన్ రేడియోగ్రాఫర్స్ తెలంగాణ చాప్టర్ ముందుకు తీసుకెళ్తుందన్నారు. కాకర్ల శత జయంతి సందర్భంగా జీవిత సాఫల్య అవార్డును నిమ్స్ వైద్య అనుబంధ వృత్తి విజ్ఞాన కళాశాల ప్రిన్సిపాల్, రేడియాలజీ ఇమేజింగ్/థెరప్యూటిక్ ప్రొఫెషనల్స్ జాతీయ మండలి అధ్యక్షుడు శిరందాస్ శ్రీనివాస్ కి అవార్డును ప్రకటించడం గర్వకారణం అన్నారు. శ్రీనివాస్ ఆ అవార్డుకు అన్ని విధాలా అర్హుడని పేర్కొన్నారు.

**రేడియాలజీ కీలకం..**

ప్రస్తుతం రేడియాలజీ విభాగం ఆధునిక సాంకేతికను అందిపుచ్చుకొని రోగ నిర్ధారణలో కీలక భూమిక పోషిస్తుందని రేడియాలజీ విభాగం అధిపతి డా.ఎస్.రామ్మూర్తి చెప్పారు. వివిధ రకాల యంత్ర పరికరాలు వాటిని రోగ నిర్ధారణకు ఉపయోగించడానికి సాంకేతిక నిపుణులు ఎప్పటికప్పుడు వారు అప్డేట్ కావడానికి ఇలాంటి సదస్సులు ఉపయోగ పడతాయని, అందుకు కృషి చేస్తున్న సొసైటీ ఆఫ్ ఇండియన్ రేడియోగ్రాఫర్స్ కృషి అభినందనీయమన్నారు. అందులో కీలక భూమిక పోషిస్తున్న శ్రీనివాస్, దామోదర నాయుడు కృషి అభినందనీయమన్నారు. కాకర్ల సుబ్బారావు రేడియాలజీ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ప్రతినిధి డా.ఎన్.కవితారెడ్డి మాట్లాడుతూ.. శ్రీనివాస్ ఈ అవార్డుకు అన్ని విధాల అర్హుడు అని, గత ముప్పై ఏండ్లుగా ఆయన కృషికి ఇది గుర్తింపుగా కొనియాడారు. సొసైటీ ఆఫ్ ఇండియన్ రేడియోగ్రాఫర్స్ జాతీయ అధ్యక్షులు శంకర్ కె భగత్ మాట్లాడుతూ.. జాతీయ కౌన్సిల్ ఏర్పాటుకు తాము గత నలభై ఏండ్లుగా పోరాడుతున్నామన్నారు. నలభై ఏండ్ల జాతీయ కమిషన్ కల నేడు నెరవేరడమే కాకుండా రేడియాలజీ కౌన్సిల్ జాతీయ అధ్యక్షుడిగా తమ సంస్థ సీఈఓ శిరందాస్ శ్రీనివాస్ ను కేంద్ర ప్రభుత్వం నియమించడం గర్వ కారణంగా చెప్పారు. కార్యక్రమంలో సర్ చైర్మన్ కే మునిరత్నం, అకడమిక్ డైరెక్టర్, కెఎస్ఆర్ జాతీయ సదస్సు ఆర్గనైజింగ్ చైర్మన్ కే. దామోదర నాయుడు, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎం.ఏ. వారిస్, ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ మహేష్ బసవేని పాల్గొన్నారు. సదస్సులో దేశం నలు మూలల నుంచి మూడు వందల మంది ప్రతినిధులు పాల్గొన్నారు. ఉత్తమ పరిశోధన పత్రం అవార్డును శ్రీ రామచంద్ర ఇన్స్టిట్యూట్ అఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ కు చెందిన విద్యార్థి చెరుకూరి ధనుష్ అందుకున్నారు. ఈ అవార్డ్ కింద నగదు, ప్రశంసా పత్రం ఇవ్వడం జరిగినది.

# లక్ష్మీపురం స్కూల్ పనుల్లో వేగం పెంచండి.. డిప్యూటీ సీఎం ఆదేశం



విద్యకు ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతనిస్తోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మరోసారి స్పష్టం చేశారు. విద్య కోసం పెట్టే ప్రతి రూపాయి భవిష్యత్ తరాలను నిర్మించడం కోసం పెట్టే పెట్టుబడిగా ఆయన అభివర్ణించారు. ఆదివారం మధిర నియోజకవర్గంలో పర్యటించిన ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క బోనకల్లు మండలం లక్ష్మీపురం గ్రామంలో నిర్మాణం అవుతున్న ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనుల పురోగతిని ఆయన పరిశీలించారు. నిర్మాణ దశలో ఉన్న భవన సముదాయాలను కలియతిరుగుతూ ఆయన పరిశీలన చేశారు. నిర్మాణ పనులను మరింత వేగవంతం చేయాలని అధికారులను, గుత్తేదారులను ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశించారు. ఈ సందర్భంగా జూనియర్ హాస్టల్, జూనియర్, సీనియర్, అడ్మినిస్ట్రేటివ్ భవనాల నిర్మాణాన్ని పరిశీలించారు. అంతేకాకుండా మెకానికల్, సైన్స్, మ్యాథమెటిక్స్ , కంప్యూటర్ ల్యాబ్ భవనాల
నిర్మాణాలను పరిశీలన చేశారు. నాణ్యతలో ఎక్కడా రాజీ పడవద్దు అని ఆయన చెప్పారు. ఇవి కేవలం భవనాలు కాదు రేపటి తరాలను ఉజ్వలంగా నిర్మించే దార్శనిక దేవాలయాలుగా అభివర్ణించారు.

03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పొ. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# బీఆర్ఎస్ తో డీల్.. బీజేపీ కూడా టచ్ లోకి.. ఆసక్తికరంగా జీవన్ రెడ్డి ఎపిసోడ్



**హైదరాబాద్ పెన్ పవర్:** మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత టి.జీవన్ రెడ్డి పార్టీ మార్పుపై ఆసక్తికర చర్చ జరుగుతోంది. కాంగ్రెస్ పార్టీని వీడేందుకు సిద్ధమైన జీవన్ రెడ్డి నెక్స్ ఏ పార్టీ చేరనున్నారనేది బయటకి చెప్పలేదు. రాజకీయాల నుంచి విశ్రాంతి తీసుకోవాల్సిన దశలో... కాంగ్రెస్ పార్టీకి గుడ్ బై చెబుతున్న జీవన్ రెడ్డి తన సెకెండ్ ఇన్నింగ్స్ పై సస్పెన్స్ కొనసాగిస్తున్నారు. అయితే ప్రస్తుత పరిస్థితుల్లో అధికార పార్టీ నుంచి ఓ సీనియర్ నేత బయటకు వస్తుండటాన్ని తమకు అనుకూలంగా మార్చుకోడానికి ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ తోపాటు బీజేపీ చురుకుగా పావులు కదుపుతోందని అంటున్నారు.

కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేయాలని దాదాపు నిర్ణయించుకున్న జీవన్ రెడ్డి తన తదుపరి మజిలీ ఏ పార్టీతో అనే విషయంపై తర్జనభర్జనకు గురవుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. కాంగ్రెస్ లో ప్రస్తుతం తనకు అనువైన వాతావరణం లేదని భావించిన జీవన్ రెడ్డి ముందుగా బీఆర్ఎస్ అగ్రనాయకత్వంతో టచ్ లోకి వెళ్లినట్లు చెబుతున్నారు. బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కాంగ్రెస్ లో చేరడంతో ఆయన రాజకీయ ప్రత్యర్థిగా తాను బీఆర్ఎస్ లో చేరడమే ఉత్తమమని ఆయన నిర్ణయించుకున్నారని అంటున్నారు. అయితే ఈ సమయంలో బీజేపీ అగ్ర నాయకత్వం రంగంలోకి దిగి జీవన్ రెడ్డిని పునరాలోచనలో పడేసిందని ప్రచారం రాజకీయంగా ఆసక్తి రేపుతోంది. బీఆర్ఎస్ లో చేరేందుకు జీవన్ రెడ్డి ఇప్పటికే ఏర్పాట్లు చేసుకున్నారని అంటున్నారు. బీఆర్ఎస్ సైతం జీవన్ రెడ్డి రాకను స్వాగతిస్తోందని అంటున్నారు. కానీ, బీజేపీ నేతలు మాత్రం బీఆర్ఎస్ కంటే తమ పార్టీ బెటర్ అంటూ పెద్ద ఆఫర్ ఇచ్చారని వ్యాఖ్యానిస్తున్నారు. బీఆర్ఎస్ పార్టీకి ప్రస్తుతం అధికారం లేదని, అధికారం వదులుకుని వస్తున్న జీవన్ రెడ్డి మూడేళ్లు ప్రతిపక్షంగా పోరాడే బదులు, తమ పార్టీలోకి వస్తే మంచి గుర్తింపు, గౌరవం ఇస్తామని బీజేపీ ఆఫర్ చేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. ప్రస్తుతం తమకు కేంద్రంలో అధికారం ఉందని, మళ్లీ తమ పార్టీయే కేంద్రంలో అధికారంలోకి వస్తుందని బీజేపీ నేతలు చెబుతున్నారు. అదే సమయంలో వచ్చే ఎన్నికల నాటికి బీజేపీ రాష్ట్రంలో ప్రధాన రాజకీయ శక్తిగా ఎదుగుతుందని, ఇందుకు ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికలను ఉదహరిస్తున్నారని చెబుతున్నారు. వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలోనూ అధికారంలోకి వస్తామని లేని పక్షంలో కేంద్రంలో అధికారం ఉంటుంది కనుక తగిన గౌరవం ఇస్తామని బీజేపీ ఆఫర్ చేస్తోందని అంటున్నారు.

దీంతో సీనియర్ నేత జీవన్ రెడ్డి పునరాలోచనలో పడినట్లు ప్రచారం
జరుగుతోంది. ఈ విషయం తెలిసి బీఆర్ఎస్ కూడా అప్రమత్తమైనట్లు వ్యాఖ్యానిస్తున్నారు. కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ ను రంగంలోకి దింపి జీవన్ రెడ్డి చేరికను ఫైనల్ చేయాలని సూచించినట్లు చెబుతున్నారు. ఈ పరిస్థితుల్లో జీవన్ రెడ్డి తదుపరి మజిలిపై హాట్ డిబేట్ జరుగుతోంది.

# మొయినాబాద్ డ్రగ్స్ కేసులో సంచలనం... పైలెట్ రోహిత్ రెడ్డికి భారీ షాక్




**హైదరాబాద్ పెన్ పవర్:** తెలుగు రాష్ట్రాల్లో పెను దుమారం రేపుతున్న మొయినాబాద్ ఫామ్‌హౌస్ డ్రగ్స్ వ్యవహారం రోజుకో మలుపు తిరుగుతూ రాజకీయ వర్గాల్లో ప్రకంపనలు సృష్టిస్తోంది. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఆరోపణలు ఎదుర్కొంటున్న బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డికి గట్టి షాక్ తగిలింది. దర్యాప్తులో భాగంగా ఆయనకు చెందిన ఫామ్‌హౌస్‌ను అధికారులు శనివారం సీజ్ చేయడం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది.

**అసైన్డ్ భూమిలో నిర్మాణం.. రెవెన్యూ శాఖ కొరడా!**

కేవలం డ్రగ్స్ పార్టీ ఆరోపణలే కాకుండా ఆ ఫామ్‌హౌస్ నిర్మాణంలో జరిగిన అక్రమాలు కూడా ఇప్పుడు బయటపడుతున్నాయి. సదరు ఫామ్‌హౌస్‌ను ప్రభుత్వానికి చెందిన అసైన్డ్ భూమిలో నిర్మించినట్లు రెవెన్యూ శాఖ ప్రాథమిక విచారణలో తేలింది. నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన ఈ కట్టడంపై రెవెన్యూ , పోలీస్ అధికారులు సంయుక్తంగా దాడులు నిర్వహించి, భూమిని స్వాధీనం చేసుకున్నారు. డ్రగ్స్ కేసులో చిక్కుకుని ఇప్పటికే ఇబ్బందుల్లో ఉన్న రోహిత్ రెడ్డికి ఈ ఆస్తుల జప్తు కోలుకోలేని దెబ్బగా మారింది.

**దర్యాప్తులో బయటపడ్డ ప్రముఖుల పేర్లు**

ఈ కేసు కేవలం ఒక పార్టీకి మాత్రమే పరిమితం కాకుండా పొరుగు రాష్ట్రాల రాజకీయ నాయకులను కూడా చుట్టుముట్టడం సంచలనం కలిగిస్తోంది. ఏలూరు టీడీపీ ఎంపీ పుట్టా మహేష్ కుమార్ యాదవ్‌కు నిర్వహించిన డ్రగ్స్ పరీక్షల్లో పాజిటివ్ రావడంతో రాజకీయంగా కలకలం రేగింది. ఆయనను అదుపులోకి తీసుకున్న పోలీసులు, విచారణ అనంతరం స్టేషన్ బెయిల్‌పై విడుదల చేశారు. కేసు తీవ్రత దృష్ట్యా తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్) రంగంలోకి దించింది. డ్రగ్స్ నెట్‌వర్క్ ఎంత లోతుగా ఉందో వెలికి తీసేందుకు అధికారులు నిందితుల వాహనాలను స్వాధీనం చేసుకుని ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపించారు.

**డ్రగ్స్ మాఫియా లింకులు.. పెడ్లర్ అభిషేక్ సింగ్ అరెస్ట్**

ఈ డ్రగ్స్ సరఫరా వెనుక ఉన్న అసలు సూత్రధారులను పట్టుకోవడంలో పోలీసులు కీలక విజయం సాధించారు. సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా ముసుగు వేసుకుని డ్రగ్స్ దందా చేస్తున్న అభిషేక్ సింగ్‌ను అరెస్ట్ చేసి కస్టడీలోకి తీసుకున్నారు. ఈ కేసులో మరో నిందితుడు కౌశిక్ రవి ఇచ్చిన పక్కా సమాచారంతోనే అభిషేక్ సింగ్ పట్టుబడినట్లు తెలుస్తోంది. ఔటర్ రింగ్ రోడ్ (ఓఆర్ఆర్) సమీపంలో రోహిత్ రెడ్డి డ్రైవర్ శరత్ ద్వారా డ్రగ్స్ చేతులు మారినట్లు సిట్ అధికారులు ఆధారాలు సేకరించారు. విదేశాల నుంచి లేదా ఇతర రాష్ట్రాల నుంచి ఈ డ్రగ్స్ ఎలా దిగుమతి అయ్యాయనే కోణంలో విచారణ కొనసాగుతోంది.

**ముందున్నది మరిన్ని అరెస్టులేనా?**

ప్రస్తుతం పైలెట్ రోహిత్ రెడ్డి రిమాండ్‌లో ఉండగా ఆయన విచారణలో మరిన్ని సంచలన నిజాలు వెలుగు చూస్తాయని పోలీసులు భావిస్తున్నారు. ఈ పార్టీలో పాల్గొన్న ఇతర ప్రముఖులు, సినీ రంగ వ్యక్తులు , రాజకీయ నేతల జాబితా కూడా సిట్ వద్ద ఉన్నట్లు సమాచారం. డ్రగ్స్ పెడ్లర్ అభిషేక్ సింగ్ కాల్ డేటా ఆధారంగా ఈ గొలుసుకట్టు దందాలో ఉన్న ప్రతి ఒక్కరినీ విచారించేందుకు యంత్రాంగం సిద్ధమైంది. మొయినాబాద్ ఫామ్‌హౌస్ కేంద్రంగా సాగిన ఈ చీకటి వ్యాపారం ఇంకెంతమంది పెద్ద తలకాయలను చుట్టుముడుతుందో అన్న ఉత్కంఠ సర్వత్రా నెలకొంది. రాబోయే 48 గంటల్లో సిట్ మరిన్ని కీలక ప్రకటనలు చేసే అవకాశం ఉంది.

# మీాజ: బడ్జెట్‌ను చీట్ చేసే సీఎం ఎక్కడైనా ఉంటారా?

**హైదరాబాద్ పెన్ పవర్:** రేవంత్‌రెడ్డి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని.. అబద్ధాలు, మోసాల పునాదుల మీద రాజకీయం చేస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ అన్నారు. ఆదివారం ఆయన తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. కేసీఆర్‌పై పనిగట్టుకుని రేవంత్‌రెడ్డి బురద చల్లుతున్నారని.. అప్పుల మీద అసత్య ప్రచారాలు చేస్తున్నారని అన్నారు. రూ.3 లక్షల 47 వేల కోట్ల అప్పు తెచ్చానని సీఎం చెప్పారని.. అదే సమయంలో రూ.3 లక్షల 30 వేల కోట్ల అప్పు కట్టాను చెబుతున్నారని అన్నారు. కేసీఆర్ రూ.8 లక్షల కోట్లు అప్పు చేశారని దుష్ప్రచారం చేశారని.. ప్రభుత్వం చెల్లించిన అప్పు కేవలం రూ.లక్షా 67 వేల కోట్లు మాత్రమేనని స్పష్టం చేశారు. కేసీఆర్‌ను బద్నాం చేయడానికి అసెంబ్లీ వేదికగా రేవంత్ అబద్ధాలు మాట్లాడుతున్నారని ఆరోపించారు. గవర్నర్ ప్రసంగం అబద్ధమని తాను మండలిలో మాట్లాడితే అభ్యంతరం తెలిపారని.. అసెంబ్లీలో సీఎం అబద్ధాలు మాట్లాడితే ఏం చేయాలో ప్రజలు తేల్చాలని విజ్ఞప్తి చేశారు. బడ్జెట్‌ను చీట్ చేసే సీఎం ఎక్కడైనా ఉంటారా అని ప్రశ్నించారు. ఆరు గ్యారంటీలపై బీఆర్ఎస్ ప్రవేశపెడుతున్న ప్రైవేటు బిల్లుకు సభ్యులు మద్దతు ఇవ్వాలని కోరారు. మరోవైపు.. 2026-27లో విద్యా శాఖకు బడ్జెట్ నిధుల కేటాయింపులు తగ్గాయని.. కేవలం 8 శాతం మాత్రమే నిధులు ఇచ్చారని.. దీనిపై విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళితోపాటు సభ్యులు స్పందించాలని డిమాండ్ చేశారు.

# అమెరికా 'అభిమన్యుడు' ట్రంప్ - పద్మవ్యూహంలో అధ్యక్షుడు!



**హైదరాబాద్ పెన్ పవర్:** మహాభారత కాలం నాటి ఒక అత్యంత సంక్లిష్టమైన సైనిక వ్యూహం పద్మవ్యూహం. ఒకసారి పద్మవ్యూహంలో ప్రవేశించిన తర్వాత, బయటకు వచ్చే మార్గం తెలియకపోతే ప్రాణ సంకటమే.

అమెరికా అధ్యక్షుడు అంటే కేవలం ఒక దేశాధినేత మాత్రమే కాదు, ప్రపంచ గమనాన్ని శాసించగల 'సుప్రీం పవర్'. ఒక చిన్న కనుసైగతో ఖండంతరాల అవతల ఉన్న శత్రువులను మట్టికరిపించగలననే ధీమా అమెరికా అధ్యక్షుడి సొంతం. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన రెండో విడత పాలనను ఇదే ఆత్మవిశ్వాసంతో ప్రారంభించారు. ప్రపంచ దేశాలపై ఆధిపత్యం చెలాయించేందుకు చాలా తాపత్రయపడ్డారు. కానీ ఇరాన్ యుద్ధంలో ట్రంప్ ఆశలు ఆవిరి అవుతున్న పరిస్థితి కనిపిస్తోంది. భయపెట్టి ఇరాన్ ను లొంగదీసుకునే ప్రయత్నం సఫలం కాకపోవడంతో ట్రంప్ దిక్కులు చూస్తున్నారని అంటున్నారు. యుద్ధాన్ని ఎలా ముగించాలో తేల్చుకోలేక ట్రంప్ ఉత్తుత్తి ఘాండ్రింపులకు దిగుతున్నారని వ్యాఖ్యానిస్తున్నారు.

రెండోసారి అధ్యక్షుడు అయ్యాక ట్రంప్ చాలా దూకుడుగా వ్యవహరిస్తున్నారు. టారిఫ్ లతో బలమైన మార్కెట్లు ఉన్న భారత్, చైనా వంటి దేశాలను భయపెట్టాలని చూశారు. వెనుజెవెలా, క్యూబా, సోమాలియా వంటి చిన్న దేశాలను బల ప్రయోగంతో లొంగదీసుకున్నారు. ఇదే ఊపులో ఇరాన్ ను తన నియంత్రణలోకి తెచ్చుకోవాలని వ్యూహం రచించారు ట్రంప్. కానీ ఇరాన్ ఎదురుతిరిగింది. ట్రంప్ తో తాడోపేడో తేల్చుకోడానికి సిద్ధమైంది. ఈ క్రమంలోనే అమెరికా, ఇజ్రాయెల్ మొదలుపెట్టిన యుద్ధంలో అధ్యక్షుడు ట్రంప్ పద్మవ్యూహంలో చిక్కుకున్న అభిమన్యుడిలా విలవిల్లాడిపోతున్నారని అంటున్నారు. మహాభారత కాలం నాటి ఒక అత్యంత సంక్లిష్టమైన సైనిక వ్యూహం పద్మవ్యూహం. ఒకసారి పద్మవ్యూహంలో ప్రవేశించిన తర్వాత, బయటకు వచ్చే మార్గం తెలియకపోతే ప్రాణ సంకటమే. ప్రస్తుత ఇరాన్ యుద్ధంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఎదుర్కొంటున్న సవాళ్లను ఈ పద్మవ్యూహంతోనే పోల్చుతున్నారు. యుద్ధం తీవ్రరూపం దాల్చుతున్న కొద్ది ట్రంప్ లో నైరాశ్యం, నిరాసక్తత కనిపిస్తున్నాయని వ్యాఖ్యానిస్తున్నారు. యుద్ధం ప్రారంభమైన తొలిరోజే ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీని అమెరికా-ఇజ్రాయెల్ దళాలు హతమార్చాయి. ఇది పెద్ద విజయంగా కనిపించినా, ఆ తర్వాత ఇరాన్ నుంచి వస్తున్న ప్రతిఘటన ఊహించని ట్రంప్ ఇప్పుడు యుద్ధం ముగింపుపై స్పష్టత లేక అల్లాడిపోతున్నట్లు కనిపిస్తోంది. తొలుత ఇరాన్ యుద్ధం 4 వారాల్లో ముగుస్తుందని అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించారు. కానీ ఇప్పుడు యుద్ధం ఎప్పుడు ముగుస్తుందో చెప్పలేమని పెంటగాన్ చేతులెత్తిసిందని వ్యాఖ్యానిస్తున్నారు. ముగించడం తెలియకపోతే ప్రారంభించడానికి అర్థం లేదని వ్యాఖ్యనిస్తున్నారు. ఒకవైపు యుద్ధం ముగింపు దశకు వచ్చిందని తన 'ట్రూత్ సోషల్'లో ట్రంప్ పోస్ట్ చేస్తున్నారు. అదే సమయంలో కాల్పుల విరమణకు సిద్ధంగా లేనని చెబుతూ తన అయోమయ స్థితిని ఆవిష్కరిస్తున్నారని అంటున్నారు. మరోవైపు ఇరాన్ యుద్ధం విషయంలో అధ్యక్షుడు ట్రంప్ ఇంటా, బయటా తీవ్ర విమర్శలు ఎదుర్కొంటున్నట్లు కథనాలు వస్తున్నాయి. యుద్ధం నుంచి బయటపడే మార్గం ఏంటని అమెరికా కాంగ్రెస్ అధ్యక్షుడు ట్రంప్‌ను నిలదీస్తోంది. సరైన అనుమతులు లేకుండా యుద్ధానికి వెళ్లారని ఆయనపై విమర్శలు చేస్తోంది. ఇక యుద్ధం కీలక దశలో ఉన్న సమయంలో స్పెయిన్ వంటి దేశాలు తమ వైమానిక స్థావరాలను ఉపయోగించుకోవడానికి నిరాకరిస్తున్నాయి. దీనికి ప్రతిచర్యగా ట్రంప్ ఆ దేశాలతో వాణిజ్య సంబంధాలు తెంచుకుంటామని హెచ్చరించడం వల్ల అమెరికా అంతర్జాతీయంగా ఒంటరి అవుతోన్న సంకేతాలు పంపుతున్నాయని అంటున్నారు.

ఇక సౌదీ అరేబియా, ఖతార్, ఈజిప్ట్ వంటి దేశాలు ఈ యుద్ధం తమ ప్రాంతాన్ని నాశనం చేస్తుందని భావిస్తున్నాయి. అధ్యక్షుడు ట్రంప్‌కు సహకరించడానికి వెనుకాడుతున్నాయి. ఇదేసమయంలో చమురు ధరల పెరుగుదల ట్రంప్ ను ఒత్తిడికి గురిచేస్తోంది. ఈ కారణంగా అమెరికాలోనే కాకుండా మిత్రదేశాలైన జపాన్, యూరప్‌లో కూడా ద్రవ్యోల్బణం పెరిగే పరిస్థితులు నెలకొన్నాయనే భయం వ్యక్తమవుతోంది. దీంతో యుద్ధాన్ని వీలైనంత త్వరగా ముగించాలని అధ్యక్షుడు ట్రంప్‌పై ప్రపంచ దేశాలు ఒత్తిడి చేస్తున్నాయని అంటున్నారు. ఈ పరిస్థితుల్లో ఇరాన్ ను దారికి తెచ్చుకునేలా ట్రంప్ ఓ మెట్టు దిగినట్లు కనిపిస్తున్నారని అంటున్నారు. ఇరాన్ చమురు విక్రయాలపై నిషేధం తొలగించడాన్ని ఇందుకు నిదర్శనంగా చెబుతున్నారు.

# అగ్రరాజ్యం అడుగు పడని నేల.. ఇండియా అంటే ఇదే కదా..




**హైదరాబాద్ పెన్ పవర్:** భారత్ భూభాగం నుంచి ఇరాన్ పై దాడి జరిగిందన్న ప్రచారంపై కేంద్ర ప్రభుత్వం, విదేశాంగశాఖ క్లారిటీ ఇచ్చింది. ఇరాన్ పై అమెరికా, ఇజ్రాయెల్ యుద్ధానికి భారత్ భూభాగం వాడటాన్ని అనుమతించే ప్రసక్తే లేదని స్పష్టం చేసింది. ఇరాన్ పై యుద్ధ అవసరాలకు భారత భూభాగాలను అమెరికా అడిగినట్లు జరుగుతున్న ప్రచారంపై కేంద్రం స్పందించింది. ఆ కథనాలు నిరాధారమైనవని తోసిపుచ్చింది. ఈ సందర్భంగా శ్రీలంక జలాల్లో ఇరాన్ నౌకపై జరిగిన దాడికి భారత్ కు సంబంధం లేదని కేంద్ర ప్రభుత్వం తేల్చిచెప్పింది. ఇరాన్ పై యుద్ధం మొదలైన తర్వాత శ్రీలంక జలాల్లో ఇరాన్ నౌకపై అమెరికా దాడి చేసింది. ఈ దాడిని అమెరికా భారత్ భూభాగం నుంచే ఆపరేట్ చేసిందని అంతర్జాతీయ మీడియా రిపోర్టు చేసింది. దీనిపై భారత విదేశాంగ శాఖ 'ఎక్స్'లో స్పష్టత ఇచ్చింది. అమెరికాతో భారత్ మిలటరీ ఒప్పందాన్ని తప్పుగా అర్థం చేసుకుంటున్నారని వివరించింది. అమెరికాతో ఒప్పందం కేవలం మిలటరీ వసతులను ఉపయోగించుకోడానికి మాత్రమేనని వెల్లడించింది. 2016లో భారత్, అమెరికా మధ్య లాజిస్టిక్స్ ఎక్స్ఛేంజ్ మెమోరండమ్ ఆఫ్ అగ్రిమెంట్ (లాజుమీూా) కుదిరింది. దీని ప్రకారం యుద్ధ విమానాలు చమురు నింపుకునేందుకు వీలు కల్పించడమైంది. అదేవిధంగా వాటి మరమ్మతులకు సహకరించడానికి వీలు కల్పించారు. అయితే ఇరాన్ పై యుద్ధం వేళ భారత్ భూభాగం వినియోగానికి సంబంధించి జరుగుతున్న ప్రచారం విస్తృత చర్చకు దారితీసింది. ఇది భారత అలీన విధానానికి వ్యతిరేకమంటూ విమర్శలు వెల్లువెత్తాయి. దీంతో కేంద్రం అప్రమత్తమైంది. భారత దేశ ప్రయోజనాలు కాపాడటానికి దశాబ్దాలుగా అనుసరిస్తున్న అలీన విధానాన్ని కాపాడుతున్నట్లు క్లారిటీ ఇచ్చింది. అలీన విధానం అంటే ప్రపంచంలో ఏ దేశానికి మద్దతుగా వ్యవహరించకుండా అందరితో మిత్రుత్వం కోరుకునే తటస్థ వైఖరిగా వ్యాఖ్యానిస్తున్నారు. భారతదేశానికి స్వతంత్రం వచ్చిన కొత్తలో ప్రపంచం అమెరికా, సోవియట్ యూనియన్ అనే రెండు వర్గాలుగా విడిపోయింది. అప్పుడు మొదటి ప్రధాని నెహ్రూ ఏ వర్గంలోనూ చేరకుండా 'అలీన విధానాన్ని' ఎంచుకున్నారు. ఏ ఒక్క దేశంపై ఆధారపడకుండా, స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకోవడం ఈ విధానం ముఖ్య ఉద్దేశం. భారత భూభాగంపై విదేశీ సైనిక స్థావరాలకు అనుమతి ఇస్తే, అది మనం వేరే దేశానికి బానిసలుగా మారామనే సంకేతాన్ని ఇస్తుందని భారత్ భావించింది. దీంతో 1947 నుంచి ఇప్పటివరకు అలీన విధానాన్నే కొనసాగిస్తోంది. ఇక అమెరికా ప్రపంచ వ్యాప్తంగా తన సైనిక స్థావరాలను విస్తరిస్తున్నా, మన దేశంలో మాత్రం తన స్థావరాన్ని మాత్రం ఏర్పాటు చేయలేకపోయింది.

ప్రస్తుతం అమెరికాకు ప్రపంచ వ్యాప్తంగా 80 దేశాల్లో 750 వరకు సైనిక స్థావరాలు ఉన్నాయి. అమెరికా మిత్రదేశాలు అన్నింటిలోనూ సైనిక శిబిరాలు నిర్వహిస్తుండగా, ఇప్పటివరకు మన దేశం మాత్రం అమెరికా సహా ఏ దేశానికి ఆ అవకాశం ఇవ్వలేదు. ప్రస్తుత ఇరాన్ యుద్ధం నేపథ్యంలో భారత్ విధానం ఆసక్తికర చర్చకు దారితీస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా ఆధిపత్యం చెలాయిస్తున్న అమెరికా భారత గడ్డపై అడుగు పెట్టలేకపోవడాన్ని హైలెట్ చేస్తూ నెటిజన్లు పోస్టులు చేస్తున్నారు.

# ఆయన చచ్చాడు.. ట్రంప్ ఆనందపడ్డాడు.. ఇదేం పైత్యం సామీ





**హైదరాబాద్ పెన్ పవర్:** మానవత్వం మంటగలిసిందా? రాజకీయ శతృత్వం మనిషి ప్రాణం కంటే విలువైనదా? అంటే అవుననే అంటున్నాయి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజా వ్యాఖ్యలు. అమెరికా గూఢచారి సంస్థ ఎఫ్‌బీఐ మాజీ చీఫ్, సుదీర్ఘ కాలం దేశానికి సేవలందించిన రాబర్ట్ ముల్లర్ ××× (81) కన్నుమూయగా ఆయన మృతిపై సంతాపం ప్రకటించాల్సింది పోయి, ట్రంప్ అత్యంత దారుణంగా స్పందించడం ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశమైంది.

ట్రంప్ 70 ఏళ్ల పైన ఉంటాయి. ఈ వయసు చనిపోయే వయసే.. ఈయన అంటే పడని ఒక అమెరికా ఎఫ్.బీఐ మాజీ చీఫ్ చనిపోతే ట్రంప్ నోరుపారేసుకున్నాడు.. ఆయన చావును ఆనందం వ్యక్తం చేస్తూ పోస్ట్ చేశాడు. రేపు ట్రంప్ చచ్చినా ఎవరూ కనీసం బాధపడకుండా వ్యవహరించేశాడు.

**ఏం జరిగింది?**

గత కొంతకాలంగా పార్కిన్సన్ వ్యాధితో బాధపడుతున్న రాబర్ట్ ముల్లర్ శుక్రవారం తుదిశ్వాస విడిచారు. ఈ విషయాన్ని ఆయన కుటుంబ సభ్యులు అధికారికంగా ప్రకటించారు. అయితే ముల్లర్ మరణవార్త తెలిసిన వెంటనే ట్రంప్ తన సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ.. "రాబర్ట్ ముల్లర్ ××× చనిపోయారు. ఆయన మృతి చెందినందుకు నాకు చాలా సంతోషంగా ఉంది. ఇక నుంచి ఆయన అమాయకులను ఇబ్బంది పెట్టలేరు" అంటూ పోస్ట్ చేశారు. ఒక వ్యక్తి మరణాన్ని సెలబ్రేట్ చేసుకోవడం.. పైగా దేశ అత్యున్నత పదవిలో ఉన్న వ్యక్తి ఇలాంటి వ్యాఖ్యలు చేయడంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

**వైరానికి మూలం ఎక్కడ?**

ట్రంప్‌కు, ముల్లర్‌కు మధ్య వైరం ఈనాటిది కాదు. 2016 అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ విజయం సాధించినప్పుడు ఆ గెలుపు వెనుక రష్యా హస్తం ఉందనే ఆరోపణలు వచ్చాయి. ఈ కీలక అంశంపై అమెరికా న్యాయశాఖ విచారణ చేపట్టినప్పుడు రాబర్ట్ ముల్లర్ ప్రత్యేక న్యాయ సలహాదారుగా వ్యవహరించారు. ముల్లర్ నేతృత్వంలోని విచారణ కమిటీ ట్రంప్ పాలకవర్గాన్ని ఒక కుదుపు కుదిపేసింది. అప్పటి నుండి ముల్లర్‌ను ట్రంప్ తన బద్ధశత్రువుగా చూస్తూ వచ్చారు. అనేక సందర్భాల్లో బహిరంగంగానే ఆయనపై విమర్శలు గుప్పించారు.

**ముల్లర్ ప్రస్థానం.. ఒక ధీశాలి ప్రయాణం**

రాబర్ట్ ముల్లర్ సామాన్య వ్యక్తి కాదు. మాజీ అధ్యక్షుడు జార్జ్ డబ్ల్యూ బుష్ హయాంలో ఎఫ్‌బీఐ డైరెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన ఆయన, సుమారు 12 ఏళ్ల పాటు ఆ పదవిలో కొనసాగారు. అమెరికా చరిత్రలో అత్యంత కీలకమైన సమయంలో ఆయన సేవలు అందించారు. సెప్టెంబర్ 11 దాడుల తర్వాత ఎఫ్‌బీఐని ఆధునీకరించడంలో ఆయన పాత్ర కీలకం. నిజాయితీకి మారుపేరు.. రాజకీయ ఒత్తిళ్లకు లొంగకుండా విచారణలు జరపడంలో ఆయనకు పేరుంది. దేశీయ నేరాలను అరికట్టడంలోనూ, అంతర్జాతీయ ఉగ్రవాద నెట్‌వర్క్‌లను ఛేదించడంలోనూ ఆయన వ్యూహాలు అమోఘం.

**మతం లేని రాజకీయం.. మనిషివేనా ట్రంపూ?**

ట్రంప్ వయసు ప్రస్తుతం 70 ఏళ్లు దాటింది. వయసు రీత్యా ఎప్పుడైనా ఏదైనా జరగవచ్చు. ఇటువంటి సమయంలో, ఒక వృద్ధుడి మరణంపై ఇంతటి కక్ష సాధింపు చర్యలు చేపట్టడం ఏంటని సామాన్య ప్రజలు సైతం ప్రశ్నిస్తున్నారు. "ఆయన చచ్చాడట.. ట్రంప్ ఆనందపడ్డాడు.. నువ్వు అసలు మనిషివేనా?" అంటూ నెటిజన్లు మండిపడుతున్నారు.

రేపు ట్రంప్ విషయంలోనూ ఇలాగే ఎవరైనా స్పందిస్తే పరిస్థితి ఏంటి? ఒక వ్యక్తితో రాజకీయ విభేదాలు ఉండవచ్చు.. కానీ చనిపోయిన తర్వాత కూడా ఆ వ్యక్తిని దూషించడం నాగరిక సమాజం హర్షించదు. ముల్లర్ తన జీవితమంతా దేశ సేవకే అంకితం చేశారని.. అటువంటి వ్యక్తిపై ట్రంప్ చేసిన వ్యాఖ్యలు ఆయన అహంకారాన్ని సూచిస్తున్నాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. మరణం అనేది అందరికీ అనివార్యం. రాబర్ట్ ముల్లర్ మరణంతో అమెరికా ఒక గొప్ప అధికారిని కోల్పోయింది. కానీ ట్రంప్ చేసిన ఈ వ్యాఖ్యలు అమెరికా రాజకీయాల్లో ఒక చీకటి అధ్యాయంగా మిగిలిపోతాయి. ప్రత్యర్థి మరణాన్ని చూసి ఆనందించే మనస్తత్వం నాయకత్వ లక్షణం అనిపించుకోదు.

# జనసేన కోసం చావడానికైనా సిద్ధం.. దమ్ముంటే రండి చూసుకుందాం!



**హైదరాబాద్ పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య మాటల యుద్ధం ముదురుతోంది. తాజాగా జనసేన పార్టీ నాయకురాలు సుభాషిణి వైసీపీ నేతలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. తనను వ్యక్తిగతంగా టార్గెట్ చేస్తున్నారని, ప్రాణహాని తలపెట్టేందుకు కూడా వెనకాడటం లేదని ఆమె సంచలన ఆరోపణలు చేశారు. గతంలో జనసేనాని పవన్ కల్యాణ్‌పై వైసీపీ నాయకురాలు రోజా చేసిన విమర్శలను తాను తిప్పికొట్టానని, అప్పటి నుంచే వైసీపీ శ్రేణులు తనను టార్గెట్ చేశాయని సుభాషిణి పేర్కొన్నారు. "పవన్ కల్యాణ్‌పై రోజా చేసిన అనుచిత వ్యాఖ్యలకు నేను కౌంటర్ ఇచ్చాను. నాటి నుండి వైసీపీ నేతలు నన్ను వ్యక్తిగతంగా దూషిస్తూ, సోషల్ మీడియాలో దారుణంగా ట్రోల్ చేస్తున్నారు. అంతటితో ఆగకుండా నన్ను చంపడానికి కూడా ప్రయత్నిస్తున్నారు." అని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వైసీపీ ముఖ్య నేతలు భూమన కరుణాకర్ రెడ్డి, అభినయ్ రెడ్డిలను ఉద్దేశించి సుభాషిణి ఘాటు వ్యాఖ్యలు చేశారు. "భూమన కరుణాకర్ రెడ్డికి, అభినయ్ రెడ్డికి నేను సవాల్ చేస్తున్నాను. దమ్ముంటే రండి.. ఎక్కడో తేల్చుకుందాం. నన్ను భయపెట్టాలని చూస్తే అది మీ భ్రమే. జనసేన పార్టీ కోసం, పవన్ కల్యాణ్ కోసం చావడానికైనా నేను సిద్ధంగా ఉన్నాను" అని సవాల్ చేశారు.

# ఏపీ రైతులకు భారీగా నష్టం



**హైదరాబాద్ పెన్ పవర్:** ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య యుద్ధం జరుగుతున్న విషయం తెలిసిందే. అయితే ఈ ఎఫెక్ట్ ఏపీ ఆక్వారంగం పై భారీగా పడింది. ఆంధ్రప్రదేశ్ నుంచి ఆయా దేశాలకు ప్రతి రోజూ రొయ్యలు చేపలు ఎగుమతి అవుతుంటాయి. అయితే ఈ వార్ దెబ్బకు పాలిమర్ కొరత ఏర్పడింది. దీంతో థర్మకోల్, ప్యాకింగ్ ధరలు పెరిగాయి. అయితే ప్యాకర్స్, ఎక్స్ పోర్టర్స్ఈ భారాన్ని రైతులపై మోపుతున్నారు. రైతుల నుంచి కేజీకి రూ.10 తగ్గించి కొనుగోలు చేస్తున్నట్లు ఆక్వా రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాగా ఉమ్మడి పశ్చిమగోదావరి నుంచి రోజుకు 500 లారీలు ఎగుమతి అవుతుంటాయని, కేజీకి రూ.10 తగ్గించి కొనుగోలు చేయడంతో ప్రతి రోజు రూ. 75 లక్షల మేర తమకు నష్టం వాటిల్లుతోందని ఆక్వా రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఎక్స్ పోర్టర్లు, సీడ్ కంపెనీలు సిండికేట్‌గా మారి తమకు నష్టం కలిగిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు తాము కొన్ని కంపెనీల ఉత్పత్తులపై నిషేధం విధిస్తామని ఆక్వా రైతులు హెచ్చరించారు. అయితే తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని, కానీ ఎలాంటి న్యాయం జరగడంలేదని తెలిపారు. ప్రభుత్వం, రైతుల మధ్య గ్యాప్ ఉందని, అప్పడ మీటింగ్‌లోనూ తమ సమస్యలను చెప్పుకున్నామని తెలిపారు

# పెట్రోలు పోస్తుండగా చెలరేగిన మంటలు.. చిన్నారి పరిస్థితి విషమం

**హైదరాబాద్ పెన్ పవర్:** అనంతపురం జిల్లా గుమ్మగట్ట మండలం గోనబావి లో విషాదకర ఘటన జరిగింది. ఓ దుకాణం( లో బైక్ కు పెట్రోలు పోస్తుండగా ఒక్కసారిగా మంటలు ) చెలరేగాయి. దీంతో వాహనంపై ఉన్న దంపతులతో పాటు వారి వెంట ఉన్న చిన్నారికి మంటలు అంటుకున్నాయి. స్థానికులు వెంటనే మంటలను అదుపు చేశారు. క్షతగాత్రులను అనంతపురం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం చిన్నారి పరిస్థితి అత్యంత విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది.

**దంపతులకూ గాయాలు**

మరోవైపు దంపతులకు సైతం శరీరమంతా గాయాలయ్యాయి. చిన్నారి ప్రాణాపాయ స్థితిలో ఉండటంతో వైద్యులు ప్రత్యేక పర్యవేక్షణలో ఉంచారు. బహిరంగంగా విక్రయించే పెట్రోల్ వల్ల ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని, నిబంధనలకు విరుద్ధంగా నిల్వ ఉంచడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వెంటనే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుత ఘటనకు కారణమైన దుకాణం దారుడిపైనా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, PRAKASAM, ANDHRA PRADESH - 523001
and published at Plot No: 29, H.NO: 1-24-725, Sri Gayatri Nilayam, Dwaraka Nagar, Tirumalagiri, Secundrabad, Telangana. Editor : GANTYADA APPARAO. PRGI Registration No. "TGTEL/25/A3106". e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965

## 15 నిమిషాల తర్వాత మెసేజ్ డిలీట్.. వాట్సప్ లో జరుగబోయే మార్పు ఇదే..




**హైదరాబాద్ పెన్ పవర్:** వాట్సాప్ వినియోగదారుల డేటా భద్రత కోసం మరో అడుగు ముందుకేసింది. పొరపాటున పంపిన మెసేజ్‌లు లేదా అత్యంత రహస్యమైన వివరాలు ఇతరుల ఫోన్లలో శాశ్వతంగా ఉండిపోకుండా చూసేందుకు ఈ '15 నిమిషాల డిలీట్' ఫీచర్ తీసుకువచ్చేందుకు సన్నాహాలు చేస్తుంది. కేవలం ఆరు నెలల కిందట మనం పంపిన మెసేజ్‌లను వెతుక్కొని డిలీట్ చేయాల్సి వచ్చేది, కానీ ఇప్పుడు వాట్సాప్ ఆ బాధ్యతను తన భుజాన వేసుకుంది. ఈ కొత్త ప్రైవసీ అప్‌డేట్ వెనుక ఉన్న సాంకేతిక మాయాజాలం, అది మన దైనందిన జీవితంలో ఎలా ఉపయోగపడుతుందో తెలుసుకుందాం..

**15 నిమిషాల కౌంట్‌డౌన్!**

వాట్సాప్ త్వరలో తీసుకురాబోతున్న ఈ కొత్త ఫీచర్ ప్రకారం.. మనం ఇతరులకు పంపిన మెసేజ్‌లు ఒక నిర్ణీత సమయం తర్వాత ఆటోమేటిక్‌గా మాయమైపోతాయి. ఒకసారి ఈ ఫీచర్‌ను ఎనేబుల్ చేసుకుంటే, అవతలి వ్యక్తి మెసేజ్ ఓపెన్ చేసిన వెంటనే 15 నిమిషాల కౌంట్‌డౌన్ ప్రారంభమవుతుంది. ఆ సమయం పూర్తవగానే సెండర్, రిసీవర్ ఇద్దరి చాట్ బాక్సుల నుంచి పూర్తిగా తొలగించబడుతుంది. దీనివల్ల మనం పంపిన సమాచారం అవతలి వారి ఫోన్లలో భద్రంగా ఉందా? లేదా? అనే టెన్షన్ పడాల్సిన అవసరం లేదు.

**ఓపెన్ చేయని మెసేజ్‌ల పరిస్థితి?**

మీరు పంపిన మెసేజ్ అవతలి వ్యక్తి వెంటనే చూడకపోతే ఏం జరుగుతుందనే సందేహం మీకు రావచ్చు. వాట్సాప్ దీనికి ఒక పరిష్కారం ఆలోచించింది. ఒకవేళ రిసీవర్ మెసేజ్‌ను ఓపెన్ చేయకపోతే, అది గరిష్టంగా 24 గంటల వరకు చాట్ బాక్సులో అందుబాటులో ఉంటుంది. ఒకసారి ఓపెన్ చేసిన తర్వాతే ఆ 15 నిమిషాల గడువు మొదలవుతుంది. ఈ పద్ధతి వల్ల ముఖ్యమైన సమాచారం మిస్సయ్యే అవకాశం తక్కువగా ఉంటుంది, అదే సమయంలో భద్రతకు కూడా పెద్ద పీట వేసినట్లు అవుతుంది.

**ఓటీపీలు, పాస్‌వర్డ్‌ల షేరింగ్‌కు రక్షణ కవచం!**

ఈ ఫీచర్ ముఖ్యంగా బ్యాంకింగ్ వివరాలు, ఓటీపీలు (ర్యూ) లేదా పాస్‌వర్డ్‌లు వంటి సున్నితమైన సమాచారాన్ని షేర్ చేసే వారికి ఎంతో ఉపయోగపడనుంది. సాధారణంగా ఇలాంటి వివరాలు పంపిన తర్వాత డిలీట్ చేయడం మనం మర్చిపోతుంటాం. ఒకవేళ అవతలి వారి ఫోన్ హ్యాక్ అయినా లేదా ఇతరుల చేతిలోకి వెళ్లినా మన డేటా ప్రమాదంలో పడే అవకాశం ఉంది. ఈ 15 నిమిషాల ఆటో-డిలీట్ ఆప్షన్ వల్ల ఆ సమాచారం దానంతట అదే మాయమైపోయి మనకు పూర్తి భద్రతను కల్పిస్తుంది.

**డెవలప్‌మెంట్ మోడ్‌లో అస్త్రం..**

ప్రస్తుతం ఈ ఫీచర్ ఇంకా డెవలప్‌మెంట్ మోడ్‌లోనే ఉంది, అంటే కొంత మంది బీటా యూజర్లకు మాత్రమే టెస్ట్ కోసం అందుబాటులో ఉంది. అన్ని రకాల పరీక్షలు పూర్తయిన తర్వాత వినియోగదారులందరికీ వాట్సాప్ దీనిని రోల్ అవుట్ చేయనుంది. ఇప్పటికే ఉన్న 'డిసప్పియరింగ్ మెసేజెస్' ఫీచర్‌కు ఇది ఒక అప్‌గ్రేడ్ వెర్షన్‌గా కనిపిస్తోంది. తక్కువ సమయంలోనే డేటా మాయం కావడం అనేది యూజర్లకు కొత్త అనుభూతిని ఇస్తుంది. వాట్సాప్ తీసుకువస్తున్న ఈ 15 నిమిషాల డిలీట్ ఫీచర్ డిజిటల్ ప్రైవసీ రంగంలో మంచి మార్పు అని చెప్పవచ్చు. మన వ్యక్తిగత సంభాషణలు మూడో వ్యక్తి చేతికి చిక్కకుండా ఉండాలంటే ఇలాంటి ఫీచర్లు ఎంతో అవసరం. అయితే, టెక్నాలజీ ఎన్ని రక్షణ కవచాలు కల్పించినా, మనం పంపే సమాచారం విషయంలో మనం అప్రమత్తంగా ఉండటమే ప్రాథమిక సూత్రం. ఈ ఫీచర్ అందుబాటులోకి వచ్చిన తర్వాత మీ సీక్రెట్ చాటింగ్ మరింత సురక్షితం కాబోతోంది.

## మూడో ప్రపంచ యుద్ధం దిశగా ప్రపంచం వెళ్లుతోందా?

**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రస్తుతం ప్రపంచం ఒక అగ్నిపర్వతం మీద కూర్చున్నట్లు కనిపిస్తోంది. మధ్యప్రాచ్యంలో మండుతున్న యుద్ధ జ్వాలలు కేవలం రెండు దేశాల మధ్య ఘర్షణగా మిగిలిపోకుండా క్రమంగా ప్రపంచ యుద్ధం వైపు అడుగులు వేయిస్తున్నాయా? అన్న అనుమానాలు బలపడుతున్నాయి. ముఖ్యంగా అంతర్జాతీయ వాణిజ్యానికి గుండెకాయ వంటి హోర్ముజ్ జలసంధి చుట్టూ ఇరాన్ చేపడుతున్న దూకుడు చర్యలు.. దానికి ప్రతిగా పశ్చిమ, గల్ఫ్ దేశాలు ఏకం కావడం ప్రపంచవ్యాప్తంగా పెను సంచలనాన్ని సృష్టిస్తోంది.

**హోర్ముజ్ జలసంధి: ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు ఊపిరితిత్తులు**

ప్రపంచ చమురు రవాణాలో సుమారు 20 నుంచి 30 శాతం వాటా కలిగిన హోర్ముజ్ జలసంధిని ఇరాన్ దాదాపు దిగ్బంధం చేయడం అంతర్జాతీయంగా ప్రకంపనలు సృష్టిస్తోంది. ఈ మార్గం గుండానే గల్ఫ్ దేశాల నుంచి యూరప్, ఆసియా దేశాలకు ముడి చమురు సరఫరా అవుతుంది. ఇరాన్ ఈ మార్గాన్ని అడ్డుకోవడంతో చమురు ధరలు ఆకాశాన్నంటడమే కాకుండా యూరప్ దేశాల్లో తీవ్ర ఇంధన సంక్షోభం తలెత్తింది. గ్యాస్ సరఫరా నిలిచిపోవడంతో పరిశ్రమలు మూతపడే పరిస్థితి రావడం.. ప్రజలు రోడ్లపైకి వచ్చి నిరసనలు తెలపడం అక్కడి దేశాధినేతలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది.

**ఇరాన్‌కు వ్యతిరేకంగా ప్రపంచ దేశాల మహాకూటమి**

ఇరాన్ ఏకపక్ష చర్యలను అడ్డుకునేందుకు చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 22 దేశాలు ఒకే వేదికపైకి వచ్చాయి. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) వంటి గల్ఫ్ దేశాలతో పాటు, బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ, జపాన్, కెనడా, ఆస్ట్రేలియా, దక్షిణ కొరియా వంటి దేశాలు సంయుక్త ప్రకటన విడుదల చేయడం ఇరాన్‌కు బలమైన సంకేతం పంపింది.

**ఈ కూటమి ప్రధాన డిమాండ్లు ఇవే**

ఆయుధాలు లేని పౌర నౌకలపై దాడులు చేయడం అంతర్జాతీయ చట్టాల ఉల్లంఘనేనని దేశాలు పేర్కొన్నాయి. ఇక సముద్ర మార్గాల్లో మైన్లు వేయడం, డ్రోన్లు, క్షిపణులతో భయాందోళనలు సృష్టించడం వెంటనే ఆపాలి. ఐక్యరాజ్యసమితి తీర్మానం 2817 ప్రకారం నౌకల రాకపోకలకు ఆటంకం కలిగించకూడదని తీర్మానించాయి.

**తగ్గేదే లేదంటున్న ఇరాన్.. ఆందోళనలో అగ్రరాజ్యాలు**

ప్రారంభంలో అమెరికా, ఇజ్రాయిల్ దాడులకు ఇరాన్ వెనక్కి తగ్గుతుందని భావించినప్పటికీ క్షేత్రస్థాయిలో పరిస్థితి భిన్నంగా ఉంది. తన అగ్రశ్రేణి కమాండర్లను కోల్పోయినప్పటికీ ఇరాన్ మరింత పట్టుదలతో ప్రతిదాడులు చేస్తోంది. ముఖ్యంగా ఇజ్రాయిల్ నగరాలపై క్షిపణుల వర్షం కురిపించడంతో అక్కడ భీతిగొల్పే వాతావరణం నెలకొంది. ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహు సైతం ఈ పరిస్థితిని "అత్యంత భయంకరమైన కాళరాత్రి"గా వర్ణించడం యుద్ధ తీవ్రతకు అద్దం పడుతోంది. మరోవైపు అగ్రరాజ్యం అమెరికా కూడా సందిగ్ధంలో పడింది. ఇరాన్ యొక్క ఈ స్థాయిలో ప్రతిఘటనను ఊహించని అమెరికా ఇప్పుడు ఈ సంక్షోభాన్ని ఎలా ముగించాలో తెలియక తలమునకలవుతోంది. ఒకప్పుడు ప్రపంచ శాంతిని శాసించిన దేశాలు సైతం ఇప్పుడు అనిశ్చితిలో కొట్టుమిట్టాడుతున్నాయి.

# గోల్డ్ మార్కెట్ షాక్.. 15 ఏళ్ల తర్వాత భారీ తగ్గుదల




**హైదరాబాద్ పెన్ పవర్:** సాధారణంగా యుద్ధం వస్తుందంటే బంగారం ధరలు ఆకాశాన్ని తాకుతాయని అందరూ అనుకుంటారు. కానీ ప్రస్తుతం పశ్చిమాసియాలో ఇరాన్ యుద్ధం జరుగుతున్నా, పసిడి మార్కెట్ అందుకు పూర్తి భిన్నంగా స్పందిస్తోంది. గత 15 ఏళ్లలో ఎన్నడూ లేని విధంగా వారం రోజుల్లోనే బంగారం ధరలు భారీగా పతనమై పెట్టుబడిదారులకు పెద్ద షాక్ ఇచ్చాయి. అటు వెండి కూడా ఇదే బాటలో పయనిస్తూ బెంబేలెత్తిస్తోంది. అసలు ఈ ధరలు ఎందుకు తగ్గుతున్నాయి? మళ్ళీ పెరుగుతాయా? అన్న ఆసక్తికర విషయాలు ఇప్పుడు చూద్దాం.

**15 ఏళ్ల రికార్డును చెరిపేసిన పతనం:**

బంగారం మార్కెట్‌లో ఇప్పుడు ఒక రకమైన కలకలం రేగుతోంది. సెప్టెంబర్ 2011 తర్వాత, అంటే దాదాపు 15 ఏళ్ల కాలంలో ఇంతటి భారీ పతనం ఎప్పుడూ నమోదు కాలేదు. కేవలం ఒక్క వారంలోనే అంతర్జాతీయ మార్కెట్‌లో బంగారం ధర సుమారు 9.6 శాతం మేర పడిపోయింది. ఇక ఇప్పుడు దేశీయంగా చూస్తే, మార్చి 13న తులం బంగారం రూ. 1.58 లక్షల పైన ఉండగా, ప్రస్తుతం అది రూ. 1.45 లక్షల దిగువకు వచ్చేసింది. వెండి కూడా కిలోకు రూ. 30 వేల వరకు తగ్గి రూ. 2.3 లక్షల వద్ద ట్రేడ్ అవుతోంది. ఈ మార్పులు సామాన్యులను ఆశ్చర్యానికి గురిచేస్తున్నాయి.

**ధరలు తగ్గడానికి అసలు కారణాలేంటి?:**

యుద్ధ సమయంలోనూ ధరలు తగ్గడానికి ప్రధాన కారణం 'ప్రాఫిట్ బుకింగ్'. గత రెండేళ్లుగా బంగారం, వెండి ధరలు విపరీతంగా పెరిగాయి. ముఖ్యంగా 2025లో బంగారం 66%, వెండి ఏకంగా 135% లాభాలను ఇచ్చాయి. ఇంత భారీ లాభాలు రావడంతో, పెద్ద పెద్ద ఇన్వెస్టర్లు తమ దగ్గర ఉన్న బంగారాన్ని అమ్మి నగదుగా మార్చుకుంటున్నారు. దీనికి తోడు అమెరికా డాలర్ బలపడటం, పెట్టుబడిదారులు బంగారం కంటే ఇతర కొత్త రకమైన ఆస్తుల వైపు మొగ్గు చూపడం కూడా పసిడి పతనానికి కారణమయ్యాయి.

**భవిష్యత్తులో బంగారం ధర పెరుగుతుందా?:**

ప్రస్తుతం ధరలు తగ్గినప్పటికీ, దీర్ఘకాలంలో బంగారం మళ్లీ పుంజుకుంటుందని ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన ఆర్థిక సంస్థలు చెబుతున్నాయి. 'గోల్డ్‌మన్ సాక్స్' అంచనా ప్రకారం 2026 చివరి నాటికి బంగారం ఔన్సుకు 5,400 డాలర్ల వరకు వెళ్లవచ్చు. ఇక అలాగే 'జేపి మోర్గాన్' కూడా బంగారం 5 వేల డాలర్ల మార్కును దాటుతుందని సమాచారం. ప్రస్తుతానికి వడ్డీ రేట్లు ఎక్కువగా ఉండటం వల్ల ధరలు ఒకే పరిధిలో ఊగిసలాడవచ్చు కానీ, ఆర్థిక అనిశ్చితి పెరిగితే సురక్షితమైన పెట్టుబడిగా భావించే బంగారానికి మళ్లీ డిమాండ్ పెరగడం ఖాయం.

**ఇన్వెస్టర్లు ఇప్పుడు ఏం చేయాలి?:**

మార్కెట్ నిపుణుల విశ్లేషణ ప్రకారం, ఇప్పుడున్న ధరల తగ్గుదలని పెట్టుబడిదారులు ఒక అవకాశంగా భావించాలి. యుద్ధ మేఘాలు కమ్ముకున్న వేళ మార్కెట్ హెచ్చుతగ్గులకు లోనవ్వడం సహజం. అయితే బంగారంపై నమ్మకం ఎప్పుడూ తగ్గదు. కాబట్టి ఆందోళన చెందకుండా, దీర్ఘకాలిక ప్రయోజనాల కోసం వేచి చూడటం ఉత్తమం. ఇక ఇప్పుడు ధరలు తగ్గినప్పుడు కొంచెం కొంచెంగా కొనుగోలు చేయడం వల్ల భవిష్యత్తులో మంచి లాభాలు పొందే అవకాశం ఉంటుంది అంటున్నారు నిపుణులు.

# అడవిలో అత్యాచారం.. ఆపై హత్య.. సాక్ష్యాలు లేని కేసు ఎలా ఛేదించారంటే..



**హైదరాబాద్ పెన్ పవర్:** ఆధారాలు లేని ఓ హత్యాచారం కేసును తమిళనాడు పోలీసులు ఛేదించిన తీరు ప్రశంసలు అందుకుంటోంది. ఆధునిక సాంకేతికతను ఉపయోగించి పది రోజుల్లోనే నిందితుడిని గుర్తించడం ఈ కేసులో విశేషంగా చెబుతున్నారు. ప్రత్యక్ష సాక్షులు ఎవరూ లేకపోవడం, ఘటనా స్థలంలో ఎలాంటి ఆధారాలు లభించకపోవడంతో ఈ కేసు పోలీసులకు పెను సవాల్ గా మారింది. ఇక ఎన్నికల వేళ ఈ కేసు రాజకీయ వివాదంగా మారకుండా పోలీసులు జాగ్రత్త పడ్డారు. పది రోజులు అవిశ్రాంతంగా పనిచేసి కేసును కొలిక్కి తీసుకువచ్చారు.

తమిళనాడులోని తూత్తుకూడిలో ఇంటర్మీడియట్ సెకండ్ ఇయర్ చదువుతున్న విద్యార్థినిపై ఓ అఘంతకుడు అత్యాచారం చేసి హత్య చేశాడు. ఈ నెల 10న ఈ ఘటన చోటుచేసుకుంది. తొలుత యువత ఇంటి నుంచి అదృశ్యమైంది. రెండు రోజుల తర్వాత సమీపంలో ఉన్న అడవిలో ఆమె మృతదేహం లభించడం సంచలనంగా మారింది. ఎన్నికల వేళ ఈ కేసు విస్తృత చర్చకు దారితీసింది. మరోవైపు ఇంటి వద్ద ఉన్న యువతిని అపహరించి హత్య చేయడం, అత్యాచారం జరిగినట్లు డాక్టర్లు నిర్ధారించడంతో స్థానికంగా ఉద్రిక్తతలకు దారితీసింది.కాలకృత్యాలు తీసుకోడానికి వెళ్లిన బాలిక తిరిగి ఇంటికి రాలేదని పోలీసులకు ఫిర్యాదు అందింది. ఆమె కోసం చుట్టుపక్కల తల్లిదండ్రులు గాలించగా, 14వ తేదీన అడవిలో మృతదేహం లభించింది. అయితే ఘటన స్థలంలో ఎలాంటి ఆధారాలు లేకపోవడంతో కేసు దర్యాప్తు పోలీసులకు సవాల్ గా మారింది. ఇలాంటి పరిస్థితుల్లో పది రోజుల్లో నిందితుడుని పోలీసులు పట్టుకున్నారు. ఎలాంటి ఆధారాలు లేనిచోట కేసును రికార్డు సమయంలో పరిష్కరించారు. ఇందుకోసం పోలీసులు పడిన శ్రమ అభినందనలు అందుకుంటోంది.

హత్య తర్వాత పరారైన నిందితుడు తన కోసం ఎలాంటి సమాచారం లభించకుండా జాగ్రత్త పడినట్లు పోలీసులు చెబుతున్నారు. అయితే కేసు పరిష్కారం కోసం పది ప్రత్యేక బృందాలను రంగంలోకి దింపారు. ఇందులో నలుగురు డీఎస్పీలతోపాటు ఆరుగురు ఇన్‌స్పెక్టర్లు సహా 150 మంది ఉన్నారు. వీరంతా అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టి కేసు పరిష్కరించారు. దాదాపు 98 సీసీటీవీ ఫుటేజీలను పరిశీలించడంతోపాటు 2574 సెల్ ఫోన్ కాల్ డేటాను విశ్లేషించి నిందితుడిని గుర్తించారు.సైంటిఫిక్ ఇన్వెస్టిగేషన్ ద్వారా ఫింగర్ ప్రింట్ నిపుణులు, ఫోరెన్సిక్ నిపుణుల సహకారంతో జైలు నుంచి బయటకు వచ్చిన పాతనేరస్థుల జాబితాను సేకరించారు. మొత్తం 461 మంది అనుమానితులను అదుపులోకి తీసుకుని అసలు నిందితుడిని గుర్తించారు. ఈ కేసు తమిళనాడు పోలీసుల సామర్థ్యాన్ని ఆవిష్కరించింది. పోలీసులు తలచుకుంటే ఎలాంటి క్లిష్టమైన కేసును అయినా పరిష్కరించగలరని నిరూపించిందని అంటున్నారు.

# "ముంబై, ఢిల్లీపై అణు దాడి తప్పదు".. పాకిస్థాన్ మాజీ రాయబారి వ్యాఖ్యలపై దుమారం



**హైదరాబాద్ పెన్ పవర్:** పశ్చిమాసియాలో ముదురుతున్న యుద్ధ మేఘాల నేపథ్యంలో పాకిస్థాన్ మాజీ హైకమిషనర్ అబ్దుల్ బాసిత్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు అంతర్జాతీయ స్థాయిలో తీవ్ర దుమారం రేపుతున్నాయి. ముఖ్యంగా భారత్‌లోని ప్రధాన నగరాలైన ముంబై, ఢిల్లీలను లక్ష్యంగా చేసుకుని ఆయన చేసిన పరోక్ష హెచ్చరికలు దౌత్యపరమైన వర్గాల్లో కలకలం సృష్టిస్తున్నాయి.

**ఉద్రిక్తతల నేపథ్యంలో సంచలన వ్యాఖ్యలు**

ప్రస్తుతం ఇరాన్, ఇజ్రాయెల్, అమెరికా మధ్య నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులు ప్రపంచాన్ని మూడో ప్రపంచ యుద్ధం అంచునకు తీసుకెళ్తున్నాయి. ఇరాన్‌పై అమెరికా దాడులు చేయడంతో అమెరికాకు ఇంకా ఏఏ దేశాలతో ముప్పు ఉందన్న అంశం హాట్ టాపిక్ గా మారింది. అమెరికా రక్షణ శాఖ ప్రతినిధి తులసీ గబ్బార్డ్ ఏకంగా పాక్ వద్ద అణ్వస్త్రాలున్నాయి.. వాటితో పాక్ కు ముప్పు తప్పదని హెచ్చరించారు. దీనిపై అబ్దుల్ బాసిత్ ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఊహించని వ్యాఖ్యలు చేశారు. ఒకవేళ అమెరికా గనుక పాకిస్థాన్‌పై దాడికి దిగితే తాము భారత్‌పై ఎదురుదాడికి దిగుతామని ఆయన పేర్కొనడం గమనార్హం. "మమ్మల్ని ఎవరైనా తాకితే, మేము ఊరుకోము. అమెరికా గనుక మాపై దాడి చేస్తే, మాకు ప్రత్యామ్నాయం లేక భారత్‌ను లక్ష్యంగా చేసుకోవాల్సి వస్తుంది. ముంబై, న్యూఢిల్లీ వంటి నగరాలపై దాడులు తప్పవు." అని బాసిత్ వ్యాఖ్యానించారు.

**హైపోతెటికల్ సీనారియో.. కానీ ఆందోళనకరం**

బాసిత్ తన వ్యాఖ్యలను సమర్థించుకుంటూ ఇదంతా కేవలం ఒక 'హైపోతెటికల్ సీనారియో' మాత్రమేనని స్పష్టం చేశారు. అమెరికా పాకిస్థాన్‌పై దాడి చేసే అవకాశం వాస్తవానికి లేదని.. ఒకవేళ అలాంటి అసాధారణ పరిస్థితి ఎదురైతే పాక్ అనుసరించే వ్యూహం ఎలా ఉంటుందో మాత్రమే తాను వివరించానని ఆయన చెప్పుకొచ్చారు. అయినప్పటికీ బాధ్యతాయుతమైన పదవిలో పనిచేసిన ఒక మాజీ దౌత్యవేత్త నోటి నుండి "అణు దాడులు", "భారత్ లక్ష్యం" వంటి పదాలు రావడం భారత భద్రతా వర్గాలను అప్రమత్తం చేసింది. గతంలో 2014 నుండి 2017 వరకు న్యూఢిల్లీలో పాకిస్థాన్ హైకమిషనర్‌గా పనిచేసిన అనుభవం ఉన్న బాసిత్, రెండు దేశాల మధ్య ఉన్న సున్నితమైన సంబంధాల గురించి అవగాహన ఉండి కూడా ఇలాంటి వ్యాఖ్యలు చేయడం వెనుక ఉన్న ఆంతర్యం ఏమిటనే చర్చ మొదలైంది.

**భారత్--పాక్ సంబంధాలపై ప్రభావం**

బాసిత్ వ్యాఖ్యలు పాత గాయాలను మళ్లీ రేపుతున్నాయి. ఉగ్రవాదం, సరిహద్దు ఉల్లంఘనల వల్ల ఇప్పటికే రెండు దేశాల మధ్య సంబంధాలు క్షీణించాయి. తన వ్యాఖ్యల చివరలో బాసిత్ సర్దిచెప్పుకుంటూ భారత్ యుద్ధాన్ని కోరుకోవడం లేదని రెండు దేశాలు శాంతియుతంగా ఉండాలని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు. భారత్ ఎప్పుడూ పశ్చిమాసియా సంక్షోభం విషయంలో సంయమనం పాటిస్తూ చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవాలని సూచిస్తోంది. అయితే, బాసిత్ చేసిన ఈ రెచ్చగొట్టే వ్యాఖ్యలు పాకిస్థాన్ ద్వంద్వ నీతిని మరోసారి బయటపెట్టాయని విశ్లేషకులు భావిస్తున్నారు. పశ్చిమాసియాలో జరుగుతున్న పరిణామాలకు భారత్‌ను ముడిపెట్టడం,

అది కూడా అణు దాడుల ప్రస్తావన తీసుకురావడం అంతర్జాతీయ దౌత్య మర్యాదలకు విరుద్ధం. బాసిత్ వ్యాఖ్యలు కేవలం పబ్లిసిటీ కోసమా లేక పాకిస్థాన్ అంతర్గత వ్యూహంలో భాగమా అనేది వేచి చూడాలి. ప్రస్తుతానికి ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో, రాజకీయ వేదికలపై హాట్ టాపిక్‌గా మారాయి.

# 2047 నాటికి మన దేశం రిచ్! వేగంగా పెరుగుతున్న జీడీపీ..
# ఇదే వేగం ఉంటే 15 వేల డాలర్లకు తలసరి ఆదాయం




న్యూఢిల్లీ: స్వాతంత్య్రం వచ్చి వందేళ్లు పూర్తయ్యే 2047 నాటికి భారత్ సంపన్న దేశంగా మారుతుందని అమెరికా వార్తాసంస్థ వాషింగ్టన్ ఎగ్జామినర్ వెల్లడించింది. దీని స్టడీ రిపోర్ట్ ప్రకారం..?గత రెండు దశాబ్దాలుగా మనదేశం బలమైన ఆర్థిక వృద్ధిని నమోదు చేస్తోంది. 2003 నుంచి భారత ఆర్థిక వ్యవస్థ సగటున ఏడాదికి ఏడు శాతానికిపైగా వృద్ధి రేటు సాధిస్తోంది. ఇదే వేగం మరో 20 ఏళ్ల పాటు కొనసాగితే, తలసరి జీడీపీ 15 వేల డాలర్ల మార్కును దాటుతుంది. దీనివల్ల బ్రెజిల్, దక్షిణాఫ్రికా, టర్కీ వంటి దేశాలు ఎదుర్కొన్న మిడిల్ ఇన్‌కమ్ ట్రాప్ సమస్య నుంచి భారత్ సులభంగా బయటపడవచ్చు. అనుకూలమైన ప్రభుత్వ విధానాలు, యువ జనాభా, పెరుగుతున్న సాంకేతిక పునాది భారత్ వృద్ధికి ఎంతో మేలు చేస్తున్నాయి. సగటు వయసు 28 ఏళ్లు మాత్రమే ఉండటం అమెరికా, చైనా వంటి దేశాల కంటే మనల్ని ముందుంచుతోంది. రాబోయే దశాబ్దాల్లో పెద్ద సంఖ్యలో యువత శ్రామిక శక్తిలో చేరడం వల్ల ఉత్పాదకత పెరిగి వినియోగం కూడా పెరుగుతుంది. దీనివల్ల ఎగుమతులపై ఆధారపడకుండానే స్వదేశీ మార్కెట్ బలోపేతం అవుతుంది. ఉత్పాదకతను మెరుగుపరచడానికి ప్రభుత్వం హైవేలు, విమానాశ్రయాలు, ఓడరేవులు వంటి మౌలిక సదుపాయాల కల్పనపై భారీగా పెట్టుబడులు పెడుతోంది. సమర్థవంతమైన రవాణా వ్యవస్థ సరఫరా గొలుసును బలోపేతం చేస్తూ ఆర్థిక వ్యవస్థ విస్తరణకు తోడ్పడుతోంది.

**చైనా నుంచి ఇండియాకు..**

ప్రపంచవ్యాప్తంగా సప్లయ్ చెయిన్‌లో వస్తున్న మార్పులు భారత్‌కు కలిసి వస్తున్నాయి. అమెరికా వంటి దేశాలకు చెందిన కంపెనీలు చైనా నుంచి తమ కార్యకలాపాలను భారత్‌కు తరలిస్తున్నాయి. యాపిల్ వంటి అమెరికన్? కంపెనీలు ఇక్కడ తమ ఉనికిని పెంచుకోవడం వల్ల పెట్టుబడులతో పాటు సాంకేతికత కూడా అందుబాటులోకి వస్తోంది. డిజిటల్ మౌలిక సదుపాయాలు, మొబైల్ చెల్లింపులు, ఆన్‌లైన్ ప్రభుత్వ సేవలు లక్షలాది మందిని వ్యవస్థీకృత ఆర్థిక వ్యవస్థలోకి తీసుకువచ్చాయి. స్టార్టప్ సంస్కృతి, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), ఫిన్ టెక్ రంగాల్లో వస్తున్న ఆవిష్కరణలు దేశాన్ని ఉన్నత స్థాయికి చేరుస్తున్నాయి. అవినీతి, రాజకీయ విభజనల వంటి సవాళ్లు ఉన్నప్పటికీ పన్నులు, న్యాయ వ్యవస్థ, విద్య వంటి రంగాల్లో చేపట్టిన సంస్కరణలు దీర్ఘకాలిక వృద్ధికి బాటలు వేస్తున్నాయి. స్టాక్ మార్కెట్ పనితీరు కూడా మదుపర్లలో నమ్మకాన్ని పెంచుతోందని వాషింగ్టన్ ?ఎగ్జామినర్ రిపోర్ట్? ?తెలిపింది.

# నగదు 10 లక్షలు దాటితే PAN..
# ఏప్రిల్ 1 నుంచి కొత్త పరిమితులు




ఆర్థిక లావాదేవీల్లో నిత్యం ఉపయోగించే శాశ్వత గుర్తింపు సంఖ్య )కు సంబంధించి కేంద్రం కొన్ని మార్పులు చేపట్టింది. లావాదేవీ పరిమితులను గణనీయంగా పెంచింది. కొత్త ఆదాయపు పన్ను చట్టం-2025 అమలులో భాగంగా కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు (సీబీడీటీ) ఆదాయపు పన్ను నిబంధనలు-2026ను నోటిఫై చేసింది. ఇందులో భాగంగా పాన్‌కు సంబంధించిన లావాదేవీ పరిమితులను సవరించింది. ఏప్రిల్ 1 నుంచి ఈ మార్పులు అమల్లోకి రానున్నాయి.

**ఇక 10 లక్షలు దాటితే**

ఒక ఆర్థిక సంవత్సరంలో ఖాతాలో రూ.10 లక్షలు లేదా అంతకంటే ఎక్కువ నగదు ఒకేసారి లేదా విడతల వారీగా జమ చేసినా, ఉపసంహరించుకున్నా పాన్ వివరాలు ఇకపై ఇవ్వాల్సి ఉంటుంది. ఒకటే బ్యాంకు లేదా వేర్వేరు బ్యాంకుల్లో జరిగినా ఈ నిబంధన వర్తిస్తుంది. ప్రస్తుతం ఒక రోజులో రూ.50 వేలు దాటితేనే పాన్ అడుగుతున్నారు.

**స్థిరాస్తి కొనుగోళ్లు**

ఇళ్లు, స్థలాల కొనుగోలు, అమ్మకం, బహుమతి లేదా ఉమ్మడి డెవలప్‌మెంట్ ఒప్పందాల విషయంలో లావాదేవీ విలువ రూ.20లక్షలు దాటితే ఇకపై పాన్ తప్పనిసరి. ప్రస్తుతం ఈ పరిమితి రూ.10 లక్షలుగా ఉంది. స్థిరాస్తి ధరలు భారీగా పెరిగిన నేపథ్యంలో ఈ పరిమితిని రెట్టింపు చేయడం గమనార్హం.

**వాహనాల కొనుగోలు**

ద్విచక్ర వాహనం సహా ఏ మోటారు వాహనమైనా, దాని ధర రూ.5 లక్షలు మించితే కొనుగోలుదారుడు పాన్ సమర్పించాల్సి ఉంటుంది. పాత చట్టంలో ద్విచక్ర వాహనాలకు ఈ నిబంధన లేదు. కార్లకు, ఇతర మోటారు వాహనాలకు ధరతో సంబంధం లేకుండా పాన్ సమర్పించాల్సి వచ్చేది. కొత్తగా రూ.5 లక్షల పరిమితిని తీసుకొచ్చారు.

**హోటళ్లు, ఈవెంట్లు, రెస్టారెంట్ బిల్లులు**

హోటళ్లు లేదా రెస్టారెంట్ల బిల్లులు, కన్వెన్షన్ సెంటర్లు, ఈవెంట్ మేనేజ్‌మెంట్ సంస్థలకు చేసే చెల్లింపులు రూ.లక్ష దాటితే ఇకపై పాన్ సమర్పించాలి. ప్రస్తుతం హోటల్, రెస్టారంట్ బిల్లు రూ.50 వేలు దాటితే పాన్ ఇవ్వాల్సి వస్తోంది. ఈ మొత్తాన్ని రెట్టింపు చేశారు.

**బీమా ప్రీమియం**

ప్రస్తుతం బీమా పాలసీ కొనుగోలు సమయంలో వార్షిక ప్రీమియం రూ.50వేలు దాటితేనే పాన్ అడుగుతున్నారు. ఇకపై ప్రతి పాలసీకి పాన్ సమర్పించడం తప్పనిసరి.

# మెమొరీ షాక్



సెమీకండక్టర్ చిప్‌సెట్ల కొరత రెండేళ్ల క్రితం ఎలక్ట్రానిక్ పరికరాలు, వాహనాల తయారీని తీవ్రంగా ఇబ్బంది పెట్టింది. ఇప్పుడు మెమొరీ చిప్‌లు ధరలు పెరగడం వల్ల స్మార్ట్‌ఫోన్, ల్యాప్‌టాప్ ధరలు అంతకంతకూ అధికమవుతున్నాయి. డిర్యామ్, నంద్ స్టోరేజీ వ్యయాలు పెరగడం, డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకపు విలువ అంతకంతకూ క్షీణించడం ఈ పరిస్థితికి కారణం. ఫలితంగా గతేడాదితో పోలిస్తే 2026లో స్మార్ట్‌ఫోన్ల అమ్మకాలు 13% తగ్గొచ్చని పరిశ్రమ సంఘాలు అంచనా వేస్తున్నాయి.

**ధరల పెరుగుదలకు కారణాలివీ**

ఫోన్, కంప్యూటర్ వంటి పరికరాల్లో డేటాను శాశ్వతంగా భద్రపరచేందుకు వాడే స్టోరేజీ మాడ్యూల్స్ కోసం సెమీకండక్టర్ చిప్స్ కావాలి. వీటి ధరలు ప్రతినెలా పెరుగుతున్నాయి. ముఖ్యంగా 512 జీబీ, 1 టీబీ మాడ్యూల్స్ ధరలు మరింత అధికమవుతున్నాయి. స్మార్ట్‌ఫోన్లు, కంప్యూటర్లలో కీలకమైన డిర్యామ్ (డైనమిక్ ర్యాండమ్ యాక్సెస్ మెమొరీ), స్టోరేజీ మాడ్యూల్/నంద్ ఫ్లాష్‌కు అంతర్జాతీయంగా కొరత ఎక్కువైంది. ఏఐ (కృత్రిమమేధ) డేటా సెంటర్లకు అవసరమైన హైబ్యాండ్‌విడ్త్ మెమొరీ (హెచ్‌బీఎం) వ్యవస్థలకు అంతర్జాతీయంగా ఒక్కసారిగా గిరాకీ పెరగడం ఇందుకు కారణం. మొమొరీచిప్‌లు తయారు చేసే ఎస్‌కే హైనిక్స్, మైక్రాన్ టెక్నాలజీ, శామ్‌సంగ్ వంటివి తాము తయారు చేస్తున్న మొమొరీ కార్డులను డేటా సెంటర్లకే కేటాయిస్తున్నాయి. ఫలితంగా గత నవంబరు నుంచి వీటి ధరలు 50% పెరిగాయని సమాచారం. అందువల్లే స్మార్ట్‌ఫోన్ తయారీ కంపెనీలు ధరలు పెంచేస్తున్నాయి. ల్యాప్‌టాప్‌ల ధరలు కూడా దాదాపు 20-25% పెరిగాయని, వీటి అమ్మకాలూ నిదానిస్తున్నాయని చెబుతున్నారు.

**కైలాష్ లఖ్యానీ**

**డాలర్ ప్రభావం**

డాలర్ విలువ రూ.93ను మించడం వల్ల, విదేశాల నుంచి దిగుమతి చేసుకునే వస్తువులన్నీ భారమవుతున్నాయి. స్మార్ట్‌ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు దేశీయంగా రూపొందుతున్నా, వాటిల్లోని కీలక విడిభాగాలను దిగుమతి చేసుకుని, ఇక్కడ అసెంబ్లింగ్ చేయిస్తున్నారు. ఇందువల్లే వివో, ఓపో, రియల్‌మి, పోకో, శామ్‌సంగ్, వన్‌ప్లస్, మోటరోలా, షియామీ కంపెనీల ఫోన్ల ధరలు 40% వరకు పెరిగాయి. శామ్‌సంగ్ ప్రీమియం ఫోన్ ఎస్ 26 ధరలను తీసుకుంటే, అదే తరహా ఎస్ 25 కంటే రూ.20,000 ఎక్కువగా ఉంది.

5జీ ఫీచర్ల వల్ల ప్రారంభశ్రేణి స్మార్ట్‌ఫోన్ల ధర రూ.7,500-8000 నుంచి రూ.11,000- 11,500కు చేరింది.

**అమ్మకాలు తగ్గేందుకు..**

స్మార్ట్‌ఫోన్ల అమ్మకాలు తగ్గేందుకు, ధరలు పెరగడంతో పాటు రాయితీలు తగ్గడమూ కారణమని చెబుతున్నారు. ముడిపదార్థాలు, విడిభాగాల ధరలు పెరిగిన నేపథ్యంలో.. ఆన్‌లైన్ పోర్టళ్లు, విక్రయశాలలు కూడా ఫోన్లపై రాయితీలు తగ్గించేశాయి. స్మార్ట్‌ఫోన్ల అమ్మకాల్లో 60% వరకు రూ.25,000లోపువే ఉంటాయి. ఈ విభాగ కొనుగోలుదార్లకు ధర-రాయితీ అత్యంత ఆకర్షణీయం. వీటిల్లో ప్రతికూలత వల్ల, కొనుగోలు నిర్ణయాన్ని వాయిదా వేస్తున్నారు.

**మారుతున్న కొనుగోలుదార్ల ధోరణి**

కొత్త ఫోన్ల ధరలు పెరగడంతో, ప్రారంభస్థాయి కొనుగోలుదార్లు సెకండ్‌హ్యాండ్ మార్కెట్‌ను ఆశ్రయిస్తున్నారని ఆలిండియా మొబైల్ రిటెయిలర్స్ అసోసియేషన్ వ్యవస్థాపక ఛైర్మన్ కైలాష్ లఖ్యానీ 'ఈనాడు'కు తెలిపారు. ఇందువల్ల సంప్రదాయ విక్రయశాలల్లో స్మార్ట్‌ఫోన్ల విక్రయాలు ఈ ఏడాది జనవరి - ఫిబ్రవరి మధ్య 35% తగ్గాయని, మార్చిలోనూ నెమ్మదిగానే ఉన్నాయని వివరించారు. యుద్ధ పరిస్థితుల వల్ల, నిత్యావసర వస్తువుల ధరలు పెరిగితే, ఫోన్లు - ల్యాప్‌టాప్‌ల అమ్మకాలపై మరింత ప్రతికూల ప్రభావం పడుతుందని వివరించారు.

## అమెజాన్ నుంచి ఏఐ స్మార్ట్‌ఫోన్

సొంతంగా ఏఐ (కృత్రిమమేధ) స్మార్ట్‌ఫోన్‌ను ఆవిష్కరించేం దుకు ఇ-కామర్స్ దిగ్గజం అమెజాన్ సన్నాహాలు చేస్తోంది. వాయిస్ అసిస్టెంట్ అలెక్సాతో పాటు అభివృద్ధి చేసిన అమెజాన్ సర్వీసెస్‌తో అనుసంధానం అయ్యేలా ఈ ఫోన్ ఉంటుందని సమాచారం. ఇది సంప్రదాయ స్మార్ట్‌ఫోన్ లాగా పనిచేస్తుందని.. దీంతోపాటు ఏఐ సేవలూ అందిస్తుందని చెబుతున్నారు. అమెజాన్ యాప్‌పై మరింత సులభంగా కొనుగోళ్లు చేసేందుకు, ప్రైమ్‌లో వీడియోలు చూసేందుకు, అమెజాన్ మ్యూజిక్‌లో సంగీతం ఆలకించేందుకు, ఆహార డెలివరీ సేవలు పొందేందుకు ఉపయోగపడేలా ఈ స్మార్ట్‌ఫోన్‌ను తీర్చిదిద్దాలన్నది అమెజాన్ ప్రణాళిక. ఈ ఫోన్ ధర ఎంత ఉండొచ్చు, ఎప్పుడు విపణిలోకి రావచ్చు, ప్రాజెక్టు ఆర్థిక వివరాల వంటివీ తెలియరాలేదు. ఒకవేళ అనుకున్నట్లు రాకపోతే, ఈ ప్రాజెక్టును పక్కనపడేసే వీలూ ఉందని తెలిసింది.




## అమెజాన్ స్ప్రింగ్ సేల్..
## ఫ్యాషన్ ప్రొడక్టులపై ఆఫర్లు




న్యూఢిల్లీ: అమెజాన్ స్ప్రింగ్ సేల్‌షాపింగ్ ఆఫర్లను ప్రకటించింది. నైకీ, రేమండ్, లేవీస్ వంటి ప్రముఖ బ్రాండ్లపై 50 శాతం వరకు తగ్గింపును అందిస్తోంది. నైకీ, రేర్ ర్యాబిట్, ద సోల్డ్ స్టోర్, రే-బ్యాన్, రేమండ్, లెన్, స్కార్ట్, గెస్, సస్సాఫ్రాస్, టోక్యో టాకీస్, గ్యాప్,లివైస్, స్కెచెర్స్, ప్యూమా, మినిమలిస్టు వంటి బ్రాండ్ల ప్రొడక్టులపై ఆఫర్లు ఉన్నాయని తెలిపింది. చాలా ప్రొడక్టులపై 50 శాతం వరకు తగ్గింపుతో పాటు ప్రత్యేకమైన కూపన్లులతో 5 శాతం డిస్కౌంట్ పొందవచ్చని పేర్కొంది. ఏఐ షాపింగ్ అసిస్టెంట్ రూఫస్ ద్వారా వినియోగదారులు తమకు నచ్చిన దుస్తులను, బ్యూటీ ప్రొడక్టులను సులభంగా వెతకవచ్చు, ఫొటోను అప్‌లోడ్ చేసి అచ్చం అలాంటి ఉత్పత్తులనే గుర్తించవచ్చని అమెజాన్ వివరించింది.

## మధుమేహ రోగులకు ఊరట




మధుమేహం, దీర్ఘకాలిక ఊబకాయం (అధిక బరువు) సమస్యలు ఉన్నవారి చికిత్సకు సమర్థంగా ఉపయోగపడే 'సెమాగ్లుటైడ్' ఔషధం సామాన్యులకూ అందుబాటులోకి రానుంది. అంతర్జాతీయంగా 'ఓజెంపిక్', 'విగోవి' వంటి బ్రాండ్ల పేర్లతో ఆదరణ పొందిన ఈ మందు.. శరీరంలో జీఎల్‌పీ-1 హార్మోన్ తరహాలో పనిచేసే ఇన్సులిన్ ఉత్పత్తిని పెంచుతుంది. గ్లూకోజ్ స్థాయిలను తగ్గిస్తుంది. ఈ బ్రాండ్‌ను ఆవిష్కరించిన నోవో నార్డిస్క్ ఉత్పత్తి చేస్తున్న మందుల ధరలు అధికంగా ఉండటంతో, మనదేశంలో సామాన్యులు వినియోగించడం కష్టంగా ఉంది. ఈ మందుకు సంబంధించిన మాలిక్యూల్ పేటెంట్ గడువు మనదేశంలో ముగిసిన నేపథ్యంలో, డాక్టర్ రెడ్డీస్, గ్లెన్‌మార్క్, జైడస్, టొరెంట్, ఆల్కెమ్, యూఎస్‌వీలాంటి భారతీయ ఫార్మా దిగ్గజాలన్నీ శనివారం తమ జనరిక్ సెమాగ్లుటైడ్ ఇంజెక్షన్లు, ఓరల్ మందులను మార్కెట్లో విడుదల చేశాయి. నాట్కో ఫార్మా శుక్రవారమే విడుదల చేసిన సంగతి విదితమే. బ్రాండెడ్ మందులతో పోలిస్తే బాగా తక్కువ ధరకే ఈ జనరిక్ వెర్షన్లు అందుబాటులోకి వస్తుండటం, సామాన్యులకు ఊరట కలిగించే అంశమే.

డాక్టర్ రెడ్డీస్ 'ఒబెడా' పేరుతో ఇంజెక్టబుల్ సెమాగ్లుటైడ్‌ను ప్రవేశపెట్టింది. 2, 4 ఎంజీ మోతాదుల్లో డిస్పోజబుల్ పెన్నుల రూపంలో ఈ మందును తీసుకొచ్చింది. వారానికి ఒకసారి మాత్రమే దీన్ని తీసుకోవాలి. ప్రతి పెన్ ద్వారా కనీసం 4 వారాలకు సరిపడా డోసులు అందుతాయని, నెలకు రూ.4,200 ఖర్చు అవుతుందని సంస్థ సీఈఓ ఎరెజ్ ఇజ్రాయెలీ తెలిపారు.

యూఎస్‌వీ సైతం డాక్టర్ రెడ్డీస్ లేబొరేటరీస్ భాగస్వామ్యంతో యూసెమా బ్రాండ్ పేరుతో జనరిక్ సెమాగ్లుటైడ్ ఇంజెక్షన్‌ను భారత్‌లో విడుదల చేసింది.

సన్ ఫార్మా నావెల్‌ట్రీట్, సెమాట్రినిటీ పేర్లతో ఇంజెక్షన్లను విడుదల చేసింది. నావెల్‌ట్రీట్‌ను ఊబకాయ చికిత్సకు ఉపయోగిస్తారు. దీనికి వారానికి రూ.900 - 2,000 వరకు ఖర్చవుతుంది. సెమాట్రినిటీని టైప్-2 మధుమేహ చికిత్సకు ఉపయోగిస్తారు. దీనికి వారానికి రూ.750-1,300 ఖర్చు అవుతుందని కంపెనీ తెలిపింది.

గ్లెన్‌మార్క్ ఫార్మా టైప్-2 మధుమేహం కోసం 'గ్లిపిక్' బ్రాండ్‌ను తీసుకొచ్చింది. వయల్స్ రూపంలో లభించే ఈ మందు కోసం వారానికి రూ.325 - 440 ఖర్చవుతుంది.

జైడస్ లైఫ్‌సైన్సెస్ సెమాగ్లిన్, మాషెమా, ఆల్టర్‌మెట్ పేర్లతో జనరిక్ వెర్షన్లను విడుదల చేసింది. నెలవారీ చికిత్సకు సగటున రూ.2,200 ఖర్చవుతుంది.

ఆల్కెమ్ లేబొరేటరీస్.. సెమాసైజ్, ఒబెస్మా, హెపాగ్లైడ్ పేర్లతో సెమాగ్లుటైడ్ ఇంజెక్షన్లను విడుదల చేసింది. ముందుగానే నింపిన డిస్పోజబుల్ ఇంజెక్షన్ పెన్ ప్రారంభ ధరను నెలకు రూ.1,800 (వారానికి రూ.450)గా నిర్ణయించింది. ప్రతిసారీ కొత్త పెన్ కొనాల్సిన అవసరం లేకుండా, కేవలం మందు ఉన్న కాట్రిడ్జ్ మార్చుకుని, తిరిగి వినియోగించుకునే పెన్‌ను ఆల్కెమ్ ప్రత్యేకంగా తీసుకొచ్చింది.

టొరెంట్ ఫార్మా.. సెంబోలిక్, సెమాలిక్స్ పేర్లతో ఓరల్, ఇంజెక్షన్ రూపాల్లో తీసుకొచ్చింది.

## కొబ్బరి నీళ్లు vs నిమ్మరసం:
## ఎండాకాలంలో మీ శరీరానికి ఏది బెస్ట్ ?

**వేసవి తాపాన్ని తగ్గించుకోవడానికి కొబ్బరి నీళ్లు, నిమ్మరసం రెండూ అమృతంతో సమానం. అయితే వీటిలో ఏది ఎప్పుడు తాగాలో, దేని వల్ల ఎలాంటి లాభం ఉంటుందో మీకు తెలుసా....**

ఎండలు ముదురుతున్నప్పుడు మన ఒంట్లో నీటి శాతం తగ్గిపోకుండా చూసుకోవడం చాలా ముఖ్యం. ద్రవపదార్థాలు తాగడం వల్ల చెమట రూపంలో పోయిన నీటిని తిరిగి పొందవచ్చు. మరి కొబ్బరి నీళ్లు, నిమ్మరసంలో ఏది బెస్ట్ చూద్దామా.....

**1. కొబ్బరి నీళ్లు**

ఇందులో పొటాషియం, సోడియం, మెగ్నీషియం ఇంకా కాల్షియం పుష్కలంగా ఉంటాయి. ఇవి మన కండరాలు సరిగ్గా పనిచేయడానికి, అలసట రాకుండా ఉండటానికి సహాయపడతాయి. ఎండలో తిరిగి బాగా నీరసించిపోయినప్పుడు కొబ్బరి నీళ్లు తాగితే వెంటనే శక్తి వస్తుంది. కొబ్బరి నీళ్లు కిడ్నీలో రాళ్లు ఏర్పడకుండా చేస్తుందని పరిశోధనలు చెబుతున్నాయి. కొబ్బరి నీళ్లు ఎప్పుడు తాగాలంటే మీరు ఎండలో ఎక్కువ సేపు పని చేసినా లేదా వ్యాయామం చేసినా కొబ్బరి నీళ్లు తాగడం ఉత్తమం.

**2. నిమ్మరసం**

ఇందులో విటమిన్-సి ఎక్కువగా ఉండటం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఇంకా ఎండ వల్ల చర్మం పాడవ్వకుండా కాపాడుతుంది. నిమ్మరసం తిన్న ఆహారం అరగడానికి, ఎసిడిటీ తగ్గించడానికి సహాయపడుతుంది. బరువు తగ్గాలనుకునే వారికి నిమ్మరసం చాలా మంచిది. ఎప్పుడు తాగాలంటే భోజనం తర్వాత లేదా రోజంతా రిఫ్రెషింగ్‌గా ఉండాలనుకుంటే నిమ్మరసం బెస్ట్.

**కొబ్బరి నీళ్లు జం నిమ్మరసం.. ఏది తీసుకోవాలి**


చివరిగా చెప్పాలంటే.. ఈ రెండూ వేసవికి మంచివే. కానీ మీ అవసరాన్ని బట్టి తీసుకోవడం బెస్ట్. మీరు బాగా అలసిపోయి, చెమట పట్టే పని చేసినట్లయితే.. ఒంట్లో ఖనిజ లవణాల కోసం కొబ్బరి నీళ్లు తాగండి. మీరు రోగనిరోధక శక్తిని పెంచుకుంటూ, చర్మం తాజాగా ఉండాలనుకుంటే.. తక్కువ ఖర్చులో దొరికే నిమ్మరసం తీసుకోండి. శరీరానికి నీటిని అందించడంలో ఏది బెస్ట్ అంటే వేసవిలో శరీరానికి నీటిని అందించే విషయంలో కొబ్బరి నీరు ఇంకా నిమ్మరసం రెండూ ప్రత్యేకమైన ప్రయోజనాలను అందిస్తాయి.

# వ్యాయామం చేయకుండానే బరువు తగ్గొచ్చు!



నేటి కాలంలో చక్కెర లేనిదే మన రోజు గడవదు. ఉదయం తాగే టీ, కాఫీ నుంచి రాత్రి తినే స్వీట్ల వరకు ప్రతి దాంట్లోనూ పంచదార ఒక అంతర్భాగమైపోయింది. అయితే, ఈ తీపి పదార్థాలు శరీరానికి చేసే నష్టం అంతా ఇంతా కాదు. అధిక బరువు, టైప్-2 డయాబెటిస్, గుండె సంబంధిత సమస్యలు మరియు దంత క్షయానికి చక్కెర ప్రధాన కారణం. మరి కేవలం ఆహారంలో చక్కెరను పక్కన పెడితే ఎంత బరువు తగ్గొచ్చో తెలుసా? బరువు తగ్గాలని కఠినమైన వర్కౌట్లు చేస్తున్నా ఫలితం రావడం లేదా? అయితే మీరు తీసుకునే తీపి పదార్థాలపై ఒక్కసారి కన్నేయండి. డాక్టర్ సుధీర్ కుమార్ ఒక 40 ఏళ్ల వ్యక్తిని ఉదాహరణగా తీసుకుని ఈ లెక్కలు వివరించారు. కేవలం పైన చెప్పిన ఆహార పదార్థాలను మానేయడం ద్వారా, సదరు వ్యక్తి నెలకు సుమారు 1.5 కిలోల బరువు తగ్గుతారని డాక్టర్ సుధీర్ కుమార్ తెలిపారు. ఏ విధమైన కొత్త వ్యాయామాలు చేయకుండానే ఏడాదికి సుమారు 18 కిలోల బరువు తగ్గే అవకాశం ఉంటుంది. లిక్విడ్ క్యాలరీల (సాఫ్ట్ డ్రింక్స్, జ్యూస్) వల్ల కడుపు నిండిన అనుభూతి కలగదు. వీటిని చాలా త్వరగా తాగేయొచ్చు, దీనివల్ల మనం తెలియకుండానే ఎక్కువ క్యాలరీలను శరీరానికి ఇస్తాం. అందుకే ఇవి బరువు పెరగడానికి, డయాబెటిస్ మరియు ఫ్యాటీ లివర్ వ్యాధి రావడానికి ప్రధాన కారణమవుతున్నాయి. బయట దొరికే ఆహార పదార్థాలు కొనేముందు వాటిపై ఉండే న్యూట్రిషన్ లేబుల్స్ చదవండి. సాధ్యమైనంత వరకు సహజమైన పండ్లనే తినండి, రసాలు కాదు.చక్కెరను తగ్గించడం వల్ల శరీరంలో ఎనర్జీ లెవల్స్ కూడా బ్యాలెన్స్‌డ్‌గా ఉంటాయి. చక్కెరను మానేయడం అనేది కేవలం బరువు తగ్గడానికే కాదు, దీర్ఘకాలిక ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి కూడా ఎంతో ముఖ్యం. అయితే ఈ లెక్కలు అందరికీ ఒకేలా ఉండకపోవచ్చు. కాబట్టి మీ వయస్సు, ఆరోగ్య స్థితిని బట్టి సరైన డైట్ ప్లాన్ కోసం నిపుణులను సంప్రదించడం మంచిది.

# వేసవిలో బొప్పాయి తింటే..!



బొప్పాయి పండు ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. ఈ పండులో విటమిన్లు ఎ, సి, యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ముఖ్యంగా వేసవిలో ఈ పండు తినడం శరీరాన్ని చాలా చల్లగా ఉంచుతుంది. అందుకే చాలా మంది ఈ పండును తీసుకుంటారు. కానీ బొప్పాయి పండు తినడానికి ఎప్పుడు ఉత్తమ సమయమో చాలా మందికి తెలియదు. బొప్పాయి పండు ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. ఈ పండులో విటమిన్లు ఎ, సి, యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ముఖ్యంగా వేసవిలో ఈ పండు తినడం శరీరాన్ని చాలా చల్లగా ఉంచుతుంది. అందుకే చాలా మంది ఈ పండును తీసుకుంటారు. కానీ బొప్పాయి పండు తినడానికి ఎప్పుడు ఉత్తమ సమయమో చాలా మందికి తెలియదు. బొప్పాయిలో కార్బోహైడ్రేట్లు, ఫైబర్, ప్రోటీన్, విటమిన్ సి, విటమిన్ ఎ, విటమిన్ బి9, పొటాషియం, మెగ్నీషియం, కాల్షియం, విటమిన్ బి1, విటమిన్ బి3, విటమిన్ బి5, విటమిన్ ఇ, విటమిన్ కె వంటి ముఖ్యమైన పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. ఇవి జీర్ణక్రియ, జుట్టు, చర్మానికి మేలు చేస్తాయి. ఉదయం ఖాళీ కడుపుతో లేదా అల్పాహారం సమయంలో బొప్పాయి పండును తినడం ఉత్తమం. ఇది రోజంతా జీర్ణవ్యవస్థలో సమతుల్యతను కాపాడుకోవడానికి సహాయపడుతుంది. అలాగే, బొప్పాయి ప్రేగులను నిర్విషీకరణ చేస్తుంది కాబట్టి, రాత్రిపూట కూడా తినవచ్చు. కానీ భోజనం తర్వాత కనీసం 3 నుంచి 4 గంటల వరకు పండ్లు తినకుండా జాగ్రత్తగా ఉండాలి. ఎందుకంటే భోజనం చేసిన వెంటనే తినడం వల్ల జీర్ణవ్యవస్థకు అంతరాయం కలుగుతుంది. బొప్పాయిలో పపైన్ అనే ఎంజైమ్ ఉంటుంది. ఇది ప్రోటీన్‌ను జీర్ణం చేయడంలో సహాయపడుతుంది. అల్పాహారంగా బొప్పాయి తినడం వల్ల జీర్ణవ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. మలబద్ధకం, గ్యాస్, ఆమ్లత్వం వంటి సమస్యలను నివారిస్తుంది. బొప్పాయిలో ఫైబర్ కూడా పుష్కలంగా ఉంటుంది. ఇది పేగులను శుభ్రపరుస్తుంది. కడుపును తేలికగా ఉంచుతుంది. రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడుతుంది. బొప్పాయి విటమిన్ సి రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది. ఉదయం ఖాళీ కడుపుతో బొప్పాయి తినడం వల్ల శరీరానికి ఇన్ఫెక్షన్లు, వ్యాధులతో పోరాడటానికి శక్తి లభిస్తుంది. ఇది జలుబు, వైరల్ ఇన్ఫెక్షన్లు, ఇతర వ్యాధుల నుండి రక్షించడంలోనూ సహాయపడుతుంది.

# చేపలు తింటున్నారా.. ఈ విషయాలు పక్కా తెలుసుకోండి

మాంసాహార ప్రియులకు చేపలు అంటే ఎంతో ఇష్టం. రుచితో పాటు ప్రోటీన్లు, ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్, ఇతర పోషకాలు పుష్కలంగా ఉండే చేపలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. ముఖ్యంగా ఇతర మాంసాహారంతో పోలిస్తే ఇవి త్వరగా ఉడికిపోతాయి కాబట్టి గ్యాస్ కూడా ఆదా అవుతుంది. అయితే చేపలు ఎంత ఆరోగ్యకరమైనవో, వాటిని కొన్ని రకాల ఆహారాలతో కలిపి తీసుకోవడం అంత ప్రమాదకరమని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. సిట్రస్ పండ్లు: నిమ్మకాయలు, నారింజ వంటి సిట్రస్ పండ్లలో ఆమ్ల గుణాలు ఎక్కువగా ఉంటాయి. ఇవి చేపలలోని ప్రోటీన్‌ను శరీరం సరిగ్గా గ్రహించకుండా అడ్డుకుంటాయి. దీనివల్ల పేగుల్లో అసౌకర్యం, తీవ్రమైన కడుపు నొప్పి, గుండెల్లో మంట, యాసిడ్ రిఫ్లక్స్ వంటి సమస్యలు తలెత్తుతాయి. పాలు - పాల ఉత్పత్తులు: చాలామంది చేసే అతిపెద్ద పొరపాటు చేపలు తిన్న వెంటనే పాలు తాగడం లేదా పెరుగు తినడం. చేపలు, పాల ఉత్పత్తుల స్వభావం వేరువేరుగా ఉంటుంది. వీటిని కలిపి తీసుకోవడం వల్ల జీర్ణక్రియ మందగిస్తుంది. ఇది కడుపు ఉబ్బరం, కడుపు నొప్పికి దారితీయడమే కాకుండా, కొంతమందిలో చర్మ సంబంధిత అలర్జీలు వచ్చే అవకాశం ఉందని ఆయుర్వేద నిపుణులు కూడా చెబుతుంటారు. కూల్ డ్రింక్స్: చేపలు తిన్న తర్వాత సోడా లేదా కూల్ డ్రింక్స్ వంటి కార్బోనేటెడ్ పానీయాలు తాగడం అస్సలు మంచిది కాదు. ఇవి సహజ సిద్ధమైన జీర్ణ ప్రక్రియకు అంతరాయం కలిగిస్తాయి. ఫలితంగా కడుపులో అసౌకర్యం, గ్యాస్, ఉబ్బరం వంటి సమస్యలు తలెత్తుతాయి. అధిక ప్రోటీన్ కలిగిన పప్పుధాన్యాలు: చేపల్లో ఇప్పటికే ప్రోటీన్ స్థాయిలు అధికంగా ఉంటాయి. దీనికి తోడు పప్పులు, బీన్స్ లేదా పుట్టగొడుగులు వంటి అధిక ప్రోటీన్ కలిగిన ఆహారాలను కలిపి తీసుకున్నప్పుడు, జీర్ణవ్యవస్థపై భారం పెరుగుతుంది. ఇది జీర్ణ రుగ్మతలకు దారితీస్తుంది. కాబట్టి వీటిని విడివిడిగా తీసుకోవడమే ఉత్తమం. పిండి పదార్థాలు: పాస్తా, బంగాళాదుంపలు వంటి పిండి పదార్థాలను చేపలతో కలిపి అధికంగా తీసుకోవడం వల్ల జీర్ణక్రియ మందగిస్తుంది. ఇది మీకు తెలియకుండానే మీలో నీరసాన్ని, బద్ధకాన్ని కలిగిస్తుంది. అందుకే చేపలతో పాటు తేలికపాటి ఆహారాన్ని తీసుకోవడం మంచిది.

# మధ్యాహ్నం నిద్రపోతే శరీరంలో ఏం జరుగుతుంది?



చాలా మందికి మధ్యాహ్నం భోజనం చేసిన తర్వాత కాసేపు అలా కనుకు తీయడం అలవాటు. కొందరు దీన్ని సోమరితనంగా భావిస్తే మరికొందరు అలసటను తగ్గించుకునే మార్గంగా చూస్తారు. అయితే మధ్యాహ్నం నిద్ర అందరికీ ఒకేలా పని చేయదని, అది మనం నిద్రపోయే సమయం, వ్యవధిపై ఆధారపడి ఉంటుందని వైద్య నిపుణులు స్పష్టం చేస్తున్నారు. ఢిల్లీకి చెందిన డాక్టర్ అజయ్ కుమార్ విశ్లేషణ ప్రకారం.. మధ్యాహ్నం పూట 20 నుండి 30 నిమిషాల పాటు తీసుకునే చిన్న నిద్ర మెదడుకు ఎంతో విశ్రాంతినిస్తుంది. చిన్న విశ్రాంతి వల్ల పని సామర్థ్యం, ఏకాగ్రత మెరుగుపడతాయి. రాత్రి నిద్ర సరిగ్గా లేని వారికి లేదా శారీరక శ్రమ అధికంగా చేసే వారికి ఈ చిన్న నిద్ర రీఛార్జ్‌లా పనిచేస్తుంది. మనస్సును ప్రశాంతంగా ఉంచి, మిగిలిన రోజంతా ఉత్సాహంగా గడిపేలా చేస్తుంది. గంట దాటితే ముప్పే: మధ్యాహ్నం నిద్ర ప్రయోజనకరమే అయినప్పటికీ అది గంట దాటితే మాత్రం అనర్థాలు తప్పవని వైద్యులు హెచ్చరిస్తున్నారు. గంట కంటే ఎక్కువ నిద్రపోతే లేచిన తర్వాత తలనొప్పి, బద్ధకం, శరీరం బరువుగా అనిపించడం వంటి సమస్యలు వస్తాయి. మధ్యాహ్నం ఎక్కువసేపు నిద్రపోతే రాత్రిపూట నిద్ర పట్టడం కష్టమవుతుంది. ఇది మీ జీవక్రియను దెబ్బతీస్తుంది. ఇది అలవాటుగా మారితే శారీరక శ్రమ తగ్గి, క్రమంగా సోమరితనం పెరుగుతుంది. ఆరోగ్యంగా ఉండాలంటే రాత్రిపూట నాణ్యమైన నిద్ర అవసరమని నిపుణులు సూచిస్తున్నారు. ప్రతిరోజూ ఒకే సమయానికి పడుకోవడం, మేల్కొనడం అలవాటు చేసుకోవాలి. పడుకునే ముందు మొబైల్ ఫోన్లు, టీవీలకు దూరంగా ఉండాలి. రాత్రిపూట తక్కువగా, తేలికగా ఉండే ఆహారం తీసుకోవాలి. కెఫీన్ వాడకం తగ్గించాలి. పడకగది ప్రశాంతంగా, వెలుతురు లేకుండా చూసుకోవాలి. మధ్యాహ్నం నిద్రపోవాలి అనుకుంటే కేవలం 20-40 నిమిషాలకే పరిమితం అవ్వండి. అది మీ శరీర అవసరాలకు అనుగుణంగా ఉండాలి తప్ప, నిద్రనే ఒక వ్యసనంగా మార్చుకోకూడదని గుర్తుంచుకోండి.

# సిగరెట్ తాగుతున్నారా? పిల్లలకు ఆ వ్యాధి వస్తుందంట..



ధూమపానం ఒక ప్రమాదకరమైన అలవాటు.. చాలా మందికి ధూమపానం వ్యసనం ఉంటుంది. ఎక్కడున్నా.. ఏం చేస్తున్నా.. సిగరెట్ (పొగాకు) కాల్చాల్సిందే.. ఇది ప్రమాదకరమని తెలిసినా.. పలు జబ్బుల బారిన పడేస్తుందని హెచ్చరించినా కూడా మానరు.. అయితే.. పొగాకు తాగడం వల్ల ఆ వ్యక్తే కాకుండా.. పక్కన ఉన్న వారికి కూడా ప్రమాదకరమని పేర్కొంటున్నారు ఆరోగ్య నిపుణులు. ధూమపానం ఒక ప్రమాదకరమైన అలవాటు.. చాలా మందికి ధూమపానం వ్యసనం ఉంటుంది. ఎక్కడున్నా.. ఏం చేస్తున్నా.. సిగరెట్ (పొగాకు) కాల్చాల్సిందే.. ఇది ప్రమాదకరమని తెలిసినా.. పలు జబ్బుల బారిన పడేస్తుందని హెచ్చరించినా కూడా మానరు.. అయితే.. పొగాకు తాగడం వల్ల ఆ వ్యక్తే కాకుండా.. పక్కన ఉన్న వారికి కూడా ప్రమాదకరమని పేర్కొంటున్నారు ఆరోగ్య నిపుణులు.. అయితే.. తాజా అధ్యయనంలో మరో షాకింగ్ విషయం వెలుగులోకి వచ్చింది.. తండ్రి పొగాకు వాడటం వల్ల.. పిల్లల్లో డయాబెటిస్ వచ్చే ప్రమాదం పెరుగుతుందని తాజాగా.. ఓ అధ్యయనం హెచ్చరించింది. ఒక తండ్రి పొగాకు వాడకం అతని పిల్లలు చక్కెరను ఎలా ప్రాసెస్ చేస్తారనే దానిపై ప్రభావం చూపుతుందని, దీనివల్ల వారికి డయాబెటిస్ వచ్చే ప్రమాదం పెరుగుతుందని కొత్త పరిశోధన వెల్లడించింది. జర్నల్ ఆఫ్ ది ఎండోక్రైన్ సొసైటీలో ప్రచురితమైన ఒక అధ్యయనంలో మగ ఎలుకలలో నికోటిన్ బహిర్గతం వాటి సంతానంలో జీవక్రియ మార్పులకు దారితీసిందని కనుగొంది. డయాబెటిస్ ఒక ప్రధాన ఆరోగ్య సమస్య. అమెరికాలో, 40 మిలియన్లకు పైగా ప్రజలు ఈ పరిస్థితితో జీవిస్తున్నారని సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ తెలిపింది. డయాబెటిస్ గుండె జబ్బులు, మూత్రపిండాల నష్టం, నరాల నష్టం వంటి తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. ఇది చాలా మందిని ప్రభావితం చేసే జీవితకాల పరిస్థితి కాబట్టి, దీనిని నిర్వహించడం వల్ల గణనీయమైన ఆర్థిక ఖర్చులు తలెత్తుతాయి.

ధూమపానం.. ఎలక్ట్రానిక్ సిగరెట్ల వాడకం అనారోగ్యానికి అత్యంత నివారించగల కారణాలలో ఒకటి అని అధ్యయనం చూపిస్తుంది. ముఖ్యంగా మహిళల కంటే పొగాకు ఎక్కువగా ఉపయోగించే పురుషులలో ఈ అలవాట్లను తగ్గించడం మధుమేహం పెరుగుదలను నెమ్మదింపజేయడంలో లేదా నియంత్రించడంలో సహాయపడుతుంది. డాక్టర్ రాక్వెల్ చమోరో-గార్సియా.. శాంటా క్రూజ్ కాలిఫోర్నియా విశ్వవిద్యాలయంలోని అధ్యయనం సీనియర్ రచయిత ఇలా వివరించారు: "మగ ఎలుకలు తమ తాగునీటిలో నికోటిన్‌ను తీసుకున్నప్పుడు, వాటి సంతానంలో జీవక్రియ మార్పులు సంభవించాయి, ఇవి శరీరం చక్కెరను జీవక్రియ చేసే విధానాన్ని ప్రభావితం చేస్తాయి. పురుషులలో పొగాకు వాడకం వారి వారసులకు డయాబెటిస్ వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉందని ఇది సూచిస్తుంది." అని చెప్పారు. ఈ ప్రయోగంలో, పరిశోధకులు నికోటిన్‌కు గురైన మగ ఎలుకల సంతానాన్ని, దానికి గురికాని తండ్రుల సంతానంతో పోల్చారు. నికోటిన్‌కు గురైన తండ్రుల ఆడ సంతానంలో ఇన్సులిన్, ఫాస్టింగ్ గ్లూకోజ్ స్థాయిలు తక్కువగా ఉండగా, మగ సంతానంలో రక్తంలో చక్కెర, కాలేయ పనితీరులో కూడా మార్పులు కనిపించాయి. ఈ మార్పులు ఊబకాయం, జీవక్రియ కాలేయ వ్యాధి వంటి పరిస్థితులకు సంబంధించినవి. తండ్రులు పొగాకు ఉత్పత్తులను వాడటం వల్ల వారి పిల్లల ఆరోగ్యంపై శాశ్వత ప్రభావాలు ఉంటాయని.. ఈ పరిశోధనలో కనుగొన్న విషయాలు చెబుతున్నాయని డాక్టర్ చమోరో-గార్సియా పంచుకున్నారు. గర్భధారణకు ముందు పురుషుల ఆరోగ్యం ప్రాముఖ్యతను ఇది నొక్కి చెబుతుంది.

# మామిడికాయ ఇంత పనిచేస్తుందా



వేసవి వచ్చిందంటే చాలు.. మార్కెట్లో పచ్చి మామిడి పండ్ల సందడి మొదలవుతుంది. పుల్లపుల్లగా, కారం కారంగా నోరూరించే పచ్చి మామిడి కేవలం రుచికి మాత్రమే కాదు, ఆరోగ్యానికి కూడా ఒక వరప్రసాదం అని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. వడదెబ్బ నుంచి రక్షణ: ఎండ తీవ్రత వల్ల శరీరంలో నీటి శాతం తగ్గిపోతుంది. పచ్చి మామిడి రసం తాగడం వల్ల శరీరం చల్లబడటమే కాకుండా ఎలక్ట్రోలైట్ల సమతుల్యత దెబ్బతినకుండా ఉంటుంది. ఇది వడదెబ్బ ప్రమాదాన్ని సమర్థవంతంగా తగ్గిస్తుంది.జీర్ణక్రియకు మేలు: మీకు తరచుగా మలబద్ధకం, గ్యాస్ లేదా ఎసిడిటీ వంటి సమస్యలు వేధిస్తున్నాయా? అయితే పచ్చి మామిడి మీకు మంచి మందులా పనిచేస్తుంది. ఇందులో ఉండే పీచు పదార్థం జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. ఇది కాలేయం నుండి పిత్త స్రావాన్ని పెంచి,

ఆహారం త్వరగా జీర్ణమయ్యేలా చేస్తుంది. రోగనిరోధక శక్తి పెంపు: పచ్చి మామిడిలో విటమిన్ సి నిల్వలు ఎక్కువగా ఉంటాయి. ఇది శరీర రోగనిరోధక శక్తిని పెంచి, కాలానుగుణంగా వచ్చే ఇన్ఫెక్షన్ల నుండి మనల్ని కాపాడుతుంది. అలాగే ఇందులోని విటమిన్ ఎ కంటి చూపుకు, చర్మ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది.బరువు తగ్గాలనుకునే వారికి వరం: పండిన మామిడి పండ్లతో పోలిస్తే పచ్చి మామిడిలో చక్కెర మరియు కేలరీలు చాలా తక్కువ. ఇది శరీర మెటబాలిజంను పెంచి కొవ్వును కరిగించడంలో సహాయపడుతుంది. అంతేకాకుండా పచ్చి మామిడి ముక్కలను నమలడం వల్ల చిగుళ్ల నుండి రక్తం కారడం, నో టి దుర్వాసన వంటి సమస్యలు తగ్గుతాయి. పచ్చి మామిడి ఆరోగ్యానికి మంచిదే అయినా, అతిగా తింటే మాత్రం గొంతు నొప్పి లేదా కడుపు నొప్పి వచ్చే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. వీటిని తినేటప్పుడు కొద్దిగా ఉప్పు లేదా బెల్లం కలిపి తీసుకోవడం వల్ల ఆమ్ల ప్రభావాన్ని తగ్గించవచ్చు.

# ఉల్లిగడ్డ పొట్టులో ఉన్న లాభాలు..!



ఉల్లిపాయ పొట్టుతో ఎన్నో లాభాలున్నాయి. సాధారణంగా మనం ఇవి పనికిరావని భావించి పారవేస్తాం. కానీ ఈ ఉల్లిపాయ పొట్టు లేదా తొక్కలు ఇంటి పనుల్లో, అందం సంరక్షణలో, తోటపనుల్లో చాలా ఉపయోగపడతాయి. ఉల్లిపాయ పొట్టులో యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు, అనేక పోషకాలు ఉంటాయి. అందుకే ఇవి ఆరోగ్యానికి, రోజువారీ ఉపయోగాలకు సహాయపడతాయి. ప్రతిరోజూ వంటగదిలో చాలా కూరగాయలు, పండ్ల తొక్కలు, ఇతర వ్యర్థాలు జమ అవుతాయి. చాలామంది వాటిని పనికిరావని భావించి చెత్తబుట్టలో వేస్తారు. కానీ, నిజానికి వాటిలో కూడా అనేక ప్రయోజనాలు దాగి ఉంటాయి. అలాంటివాటిలో ఉల్లిపాయ పొట్టు కూడా ఒకటి. సాధారణంగా మనం ఇవి పనికిరావని భావించి పారవేస్తాం. కానీ ఈ ఉల్లిపాయ పొట్టు లేదా తొక్కలు ఇంటి పనుల్లో, అందం సంరక్షణలో, తోటపనుల్లో చాలా ఉపయోగపడతాయి. ఉల్లిపాయ పొట్టులో యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు, అనేక పోషకాలు ఉంటాయి. అందుకే ఇవి ఆరోగ్యానికి, రోజువారీ ఉపయోగాలకు సహాయపడతాయి. 1. సహజ ఎరువుగా.. ఉల్లిపాయ తొక్కలను సహజ ఎరువుగా ఉపయోగించవచ్చు. ఇవి మొక్కల పెరుగుదలకు సహాయపడతాయి. తొక్కలను నీటిలో నానబెట్టి ఆ నీటిని మొక్కలకు పోస్తే ఆకులు పచ్చగా, ఆరోగ్యంగా పెరుగుతాయి. 2. జుట్టు సంరక్షణకు.. ఉల్లిపాయ తొక్కలు జుట్టుకు కూడా ఎంతో మేలు చేస్తాయి. ఒక గిన్నెలో నీరు తీసుకుని ఉల్లిపాయ తొక్కలను వేసి మరిగించాలి. చల్లారిన తర్వాత ఆ నీటిని జుట్టుకు అప్లై చేయడం వల్ల జుట్టు మెరిసేలా, బలంగా, మందంగా మారుతుంది. 3. టీగా.. కొంతమందికి మాత్రమే తెలిసిన విషయం ఏమిటంటే.. ఉల్లిపాయ తొక్కలతో టీ కూడా తయారు చేయవచ్చు. ఈ టీ తాగడం వల్ల ఊబకాయం తగ్గడంలో సహాయపడుతుంది. అలాగే అలెర్జీలు, ఇన్ఫెక్షన్లు, అధిక రక్తపోటు సమస్యల నుంచి ఉపశమనం పొందడంలో కూడా ఉపయోగపడుతుంది. 4. చర్మ సంరక్షణకు.. ఉల్లిపాయ తొక్కలలో ఉండే యాంటీఆక్సిడెంట్లు చర్మానికి మేలు చేస్తాయి. తొక్కలను నీటిలో మరిగించి, చల్లారిన తర్వాత ఆ నీటిని చర్మానికి అప్లై చేస్తే చర్మం తాజాగా కనిపిస్తుంది. ఉల్లిపాయ తొక్కలను ఇంటి శుభ్రపరచడంలో కూడా ఉపయోగించవచ్చు. తొక్కలను నీటిలో మరిగించి ఆ నీటితో వంటగదిని లేదా ఇంటిని శుభ్రం చేస్తే దుర్వాసనలు తొలగిపోతాయి. దీనిని ప్రతిరోజూ కూడా ఉపయోగించవచ్చు.

# ఐపీఎల్ 'పీటర్ పాన్స్'.. కోహ్లీ- ధోని- రోహిత్ సుదీర్ఘ ప్రయాణం ఇదే



**హైదరాబాద్ పెన్ పవర్:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (IPL) ఇప్పుడు 19వ సీజన్‌లోకి అడుగుపెట్టింది. దాదాపు రెండు దశాబ్దాల ప్రస్థానంలో ఎందరో ఆటగాళ్లు వచ్చి వెళ్లారు. కానీ, కొందరు మాత్రం మొదటి సీజన్ (2008) నుంచి నేటి వరకు ఈ లీగ్ లో తమదైన ముద్ర వేస్తూనే ఉన్నారు. వారిలో ముగ్గురు ఐపీఎల్ బ్రాండ్ అంబాసిడర్లుగా మారగా, నాలుగో వ్యక్తి ఒక చారిత్రాత్మక రికార్డుతో హిస్టరీలో నిలిచిపోయాడు. ఈ నలుగురినే ఐపీఎల్ 'పీటర్ పాన్స్'గా పిలుస్తుంటారు.

**విరాట్ కోహ్లీ (ఆర్సీబీ)**

2008లో అండర్-19 ప్రపంచకప్ విజేతగా నిలిచిన భారత జట్టు కెప్టెన్‌గా కోహ్లీతో ఆర్సీబీ ఒప్పందం చేసుకుంది. ఆరంభంలో 'చీకూ' గా పిలవబడే ఇతడు, కొన్ని సీజన్ల తర్వాత లీగ్ లోనే తిరుగులేని దిగ్గజ క్రికెటర్ గా ఎదిగాడు. కాగా ఐపీఎల్ చరిత్రలో 9,000 పరుగులు మైలురాయిని అందుకున్న తొలి ప్లేయర్ గా విరాట్ నిలవనున్నాడు. అలాగే ఒకే ఫ్రాంచైజీ (RCB) తరపున 267 కంటే ఎక్కువ మ్యాచ్‌లు ఆడిన ఏకైక ఆటగాడిగా కొనసాగుతు న్నాడు. ఈ రికార్డును భవిష్యత్తులో ఎవరూ కూడా అధిగమించే అవకాశం లేదు.

**ఎంఎస్ ధోనీ (సీఎస్కే)**

44 ఏళ్ల వయసులో తన కెరీర్ చివరి సీజన్ ఆడుతున్నట్లు కనిపిస్తున్న మహేంద్ర సింగ్ ధోనీ, ఐపీఎల్‌లో అత్యధిక మ్యాచ్‌లు (278) ఆడిన ఆటగాడిగా రికార్డు సృష్టించాడు. చెన్నై సూపర్ కింగ్స్ రెండేళ్ల నిషేధానికి గురైనప్పుడు, ధోనీ రైజింగ్ పూణే సూపర్‌జెయింట్ తరపున 30 మ్యాచ్‌లు ఆడాడు. ఈ 2026 సీజన్‌తో కోహ్లీ తర్వాత ఒకే ఫ్రాంచైజీ (జూఖ) తరపున 250 మ్యాచ్‌లు పూర్తి చేసుకున్న రెండో ఆటగాడిగా ధోనీ రికార్డు నెలకొల్పనున్నాడు.

**రోహిత్ శర్మ (ముంబై ఇండియన్స్)**

విరాట్ కోహ్లీ, ఎంఎస్ ధోనీ కంటే ముందు ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) ట్రోఫీని ముద్దాడింది రోహిత్ శర్మ (2009లో డెక్కన్ ఛార్జర్స్ తరపున)..

ఆ తర్వాత ముంబై ఇండియన్స్‌కు వెళ్లిన తర్వాత, సచిన్ టెండూల్కర్ వారసుడిగా ఆ జట్టుపై తనదైన మార్క్ వేశాడు ఈ ముంబై కి రాజా. ముంబై ఇండియన్స్‌కు ఐదు టైటిళ్లను అందించిన కెప్టెన్ రోహిత్. ప్రస్తుతం ఒక సాధారణ ప్లేయర్ గానే జట్టులో కొనసాగుతున్నాడు. తన ఐపీఎల్ కెరీర్‌లో ఏడో ఐపీఎల్ టైటిల్ గెలవాలనే పట్టుదలతో ఈ సీజన్‌లో బరిలోకి దిగబోతున్నాడు.

**మనీష్ పాండే (చారిత్రాత్మక రికార్డు)**

మనీష్ పాండేను కోహ్లీ, ధోనీలతో సమానమైన దిగ్గజంగా పేర్కొనలేకపోయినప్పటికీ, ఐపీఎల్ చరిత్రలో

అతడి పేరు సువర్ణాక్షరాలతో లిఖించబడింది. ఈ ఐపీఎల్‌లో మొదటి సెంచరీ సాధించిన తొలి భారతీయ బ్యాటర్ మనీష్ పాండే (2009లో డెక్కన్ ఛార్జర్స్‌పై 114 పరుగులు) నిలిచాడు. తన సుదీర్ఘ కెరీర్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ (KKR), సన్‌రైజర్స్ హైదరాబాద్ (SRH) సహా ఏడు వేర్వేరు జట్ల తరపున ఆడాడు. 2014లో కేకేఆర్ టైటిల్ గెలవడంలో ఆయన కీలక పాత్ర పోషించారు.

# ప్రాక్టీస్ మ్యాచ్‌లోనే 282 రన్స్.. మరోసారి దుమ్మురేపేందుకు సిద్ధమైన ఎస్ఆర్‌హెచ్



**హైదరాబాద్ పెన్ పవర్:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2026 రణరంగం స్టార్ట్ కావడానికి మరో వారం రోజులే సమయం ఉంది. మార్చి 28వ తేదీన గ్రాండ్ గా ప్రారంభం కానున్న ఈ క్యాష్ రిచ్ లీగ్ కోసం అన్ని జట్లు రెడీ అవుతున్నాయి. ముఖ్యంగా సన్‌రైజర్స్ హైదరాబాద్ టీమ్ తమ సొంత గడ్డపై ప్రాక్టీస్ మ్యాచులతో చెలరేగిపోతుంది. ఉప్పల్ స్టేడియంలో జరిగిన ప్రాక్టీస్ మ్యాచ్‌లో హైదరాబాద్ బ్యాటర్లు సిక్సర్ల వర్షం కురిపించారు. ఎస్ఆర్‌హెచ్- A, ఎస్ఆర్‌హెచ్- దీ జట్ల మధ్య జరిగిన ఈ మ్యాచ్ లో బౌలర్లకు చుక్కలు చూపించారు. విధ్వంసకర బ్యాటింగ్ తో సన్ రైజర్స్ ఈసారి ట్రోఫీ గెలిచేలా కనిపిస్తుందని ఫ్యాన్స్ అంటున్నారు. హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ క్రికెట్ మైదానంలో జరిగిన ఈ ప్రాక్టీస్ మ్యాచ్‌లో ఎస్ఆర్‌హెచ్- ఏ టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసింది. ఓపెనర్ అభిషేక్ శర్మ ఫస్ట్ బాల్ నుంచే బౌలర్లపై విరుచుకుపడటంతో.. జస్ట్ 42 బంతుల్లోనే 94 రన్స్ చేసి సెంచరీని జస్ట్ మిస్ చేసుకున్నాడు. హెన్రిచ్ క్లాసెన్ (49), సలీల్ అరోరా (47) రాణించడంతో ఆ జట్టు కేవలం 21 ఓవర్లలో 253 పరుగులు చేసింది. బౌలింగ్‌లో జయదేవ్ ఉనద్కత్ 5 వికెట్లు పడగొట్టాడు. మరోవైపు స్ఆర్‌హెచ్- దీ బ్యాటర్లు రెచ్చిపోయారు. 20 ఓవర్లలో ఆ జట్టు 9 వికెట్ల నష్టానికి ఏకంగా 282 రన్స్ చేసింది. ఇషాన్ కిషన్ కేవలం 25 బంతుల్లోనే 72 రన్స్ తో తన ఫామ్‌ను కంటిన్యూ చేశాడు. సలీల్ అరోరా రెండు జట్ల తరపున బ్యాటింగ్ చేసి, ఈసారి 26 బంతుల్లో 56 పరుగులు బాదాడు. హర్ష దూబే చివర్లో 14 బంతుల్లో 37 పరుగులు చేసి నాటౌట్‌గా నిలవగా.. బౌలింగ్‌లో హర్షల్ పటేల్ 3 వికెట్లు తీసుకున్నప్పటికీ భారీగా పరుగులు ఇచ్చాడు. ఐపీఎల్ 2026 మొదటి మ్యాచ్‌లోనే డిఫెండింగ్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు పోటీ పడనుంది. ఈ సీజన్ లోని పలు మ్యాచులకు సన్‌రైజర్స్ రెగ్యులర్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్ అందుబాటులో ఉండటం లేదు. దీంతో ఇషాన్ కిషన్‌కు కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించారు. ఇషాన్ ఆధ్వర్యంలోనే ఈసారి ఎస్ఆర్‌హెచ్ బరిలోకి దిగబోతుంది. కాగా 2024లో ఫైనల్ వరకు వెళ్లి టైటిల్ చేజార్చుకున్న సన్‌రైజర్స్, ఈసారి ప్రాక్టీస్ మ్యాచుల్లోనే 250ంకి పైగా స్కోర్లు చేస్తుండటం చూస్తుంటే ఐపీఎల్ లోని ఇతర జట్లకు గట్టి హెచ్చరికలు పంపినట్లు అవుతుంది. అభిషేక్ శర్మ, హెన్రిచ్ క్లాసెన్, ట్రావిస్ హెడ్ లాంటి పవర్‌ఫుల్ హిట్టర్లకి ఇషాన్ కిషన్ జత కలవడంతో జట్టుకు ప్లస్ అయింది. కానీ బౌలింగ్ లో మాత్రం ఎస్ఆర్‌హెచ్ జట్టు కాస్త బలహీనంగా కనిపిస్తుంది.

# ఢిల్లీకి తిరిగొచ్చిన పృథ్వీ షా... "మీ అబ్బాయి ఇంటికొచ్చాడు" అంటూ భావోద్వేగం



**హైదరాబాద్ పెన్ పవర్:** భారత యువ ఓపెనర్ పృథ్వీ షా తన ఐపీఎల్ ప్రస్థానం మొదలైన ఢిల్లీ క్యాపిటల్స్ జట్టులోకి తిరిగి వచ్చాడు. మార్చి 28 నుంచి ప్రారంభం కానున్న ఐపీఎల్ 19వ సీజన్ కోసం ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో ఏర్పాటు చేసిన జట్టు శిక్షణా శిబిరంలో అతడు అడుగుపెట్టాడు. ఈ సందర్భంగా తన పునరాగమనంపై తీవ్ర భావోద్వేగానికి గురయ్యాడు. ఏడేళ్ల పాటు ఢిల్లీ క్యాపిటల్స్‌కు ప్రాతినిధ్యం వహించిన పృథ్వీ షాను, ఐపీఎల్ 2025 వేలానికి ముందు ఫ్రాంచైజీ విడుదల చేసింది. ఆ తర్వాత జరిగిన వేలంలో అతడిని కొనుగోలు చేసేందుకు ఏ జట్టూ ఆసక్తి చూపకపోవడంతో అన్‌సోల్డ్‌గా మిగిలాడు. ఈ ఏడాది జరిగిన ఐపీఎల్ 2026 వేలంలోనూ మొదట అతడికి నిరాశే ఎదురైంది. కానీ, చివరి రౌండ్‌లో (యాక్సిలరేటెడ్ ఫేజ్) అనూహ్యంగా ఢిల్లీ క్యాపిటల్సే అతడిని రూ. 75 లక్షల కనీస ధరకు కొనుగోలు చేసి తిరిగి జట్టులోకి తీసుకుంది. ఈ నేపథ్యంలో సొంత గూటికి చేరిన పృథ్వీ షాపై ఢిల్లీ క్యాపిటల్స్ ఒక ప్రత్యేక వీడియోను విడుదల చేసింది. 'మన అబ్బాయి ఇంటికి తిరిగొచ్చాడు' అనే క్యాప్షన్‌తో ఈ వీడియోను పంచుకుంది. అందులో పృథ్వీ షా మాట్లాడుతూ.. "కోట్లా (అరుణ్ జైట్లీ స్టేడియం) లాంటి ప్రదేశాన్ని ఎవరూ మర్చిపోలేరు. అక్కడి శబ్దాన్ని, నిశ్శబ్దాన్ని మర్చిపోలేం. కొన్ని కథలు ముగిసిపోవు, తిరిగి వస్తాయి. ఢిల్లీ.. మీ అబ్బాయి ఇంటికి వచ్చేశాడు" అని భావోద్వేగంగా వ్యాఖ్యానించాడు. 2018లో అండర్-19 ప్రపంచకప్ గెలిచిన తర్వాత పృథ్వీ షాను ఢిల్లీ జట్టు రూ. 1.2 కోట్లకు కొనుగోలు చేసింది. ఢిల్లీ తరపున ఏడు సీజన్లలో 79 మ్యాచ్‌లు ఆడిన షా, 23.5 సగటుతో 1,892 పరుగులు చేశాడు. ఇందులో 14 అర్ధ సెంచరీలు ఉన్నాయి. గత సీజన్‌లో ఢిల్లీ జట్టు 14 మ్యాచ్‌లలో 7 విజయాలతో ఐదో స్థానంలో నిలిచి ప్లేఆఫ్స్ అవకాశాన్ని త్రుటిలో కోల్పోయింది. ఇప్పటివరకు ఒక్కసారి కూడా ఐపీఎల్ ట్రోఫీ గెలవని ఆ జట్టు, ఈ సీజన్‌లోనైనా ఆ కలను నెరవేర్చుకోవాలని పట్టుదలగా ఉంది. బీసీసీఐ విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం ఏప్రిల్ 1న లక్నోలోని ఏకానా స్టేడియంలో లక్నో సూపర్ జెయింట్స్‌తో ఢిల్లీ తన తొలి మ్యాచ్ ఆడనుంది.

# సందీప్ కిషన్.. ట్రాక్ మార్చినట్లు ఉన్నారే..



సల్టీ ఫోటోషూట్ సిరీస్‌లో దిశా పటానీ స్టన్స్

టాలీవుడ్ యంగ్ అండ్ టాలెంటెడ్ సందీప్ కిషన్ కెరీర్ లో కనపడుతున్న బిగ్ ఛేంజ్ ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. ఒకప్పుడు వరుస సినిమాలతో ప్రేక్షకులను అలరించిన ఆయన, మధ్యలో కొంత స్లో అయినప్పటికీ ఇప్పుడు సరైన ప్లాన్ తో సెకండ్ ఇన్నింగ్స్ ను ప్రారంభించినట్లు తెలుస్తోంది.

ముఖ్యంగా కంటెంట్ కు ప్రాధాన్యం ఉన్న కథలను ఎంచుకుంటూ, తన ట్రాక్ ను పూర్తిగా మార్చినట్లుగా కనిపిస్తోంది.

ఇటీవల మంచి విజయం సాధించిన శంబాల చిత్ర దర్శకుడు ఉగంధర్ మునితో సందీప్ కిషన్ చేతులు కలపడం ఇండస్ట్రీలో చర్చనీయాంశంగా మారింది. ఆ కాంబినేషన్ లో సోషియో-ఫాంటసీ జానర్ లో ఓ భారీ చిత్రం రూపొందనుంది. ఇప్పటికే విడుదలైన అనౌన్స్మెంట్ పోస్టర్ ప్రేక్షకుల్లో ఆసక్తి రేకెత్తించింది. ఆ చిత్రాన్ని నిర్మాతలు రాజశేఖర్ అన్నభీమోజు, మహీధర్ రెడ్డి నిర్మించనుండగా.. కంటెంట్ పరంగా స్ట్రాంగ్ కథతో రానుందని టాక్.

అదే సమయంలో సందీప్ కిషన్ లైనప్ లో ఉన్న మరో ఆసక్తికర ప్రాజెక్ట్ పవర్ పేట. ఆ చిత్రాన్ని కృష్ణ చైతన్య తెరకెక్కించనున్నారు. రౌడీ ఫెలో, చల్ మోహన్ రంగ, గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి వంటి చిత్రాలతో తనదైన టాలెంట్ ను ప్రూవ్ చేసుకున్న కృష్ణ చైతన్య.. స్ట్రాంగ్ కంటెంట్ తో సినిమాలు తీసే దర్శకుడిగా పేరు తెచ్చుకున్నారు. దీంతో పవర్ పేటపై ఇప్పటికే మంచి అంచనాలు ఏర్పడ్డాయి. పీరియాడికల్ డ్రామాగా తెరకెక్కనుందని టాక్ వినిపిస్తోంది.


మరోవైపు, లైకా ప్రొడక్షన్స్ నిర్మిస్తున్న సిగ్మా ప్రాజెక్ట్ కూడా సందీప్ కిషన్ కెరీర్ లో ప్రత్యేకంగా నిలిచే అవకాశం ఉంది. ఆ చిత్రానికి దళపతి విజయ్ కొడుకు జాసన్ సంజయ్ దర్శకత్వం వహిస్తున్నారు. స్టైలిష్ యాక్షన్ హీస్ట్ థ్రిల్లర్ గా రానున్న ఆ సినిమా 2026 వేసవిలో విడుదల కానుందని సమాచారం. సందీప్ ఇలాంటి జోనర్ లో నటించడం తొలిసారని తెలుస్తుండడంతో మంచి అంచనాలు నెలకొన్నాయి.

అలా వరుసగా భిన్నమైన కథలను ఎంపిక చేసుకుంటూ ముందుకు సాగుతున్న సందీప్ కిషన్, కెరీర్ లో కొత్త ట్రాక్ ను ఎంచుకున్నట్లు క్లియర్ గా తెలుస్తోంది. ఒకే తరహా పాత్రలకే పరిమితం



కాకుండా, విభిన్న జోనర్లలో తన టాలెంట్ చూపించాలని ఆయన ప్రయత్నిస్తున్నట్లు కనిపిస్తోంది. గతంలో స్నేహగీతం, ప్రస్థానం వంటి చిత్రాలతో ప్రేక్షకులకు దగ్గరైన సందీప్ కిషన్, కెరీర్ ప్రారంభంలోనే మంచి నటుడిగా గుర్తింపు పొందారు.

వెంకటాద్రి ఎక్స్ ప్రెస్, తెనాలి రామకృష్ణ బీఏ బీఎల్ వంటి సినిమాలతో విజయాలు అందుకున్నప్పటికీ, మధ్యలో కొన్ని చిత్రాలు ప్రేక్షకులను పెద్దగా ఆకట్టుకోలేకపోయాయి. అయితే ఇప్పుడు కథల ఎంపికలో జాగ్రత్తగా ముందుకు సాగుతున్న సందీప్ కిషన్, మళ్లీ విజయాల బాట పట్టేలా కనిపిస్తున్నారు. మొత్తానికి కంటెంట్ కు ప్రాధాన్యం ఇస్తూ, కొత్త తరహా కథలను ఎంచుకుంటున్న సందీప్ కిషన్.. సెకండ్ ఇన్నింగ్స్ లో గట్టిగా సందడి చేయనున్నట్లు తెలుస్తోంది. మరి చూడాలి ఏం జరుగుతుందో..



మెరూన్ లేస్ గౌనులో సాన్వే మేఘనా స్టన్స్

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, PRAKASAM, ANDHRA PRADESH - 523001 and published at Plot No: 29, H.NO: 1-24-725, Sri Gayatri Nilayam, Dwaraka Nagar, Tirumalagiri, Secundrabad, Telangana. Editor : GANTYADA APPARAO. PRGI Registration No. "TGTEL/25/A3106". e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965